అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :293 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 06 - మే - 2026

## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్




ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి

శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్

రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి

రేపు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్

మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

అమరావతి : ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం 'క్యారియర్' రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, మిగతా..2లో

## అధిక వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఊరట



క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఒక డిగ్రీ మేర తగ్గిన ఉష్ణోగ్రతలు

రెండు మూడు రోజుల్లో మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం

పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. సాయంత్రం దాకా ఎండ, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం ఏడు గంటలకే ఎండ తీక్షణంగా కాస్తోంది. కాగా, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో తెలంగాణలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక డిగ్రీ మేర తగ్గాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి మళ్లీ క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపారు. ఈరోజు, రేపు, ఎల్లుండి క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన మిగతా..2లో

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలి




- కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని
- తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

హైదరాబాద్, మే 05: కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను

## మూడు, నాలుగు రోజుల్లో
# రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- హనుమకొండలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన మంత్రులు
- రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నామన్న పొంగులేటి
- రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని వ్యాఖ్య



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతి ప్రభుత్వం నడుస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. వారు(బీఆర్ఎస్) రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21 వేల కోట్లు చెల్లించామన్న ఆయన వరి వేసిన రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, తాము మాత్రం రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు మిగతా..2లో

## ఢిల్లీకి వెళుతున్న రేవంత్ రెడ్డి

మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు అనుమతులపై దృష్టి సారించనున్న సీఎం

కాంగ్రెస్ పెద్దలను కలవనున్న రేవంత్

కేరళలో యూడీఎఫ్ విజయం నేపథ్యంలో రేవంత్ పర్యటనకు మరింత ప్రాధాన్యత



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఉదయం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు అవసరమైన కేంద్ర అనుమతులపై ఆయన దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు అందాల్సిన నిధులపై విజ్ఞప్తులు చేయనున్నారు. పాలనాపరమైన అంశాలతో పాటు, ఏఐసీసీ అగ్రనేతలతో కూడా ముఖ్యమంత్రి సమావేశం కాబోతున్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సాధించిన అఖండ విజయం ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. కేరళ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి, కూటమి విజయంలో తనవంతు కృషి చేశారు. ప్రస్తుతం కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు రేసులో బలంగా వినిపిస్తోంది. మిగతా..2లో

## బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా
## అసోంకు జేపీ నడ్డా




- శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టి సారింపు
- అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా
- సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ

ఢిల్లీ : బంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించటంతో శాసనసభాపక్ష నేతల ఎన్నికపై

## సీఎం పదవికి రాజీనామా
# చేసే ప్రసక్తే లేదు

**మమత సంచలన కామెంట్స్**

- మేం ఓడిపోలేదు- మా గెలుపును దొంగలించారు
- అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం
- కేంద్రబలగాలు ఈసీతో కుమ్మక్కయ్యాయి- ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు- మమతాబెనర్జీ




ఢిల్లీ : బంగాల్ ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ప్రజా తీర్పు వల్ల ఓడిపోలేదని, కుట్రతో పరాజయం పాలైనట్లు పేర్కొన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తేలేదని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత తనకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా, అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారని

## అంగ, బంగ, కళింగ' కల నిజమైన వేళ
# తూర్పు తీరం బీజేపీ వశం

- 'అంగ, బంగ, కళింగ'లలో కమలదళం పాగా
- 2024లోనే ఒడిశా అధికార పీఠంపైకి బీజేపీ
- 2026 ఏప్రిల్ 15నే తొలిసారిగా బిహార్ సీఎం సీటు కైవసం




ఢిల్లీ : కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పినట్టే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సునామీ వచ్చింది. 2026 ఏప్రిల్ 24న ఆయన చెప్పిన విధంగానే భారతదేశ తూర్పు తీరం బీజేపీ వశమైంది. 'అంగ, బంగ, కళింగ'లలో అధికారాన్ని కైవసం చేసుకోవాలనే కమలదళం కల ఎట్టకేలకు నిజమైంది. ప్రాచీన అంగ రాజ్యంలో తూర్పు బిహార్‌తో పాటు బంగాల్‌లోని కొన్ని ప్రాంతాలు ఉండేవి. ఇక బంగ రాజ్యంలో ఆనాటి యావత్ బంగాల్ ప్రాంతం ఉండేది. కళింగ రాజ్యంలో ఒడిశాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఈశాన్య ప్రాంతాలు, ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ ప్రాంతాలు ఉండేవి. తొలిసారిగా 2024లో ఒడిశా అధికార పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది.

## ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్




- శ్రీసిటీలో క్యారియర్ సంస్థ చిల్లర్ తయారీ ప్లాంట్‌కు బుధవారం శంకుస్థాపన
- డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాక, వాటిని నడిపించే శక్తిగా ఏపీ మారుతుందని స్పష్టం
- గూగుల్, రిలయన్స్ వంటి సంస్థల భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోందని వెల్లడి
- దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న లోకేష్

## విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్
# ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది


- విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం
- ఏపీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి గెజిట్ విడుదల చేసిన ప్రధాని మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ కు సీఎం ధన్యవాదాలు




అమరావతి : సాగర తీర నగరమైన విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్త మవుతున్నాయి. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో దోహదం చేస్తుందని నేతలు సంబరపడుతున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి తమ బిడ్డల భవిష్యత్ బాగుంటుందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి
## బయటకొచ్చిన పవన్ కల్యాణ్

- ★ దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- ★ హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- ★ మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- ★ గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

వ్యవసాయ పరికరాలు ఇస్తూ, కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటుకు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులు తీసుకుంటారని తెలిపారు. “ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతంగా పనిచేస్తున్న సంగతి మీకు తెలియంది కాదు. ఆనాటి ప్రభుత్వం ఏవైతే అరకొర పనులు చేస్తే వాటన్నింటిని కొనసాగిస్తునే ఉన్నాం. గత ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పదేళ్లు పడితే ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల రైతన్నలకు రూ.21 వేల కోట్లు ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే మాఫీ చేశాం“ -పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతన్నల ఆగ్రహం : ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ ప్రభుత్వం రైతులను అరిగోసలు పెడుతుందని కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా తూకాలు వేయడం లేదని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా ఖాజీపూర్ వద్ద కొనుగోలు కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే ఇప్పటివరకు 15 లక్షల మెట్రిక్ టన్నులే కొన్నారని తెలిపారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కల్లాల్లో వడ్లు పోసి కళ్లల్లో ఒత్తులేసుకొని చూస్తున్న రైతుల గోడును పట్టించుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లాలో రైతుల ధర్నా : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల కూడలిలో ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ధర్నా చేశారు. కలెక్టర్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అటు రైతులు, ఇటు క్షేత్రస్థాయి అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. కింది స్థాయి నుంచి ఉన్నత పదవికి ఎదిగిన కలెక్టర్‌కు క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న అవస్థలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగకపోతే కర్షకులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. అధికారులకు సరైన దిశా నిర్దేశం చేయడంలో కలెక్టర్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రైతన్నల కష్టార్జితానికి గిట్టుబాటు ధర లభించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## ఢిల్లీకి వెళుతున్న రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డికి, వేణుగోపాల్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో, ఈ ఢిల్లీ పర్యటనలో కేరళ రాజకీయ సమీకరణాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.

## అధిక వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఊరట

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు (బుధవారం) శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

### మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.

### భారత్‌లో కార్యకలాపాల విస్తరణ

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## టీవీకే పార్టీ శాసనసభాపక్ష నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా టీవీకే అడుగులు!**

**ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ గవర్నర్‌కు విజయ్ లేఖ**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీ శాసనసభాపక్ష నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా టీవీకే ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు ఎఖ సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు తన ఇంటి నుంచి పార్టీ కార్యాలయానికి చేరుకున్న విజయ్, ఎఖ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన శాసనసభ్యులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటూ ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకున్నారు.

రెండు వారాల సమయం కావాలని గవర్నర్‌ను కోరిన విజయ్

మరోవైపు, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోనప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ తమిళనాడు గవర్నర్‌కు విజయ్ లేఖ రాసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. తమిళనాడు ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో అసెంబ్లీలో తమ బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని గవర్నర్‌ను విజయ్ కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ విజయ ధ్రువీకరణ పత్రాలను పార్టీ అధినేతకు సమర్పిస్తారని, అలాగే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చిస్తారని ఎఖ నాయకుడు నంజిల్ సంపత్ తెలిపారు. “సానుకూల ఫలితం వస్తుందన్న పూర్తి నమ్మకం నాకు ఉంది, త్వరలోనే ఒక శుభవార్తను ఆశించవచ్చు“ అని అన్నారు.

### పెరంబూర్ నియోజకవర్గం వైపే విజయ్ మొగ్గు!

ఇదిలా ఉండగా పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లోనూ విజయ్ గెలవడంతో నిబంధనల ప్రకారం ఒక సీటును వదులుకోవాల్సి ఉంటుంది. అయితే పెరంబూర్ నియోజకవర్గాన్నే విజయ్ అట్టిపెట్టుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అటు విజయ్ ఇంటి వద్ద, టీవీకే కార్యాలయం వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. విజయ్ కోసం పోలీసులు వీఐపీ కాన్వాయ్‌ను సిద్ధం చేశారు. పోలీసు భద్రత మధ్యే విజయ్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. విజయ్ అక్కడికి చేరుకోగానే ఆయనకు స్వాగతం పలకడానికి భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు గుమిగూడారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున్‌తో సహా పలువురు సీనియర్ ఎఖ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ సిద్ధాంతకర్తలకు ఎఖ అధినేత విజయ్ నివాళులు అర్పించారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో పెరియార్ ఈ.వి. రామస్వామి, బి.ఆర్. అంబేడ్కర్, కె. కామరాజ్, వేలు నాచియార్, అంజలై అమ్మల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో డీఎంకే పార్టీ 59 సీట్లకే పరిమితమైంది. 108 స్థానాల్లో గెలుపొంది విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీకి ఇంకా 10 స్థానాల దూరంలోనే ఉండిపోయింది. ఈ నేపథ్యంలో ఎవరి పొత్తు తీసుకోవాలనే అంశంపై విజయ్ దృష్టి పెట్టినట్లు సమాచారం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్,ాపీఖ, వామపక్ష పార్టీలు, ఎజఖ వంటి చిన్న పార్టీల మద్దతును కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎఖ 34.92 శాతం ఓట్లను సాధించగా, వీఖ స్టాలిన్ నేతృత్వంలోని అధికార ఐవీఖ 24.19 శాతం ఓట్లు సంపాదించింది. ఇక ాాఖూణఐవీఖ 21.21 శాతం ఓట్లను సంపాదించి 47 స్థానాల్లో విజయం సాధించింది. ఐవీఖ కూటమిలో భాగంగా పోటీ చేసిన పార్టీల్లో కాంగ్రెస్ 5 స్థానాల్లో గెలిచింది. ×ఖమీ, వీసీకే 2, సీపీఐ 2, సీపీఎం 2, డీఎండీకే 1 సీట్లు సాధించాయి. ఎన్డీయే కూటమిలో పీఎంకే 4, ఏఎంఎంకే, భారతీయ జనతా పార్టీ (దీజీా) ఒక్కొక్కటి 1 స్థానాన్ని గెలుచుకున్నాయి.

## విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్ - ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్ విడుదలకు సహకరించిన ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి దోహదం: వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రాన్ని మారుస్తుందని అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పాటైన విశాఖ డివిజన్, రాయగడ డివిజన్ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ జోన్ దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ డివిజన్ లో విలీనం: గుంతకల్లు డివిజన్ నుంచి “రాయచూర్ - వాడి సెక్షన్“ సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. రాయగడ నుంచి కొన్ని సెక్షన్లను విశాఖ డివిజన్ లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. తాజా ఉత్తర్వులతో రాయగడ డివిజన్ లో ఇంతకు ముందున్న పలాస-ఇచ్ఛాపురం రైల్వే లైన్, ఇచ్ఛాపురం-దువ్వాడ-విజయనగరం లైన్ ను విశాఖ డివిజన్ లో చేరాయి. అదే విధంగా నౌపడ -పర్లాకిమిడి, బొబ్బిలి-సాలూరు లైన్ లు సింహాచలం-వడ్లపూడి, విశాఖ-జగ్గయ్యపాలెం రైల్వేలైన్లను విశాఖ డివిజన్ లో విలీనం చేశారు. కోరాపుట్-కిరండోల్ లైన్ ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఇవే గీటురాళ్లు: ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ రైల్వే జోన్ గ్రోత్ ఇంజిన్‌లా మారుతుందని నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ మెరుగుపడుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం, పలాస సెక్షన్‌ను విశాఖ డివిజన్‌కు బదిలీ చెయ్యడంలో ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు. ఇటీవల అమరావతికి చట్టబద్ధత, నేడు విశాఖ రైల్వే జోన్‌కు గెజిట్ వచ్చిందని టీడీపీ నేత ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వేగవంతమైన పాలనకు ఇవే గీటురాళ్లని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ చేయాలన్న సీఎం ఆలోచనకు తొలి అడుగు పడిందన్నారు. వచ్చే నెల 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తుందన్న ప్రత్తిపాటి ఈ జోన్‌తో పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమమవుతుందన్నారు. కొత్త రైల్వే జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణ, 1,039 కి.మీ. మేర కొత్త లైన్ ఏర్పాటు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్‌లు కలుపుతూ రైల్వే లైన్ వస్తుందని ప్రత్తిపాటి వివరించారు. రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదలపై ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్

మొదటి పేజి తరువాయి

అమరావతి : నెక్స్ట్ జనరేషన్ మాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, వాటిని నడిపించే కీలక భాగాల తయారీ కేంద్రంగా ఏపీని మార్చడమే తమ లక్ష్యమని ఆయన మంగళవారం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్న చిల్లర్ తయారీ యూనిట్‌కు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. “డేటా సెంటర్లకు కేవలం ఆతిథ్యం ఇవ్వడంతోనే ఏపీ సరిపెట్టుకోదు. వాటిని నడిపించే ఇంజిన్‌గా మారాలని మేము నిశ్చయించుకున్నాం. శ్రీసిటీలో క్యారియర్ ప్లాంట్ ఏర్పాటు మా ప్రయాణంలో ఒక చారిత్రాత్మక ఘట్టం“ అని లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామిక ప్రాంతాలు, బలమైన విధానాల మద్దతుతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే డేటా సెంటర్ల ఏర్పాటులో దేశంలోనే కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇటీవల విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన జరిగింది. దీనికి తోడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి రూ.1.6 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. మొత్తంగా సుమారు రూ.6 లక్షల కోట్ల పెట్టుబడుల పైప్‌లైన్‌తో రాష్ట్రం ముందుకు సాగుతోంది. డేటా సెంటర్ల మౌలిక సదుపాయాల నుంచి వాటికి అవసరమైన కూలింగ్ సిస్టమ్స్, పవర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి భాగాల తయారీ వరకు పూర్తిస్థాయి వ్యవస్థను రాష్ట్రంలో నిర్మించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. తద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించడంతో పాటు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారీలో



భారతదేశాన్ని ప్రపంచ లీడర్‌గా నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహంలో భాగంగా ఇప్పటికే శ్రీసిటీ ఏసీ, కూలింగ్ తయారీ రంగంలో రూ.12,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది.

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలి

మొదటి పేజి తరువాయి

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని



విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. రైతుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు.

### ఓట్ల చోరీ వల్లే బీజేపీ గెలిచింది..

బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

## అంగ, బంగ, కళింగ‘ కల నిజమైన వేళ - తూర్పు తీరం బీజేపీ వశం

మొదటి పేజి తరువాయి

2026 ఏప్రిల్ 15నే మొట్టమొదటి సారిగా బిహార్ సీఎం సీటులో తమ పార్టీ నేత (సమ్రాట్ చౌధరీ)ను కూర్చోబెట్టింది. తాజాగా బంగాల్‌లోనూ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ, సర్కారు ఏర్పాటుకు సిద్ధమవుతోంది. ఈ లెక్కన బీజేపీ ‘అంగ, బంగ, కళింగ‘ మిషన్ విజయవంతమైంది. ఇంతకీ ఇదెలా సాధ్యమైంది? ఈ కథనంలో తెలుసుకుందాం.

బంగాల్ : సున్నా నుంచి 207 దాకా

బీజేపీకి పూర్వ రూపమైన భారతీయ జనసంఘ్‌కు బంగాల్‌తో విడదీయలేని సంబంధం ఉంది. బీజేపీ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బంగాల్‌కు చెందినవారే. 1952లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో జనసంఘ్ బంగాల్‌లో 9 సీట్లు గెలుచుకుంది. కానీ బీజేపీగా అవతరించిన తర్వాత అధికారం దక్కించుకోవడానికి దశాబ్దాల కాలం పట్టింది. 2011 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన సీట్ల సంఖ్య సున్నా(0). ఆ పోల్స్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), లెఫ్ట్ ఫ్రంట్ పాలనకు ముగింపు పలికింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ వేవ్ వీచినా, ఈ రాష్ట్రంలో మాత్రం బీజేపీకి 2 లోక్‌సభ సీట్లే వచ్చాయి. 2016 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా కమలదళం 3 సీట్లను కైవసం చేసుకుంది. ఇక 2021 అసెంబ్లీ పోల్స్‌లో కీలక పరిణామం జరిగింది. బీజేపీ 77 సీట్లను గెల్చుకొని రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బంగాల్‌లో టీఎంసీకి 29 సీట్లు రాగా, బీజేపీకి 12 సీట్లు వచ్చాయి. తాజాగా జరిగిన 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ 80 సీట్లకు పరిమితం కాగా, బీజేపీ 207 సీట్లను గెల్చుకొని ప్రభంజనం సృష్టించింది.

మమతకు బీజేపీ భారీ షాక్‌లు

బంగాల్‌ను వరుసగా 15 ఏళ్ల పాటు (2011 - 2026) పాలించిన టీఎంసీకి చెక్ పెట్టడంతో పాటు ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని కూడా బీజేపీ ఈసారి ఓడించింది. మమతను తన సిట్టింగ్ అసెంబ్లీ స్థానం భవానీపుర్‌లో 15,105 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఓడించారు. 2021 ఎన్నికల్లోనూ నందిగ్రామ్ అసెంబ్లీ స్థానంలో మమతను సువేందు అధికారి ఓడించి సంచలనం సృష్టించారు. ఈ ఎన్నికల ఫలితాలతో పాటు భవానీపుర్ ఓటమి అనేది దీదీకి పెద్ద షాకింగ్ విషయం. ఒక్క ఓటు తేడాతోనైనా భవానీపుర్‌లో గెలిచి తీరుతానని ఎన్నికల ప్రచారం వేళ మమత విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఏకంగా 15,105 ఓట్ల తేడాతో ఆమెకు ఓటమి ఎదురవడం గమనార్హం.

20 రోజుల క్రితమే బిహార్‌లో పాగా

బీజేపీకి పూర్వ రూపమైన భారతీయ జనసంఘ్ 1952 నుంచే బిహార్‌లో ఉనికిలో ఉంది. 1952 ఎన్నికల్లో జనసంఘ్ 11 స్థానాలను గెలుచుకుంది. 1990వ దశకం నుంచి బీజేపీ అక్కడ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. ముఖ్యంగా సమతా పార్టీ (తర్వాత జేడీయూ)తో కలిసి బిహార్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బీజేపీకి 91 సీట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో 53, 2020 పోల్స్‌లో 74 అసెంబ్లీ సీట్లకు కమలదళం పరిమితమైంది. ఇక 2025 ఎన్నికల్లో 89 సీట్లను గెల్చుకొని రాష్ట్రంలో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. నీతీశ్ కుమార్‌కు చెందిన జేడీయూ పార్టీ 85 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ పలుమార్లు అవతరించినా సీఎం సీటు దాకా చేరలేకపోయింది. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం బీజేపీకి మద్దతు ఇచ్చిన ప్రతిసారీ సీఎం సీటును నీతీశ్ కుమారే (జేడీయూ అధినేత) పొందుతూ వచ్చారు. బిహార్ రాజకీయ చరిత్రలో తొలిసారిగా 2026 ఏప్రిల్ 15నే బీజేపీకి చెందిన నాయకుడు(సమ్రాట్ చౌధరీ) ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.నీతీశ్ కుమార్ అనూహ్యంగా రాజ్యసభకు వెళ్లిపోయారు.

రెండేళ్ల క్రితమే ఒడిశా కైవసం

ఒడిశాలో బీజేపీ బలోపేతం అనేది 1990వ దశకం నుంచే మొదలైంది. తొలిసారిగా 1995 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 9 సీట్లను గెల్చుకుంది. 2000 నుంచి 2009 సంవత్సరం వరకు బిజూ జనతా దళ్ (బీజేడీ) సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వ భాగస్వామిగా కమలదళం వ్యవహరించింది. ఆ సమయంలో నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. కాలక్రమంలో బిజూ జనతా దళ్ బలహీనపడటంతో, క్షేత్రస్థాయిలో బీజేపీకి తిరుగులేకుండా పోయింది. కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ ఉండటం వల్ల డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి వేగవంతం అవుతుందనే నినాదం 2024 ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసింది. దీని ఫలితంగా రాష్ట్రంలోని 147 అసెంబ్లీ స్థానాలకుగానూ 78 సీట్లను బీజేపీ ఒంటరిగా గెల్చుకొని స్పష్టమైన మెజారిటీతో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేడీ 51 సీట్లకు పరిమితమైంది. ఒడిశా తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ బాధ్యతలు చేపట్టారు.దీంతో 24 ఏళ్ల నవీన్ పట్నాయక్ పాలనకు తెరపడింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజూ జనతా దళ్‌కు ఒక్క పార్లమెంటు సీటు కూడా రాలేదు. 20 లోక్‌సభ సీట్లు బీజేపీకి దక్కగా, మిగతా ఒక్కసీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

అంగ, బంగ మిషన్‌లు : ఈ ఏడాదే పూర్తి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కమలదళం 2024లోనే కళింగ (ఒడిశా)ను కైవసం చేసుకుంది. అయితే అంగ(బిహార్), బంగ (బంగాల్)లలో ఈ ఏడాదే పాగా వేసింది. 2026 ఏప్రిల్ 15నే బిహార్ సీఎం సీటుపై తొలిసారిగా ఒక బీజేపీ నేత కూర్చున్నారు. తాజాగా బంగాల్ ఎన్నికల్లో విజయఢంకా మోగించిన బీజేపీ, అతి త్వరలోనే అక్కడా తమ నేతను ముఖ్యమంత్రి చేయబోతోంది. ఒడిశా(కళింగ), బిహార్ (అంగ)లతో ముడిపడిన బీజేపీ రాజకీయ మిషన్ ఇప్పటికే విజయవంతమైన నేపథ్యంలో బంగాల్ మిషన్ కూడా పూర్తవుతుందనే ఆత్మవిశ్వాసంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలే ‘అంగ, బంగ, కళింగ‘ వ్యాఖ్య చేశారు. ఆయన అన్నట్టుగానే గత రెండేళ్ల వ్యవధిలో తూర్పు భారతదేశంలోని రాష్ట్రాలపై బీజేపీ పట్టు గణనీయంగా పెరిగింది.

## సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

మొదటి పేజి తరువాయి

చెప్పారు. ఇకపై తాను ఇండియా కూటమిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. “బంగాల్ సీఎం పదవికి రాజీనామా చేయను. లోక్‌భవన్‌కు వెళ్లను. గవర్నర్‌కు రాజీనామా ఇవ్వను. ఎందుకంటే, లెక్కింపు ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయి. దాదాపు 100 స్థానాల్లో ప్రజా తీర్పును దోచుకున్నారు. పార్టీ మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా కౌంటింగ్ ను నెమ్మదింపజేశారు. ఇకపై అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం. ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించింది. కేంద్రం నియంత్రణలో ఈసీ పనిచేసింది.“

- మమత బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

‘బంగాల్ లో బీజేపీతో కాకుండా ఈసీతో పోరాడాం‘

అయితే, ఈ ఎన్నికల్లో టీఎంసీ పోటీ బీజేపీకి వ్యతిరేకంగా కాదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగానేనని మమత ఆరోపించారు. ఇకపై ఈసీపై ఎలా పోరాడాలో పార్టీలో చర్చించి, ముందుకెళ్తామని చెప్పారు. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పౌరుల ప్రజాస్వామ్య హక్కులను, ఈవీఎంలను లూటీ చేయడానికి సీఈసీ విలన్‌గా మారారని మమత ఆరోపించారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో 80-90 శాతం ఛార్జింగ్ ఎలా ఉంటుంది? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మెదటి రౌండ్ కౌంటింగ్ పూర్తయ్యాక బీజేపీకి 195-200 సీట్లు రాబోతున్నాయని ఎలా చెప్పారన్నారు. అదేవిధంగా, కౌంటింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న గందరగోళాన్ని కూడా మమత వివరించారు. ఐదు రౌండ్లు మిగిలి ఉండగా తాను 30,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నప్పుడు, బీజేపీ అభ్యర్థులు 200 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది, 200 మంది బయటి గూండాలతో ప్రాంగణంలోకి ప్రవేశించారని ఆమె పేర్కొన్నారు. వెంటనే బీజేపీ నాయకులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లి కౌంటింగ్ ఏజెంట్లను కొట్టడం ప్రారంభించారని ఆమె చెప్పారు. తాను కొన్ని నిమిషాలు కౌంటింగ్ కేంద్రంలో ఉన్నానని, ఆ సమయంలో కడుపు, వెనక భాగంలో కొట్టారని ఆరోపించారు. అంతేకాదు, తన పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. అయితే, ఆ సమయంలో సీసీటీవీని ఆఫ్ చేశారని తెలిపారు. మరోవైపు, ఎన్నికల సమయంలో బంగాల్ పోలీసులు అచేతనంగా ఉండిపోయారని ఆమె వ్యాఖ్యానించారు. కేంద్రబలగాలు కూడా ఈసీతో కుమ్మక్కై కౌంటింగ్ కేంద్రాల్లో తమ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మహిళనైన తనతోనే అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల అనంతరం, తమ పార్టీ కార్యాలయాలపైనా దాడులు చేస్తున్నారని మమత తెలిపారు. అయితే, హింసతో ప్రభావితమైన ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితిని అంచనా వేయడానికి 10 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని మమత పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 206 స్థానాలు గెలుచుకుని, రాష్ట్రంలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. అంతేకాదు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న 77 స్థానాల సంఖ్యను ఆ పార్టీ అధిగమించింది. మరోవైపు, గత అసెంబ్లీ ఎన్నికల్లో 212 సీట్లు గెలుచుకుని ఘనవిజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్, ఈసారి 80 సీట్లతో వెనుకబడి రెండో స్థానానికి పరిమితమైంది.

బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా- అసోంకు జేపీ నడ్డా

బీజేపీ అధిష్ఠానం దృష్టిసారించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగాల్ లో ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో కేంద్ర పరిశీలకులను నియమించింది. ఈ సందర్భంగా బంగాల్ పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,

## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే..



**విజేత:చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలోని జుక్కల్ గ్రామంలోని బి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంట మార్పిడి పద్ధతులను అవలంబించి,ఉద్యానవన పంటలు మరియు ఆయిల్ ఫామ్ సాగును పెంచుకోవాలని సూచించారు.దీంతో రైతుల ఆదాయం పెరిగి ఆర్థికంగా బలపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,ఉద్యానవన శాఖ అధికారి,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి, సంబంధిత శాఖ అధికారులు,ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మొగుళ్లపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోనగిరి రాజేష్



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం గుండ్లకర్తి గ్రామనికి చెందిన గూడేపు శంకర్ ఆనరోగ్య సమస్యల కారణంగా మరణించగా, వారి కుటుంబ సభ్యులను మొగుళ్ళపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షులు బోనగిరి రాజేష్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్ర గాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని వారికీస్వర్గ లోక ప్రార్థిరస్తు కలగాలని దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.

## కరీంనగర్ సీపీపై మరోసారి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫైర్



**విజేత, కరీంనగర్ :** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి కరీంనగర్ సిపి గౌస్ ఆలం పై తీవ్ర వాక్యాలు చేశారు నగరంలో జరిగిన కాల్పుల ఘటనను ప్రస్తావిస్తూ శాంతిభద్రతలను సిపి పట్టించుకోవడంలేదని ఆరోపించారు గతంలో సీపీ భార్య ఆమె స్నేహితులు గన్ ఫైరింగ్ చేశారని ఈ ఘటనలో అమృతమ్మ అనే వృద్ధురాలు గాయపడ్డారని తెలిపారు తాజాగా సిపిని లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన వాక్యాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి

## వడ్లు కొనుగోలు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ రైతులు మంగళవారం మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఇరువై ఐదు రోజుల క్రితం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలైన ఐకెపి సహకార సంఘం, నాబార్డ్ నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసి 25 రోజులు గడుస్తున్న ఇంత వరకు కొనుగోలు చేసినటువంటి దాఖలు లేకుండా రోజుకు ఒక్క లారీ వడ్లు కూడా కొనుగోలు చేయడం లేదు ఎందుకు కొనుగోలు చేస్తాలేరు అని, నిర్వాహకులను అడిగితే రైస్ మిల్లులను దూరంగా అలాట్మెంట్ చేయడంతో రవాణా ఇబ్బందిగా ఏర్పడుతుందని సమాధానం చెబుతున్నారు మండల కేంద్రం నుండి ఇతర మండలాలు ఉన్న రైస్ మిల్లులకు కేటాయించడంతో దూరమవుతుందని అందుకోసమే కొనుగోలు చేయడం ఆలస్యం అవుతుందని సమాధానం చెబుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ కొనుగోలు చేయాలి కానీ బి గ్రేడ్ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని తక్షణమే కొనుగోలు చేయాసి రైతులను ఆదుకోవాలి లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ విలాసాగర్ అంజయ్య,సత్యనారాయణ రెడ్డి కాసవేని శంకర్ లక్ష్మారెడ్డి సాగర్ రెడ్డి మల్లయ్యా అశోక్ రావు అంజయ్య వెంకటేష్ రామయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న చేను కాలిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది ఎమ్మెల్యే



**విజేత: చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం తిరుమలపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట చేను కాలిపోవడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సోమవారం సంఘటన స్థలానికి చేరుకుని పంటచేను పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంట కోత దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం అన్నారు.ముఖ్యంగా ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఈ ఘటనను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో మాట్లాడి బాధిత రైతులకు తగిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ద్వారా కూడా వీలైనంత సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో,ఎంపీడీవో,వ్యవసాయ శాఖ అధికారులు,ఎలక్ట్రిసిటీ అధికారులు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం దోపిడీ దొంగలు మహారాష్ట్ర వైపు పరార్!

గ్రామీణ ప్రాంతాల మీదుగా వెళ్లిన దోపిడీ ముఠా

వచ్చిన దారిలోనే వెళ్తూ.. ఇప్పటికే రాష్ట్రం దాటిన గ్యాంగ్

నిందితులంతా పాత నేరస్తులుగా గుర్తింపు

మహారాష్ట్రలోని నందుర్బర్‌కు నాలుగు టీమ్స్

సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా గాలింపు




**విజేత, కరీంనగర్ :** కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో సుమారు కిలోన్నర బంగారం దోచుకెళ్లిన ముఠా సభ్యులు.. రాష్ట్ర పోలీసుల కండ్లు గప్పి తమ సొంత రాష్ట్రమైన మహారాష్ట్ర వైపు పరారైనట్లు తెలిసింది. దోపిడీ అనంతరం పల్సర్, అపాచీ బైక్‌లపై శాతవాహన యూనివర్సిటీ, మల్కాపూర్, రామడుగు మండలం రుద్రారం మీదుగా వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత గంగాధర మండలం దాటి జగిత్యాల జిల్లా పెగడపల్లి, గొల్లపల్లి, వెంగళాయిపేట మీదుగా జగిత్యాల చేరుకుని, అక్కడి నుంచి నిజామాబాద్ లేదా ధర్మపురి వైపు వెళ్లి ఉంటారని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే మార్గమధ్యలో వాహనాలు మారి మహారాష్ట్రకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారులపై సీసీ కెమెరాలు, పోలీస్ నిఘా ఎక్కువగా ఉండడంతో గ్రామీణ ప్రాంతాల మీదుగా వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**వచ్చిన దారిలోనే పారిపోయిన దొంగలు**

దోపిడీకి పాల్పడిన వ్యక్తులు ఆదివారం ఉదయమే కరీంనగర్‌కు చేరుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉదయం 8.23 గంటలకు ఐదుగురు వ్యక్తులు రెండు బైక్‌లపై వస్తుండడం రామడుగు మండలం మోతె రుద్రారం గ్రామంలోని సీసీ కెమెరాలో రికార్డయింది. మోతె రుద్రారం గ్రామం నుంచి పీఎంజే జ్యువెల్లరీ షాపునకు సుమారు 13 కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీనిని బట్టి ఉదయం 9 గంటలకు కరీంనగర్ సిటీకి చేరుకొని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. 11.12 గంటలకు దోపిడీ ముగించుకున్న తర్వాత.. 11.35 గంటలకు తిరిగి వెళ్తున్నట్లు అదే రుద్రారం గ్రామంలోని సీసీ కెమెరాల్లో రికార్డయింది. దీన్ని బట్టి వారు వచ్చిన రూట్‌లోనే పారిపోయినట్లు అనుమానిస్తున్నారు.

**క్లూ ఇచ్చిన బ్యాగ్**

జ్యువెల్లరీ షాపు నుంచి దొంగలు పారిపోయే క్రమంలో తమ వెంట తీసుకొచ్చిన బ్యాగ్‌ను అక్కడే వదిలేశారు. ఆ బ్యాగుపై 'ఐ లవ్ నందుర్బర్' అని ఇంగ్లిష్‌లో ఉంది. నందుర్బర్ అనేది మహారాష్ట్రంలోని ఓ పట్టణం. దీంతో దొంగలు మహారాష్ట్రకు చెందినవారేనన్న అనుమానాలకు బలం చేకూరింది. మరో వైపు దొంగలు బిహార్‌కు చెందిన వారిగా అనుమానాలు వ్యక్తం అవుతున్నారు. దేశంలో వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కొనేందుకు వినియోగించే నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్, దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు అనుసంధానమైన క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సీసీటీఎన్ఎస్) డేటా బేస్ ద్వారా కూడా ఈ ముఠా మహారాష్ట్రకు చెందినదేనని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది.

**సెల్‌ఫోన్ నంబర్ల ఆధారంగా ట్రేసింగ్**

దోపిడీ ముఠా కోసం కరీంనగర్ పోలీసులతోపాటు హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు గాలింపు ముమ్మరం చేశాయి. ఇందులో నాలుగు టీమ్‌లు సీసీ కెమెరాలు చెక్ చేస్తుండగా.. మరో తొమ్మిది టీమ్‌లు మహారాష్ట్రలో గాలిస్తున్నట్లు తెలిసింది. దోపిడీ జరిగిన సమయంలో సెల్ టవర్ పరిధిలో అనుమానాస్పద ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ కాల్స్‌ను గుర్తించడంతో పాటు ఇతర రాష్ట్రాల నంబర్లను ట్రేస్ చేసినట్లు తెలిసింది. వీటి ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు తీసుకున్న మూడో రోజే ఈ దోపిడీ జరగడంతో కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఉద్యోగి ఫోన్ తీసుకెళ్లిన దొంగలు**

దొంగలు పీఎంజే జ్యువెల్లరీ షాపులోకి ప్రవేశించగానే మొదట అక్కడి ఉద్యోగుల ఫోన్లను లాక్కున్నారు. తిరిగి వెళ్లే ముందు అందరి ఫోన్లను అక్కడే వదిలేసినప్పటికీ.. హనుమాన్ మాలలో ఉన్న ఓ ఉద్యోగి ఫోన్‌ను మాత్రం తమ వెంట తీసుకెళ్లారు. తన ఫోన్ తీసుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు చెప్పడంతో దానిని ట్రేస్ చేయగా.. శాతవాహన యూనివర్సిటీ సమీపంలో దొరికింది. దొంగలు పారిపోతూ ఆ ఫోన్‌ను యూనివర్సిటీ దగ్గర వదిలేయడంతో వారు మల్కాపూర్ వైపు వెళ్లినట్లు తేలింది.

## నాసిరకం డ్రైనేజీ పనులు



కడుతుండగానే ఒరిగిపోతున్న గోడ

అస్తవ్యస్త డిజైన్, ఒకచోట దొడ్డు మరోచోట సన్నం



**విజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం, నాసిరకం పనులు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి.కడుతుండగానే ఒక పక్కకు ఒరుగుతున్న డ్రైనేజీ గోడ నాణ్యతా లోపాలకు అద్దం పడుతోంది.ఒరిగిన గోడ నాసిరకం నిర్మాణంతో కాలువ కాంక్రీట్ గోడ పనులు పూర్తి కాకముందేపక్కకువంగిపోయిందిపునాది సరిగా వేయకపోవడం, కాంక్రీట్ మిశ్రమం నాణ్యత లోపించడం, సరైన క్యూరింగ్ చేయకపోవడమే దీనికి కారణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి గోడ వర్షాకాలంలో ఒక్క నీటి ప్రవాహానికే కూలిపోవడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అస్తవ్యస్త డిజైన్ - ఒకచోట దొడ్డు మరోచోట సన్నం కాలువ గోడలుఒకచోట దొడ్డుగా, మరోచోట పల్చగా,అడ్డదిడ్డంగా నిర్మిస్తున్నారు.కొన్ని చోట్ల కాంక్రీట్ గోడలు వంగిపోయి, ఇనుప రాడ్లు బయటికి కనిపిస్తున్నాయి. నీటి ప్రవాహానికి అనుగుణంగా లెవెల్స్, వెడల్పు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు కడుతున్నారు. డ్రైనేజీ పైన వేస్తున్న స్లాబ్‌లు కూడా భారీ వాహనాల బరువును తట్టుకునేలా లేవని స్థానికులు వాహనదారులు వాపోతున్నారు.రోడ్డు విస్తరణలోనూ అందరికీ సమన్యాయం జరగలేదని అక్రమాలు చోటుచేసుకున్నాయని స్థానికులు వాపోతున్నారు చొప్పదండి పట్టణంలో రోడ్డు విస్తరణ 50 ఫీట్లకు చేయాల్సి ఉండగా, కొన్నిచోట్ల 50 ఫీట్లు, మరికొన్ని చోట్ల 47 ఫీట్లు, 48 ఫీట్లుగా చేస్తున్నారు. ఈ సెంట్రల్ లైటింగ్ పనులలో కొందరు ఇల్లు కోల్పోయి ఆర్థికంగా నష్టపోయారు. ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ లేదా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగానైనా ఇల్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించాలని బాధితులు కోరుతున్నారు.డ్రైనేజీ కాలువను హైటెన్షన్ విద్యుత్ స్తంభం పక్కనే, ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా తవ్వడం గమనార్హం.నెలలు గడుస్తున్నా పూర్తికాని పనులు పనులు మొదలుపెట్టి నెలలు గడుస్తున్నా పూర్తి కావడం లేదు. తవ్విన మట్టిని రోడ్డు పక్కనే గుట్టలుగా పోయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు నిలిచి దుర్వాసన, దోమల బెడద పెరిగింది.ఇంత నాసిరకం పనులు అధికారుల కన్నులలో పడడం లేదా? లేక చూసి చూడనట్టు ఉంటున్నారా? నాణ్యత లేకుండా కట్టే ఈ డ్రైనేజీ ఎన్ని రోజులు ఉంటుంది? అదే వారి సొంత ఇంటి పని అయితే ఇలానే కడతారా?" అని స్థానికులు విచారశీ వ్యక్తం చేస్తున్నారు

## సర్వే చేసారండోయ్::రిపోర్టై మరిచారు

ఇది ప్రభుత్వ భూమి గా నిర్ధారించారు

జనానికి తెలియజేసె ప్రయత్నం లేదు

ఇది ప్రభుత్వ భూమి అని స్థానికులు చెబితెనె సర్వె చేసారు



**విజేత గోపాలపట్నం :** స్థానికుల పిర్యాదు మేరకు సర్వే చేయడం ద్వారా ఇది ప్రభుత్వ భూమె అంటూ నిర్ధారణ చేసిన అధికారులు పిర్యాదు చేసిన స్థానికులకు సర్వే రిపోర్ట్ ఇవ్వకుండా మీన మీసాలు లెక్కిస్తున్నారు,సర్వె చేసి సుమారు పదిరోజుల కావొస్తున్నా ప్రభుత్వ భూమి గా నిర్ధారించిన స్థలం లొ ఇది ప్రభుత్వ భూమి అంటూ సూచికలు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు,దీని ఆంతర్యం ఏమిటి, అధికారుల ఉద్దేశ్యం ఏంటి,అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు, వివరాలలోకి వెలితె జివిఎంసి 89 వ వార్డు పరిధి కొత్తపాలెం కాపు రామాలయం ఎదురుగా గల ప్రభుత్వ స్థలం లొ అక్రమనిర్మాణం జరుగుతుంది అంటూ స్థానికులు కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు సర్వె జరిపి ఇది పక్కా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 107 అని నిర్ధారించారు, సర్వే స్థానిక మీడియా ప్రతినిధుల అలాగె ఊరి పెద్దల సమక్షంలో జరిగిన విషయం స్థానిక ప్రజలకు విధితమే,పద్ధతి ప్రకారం సర్వే చేసిన అనంతరం ఎవరైతే పిర్యాదు చేసారో ఆ పిర్యాదు దారునికి సర్వె రిపోర్ట్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది, అలాంటి ది సర్వె రిపోర్ట్ మీకు ఇవ్వాల్సిన అవసరం లేదని సర్వే రిపోర్ట్ అడిగిన స్థానికులకు సంబంధిత ఎమ్మార్వో అన్నారని స్థానికులు వాపోతున్నారు, పిర్యాదు దారులకు సర్వే రిపోర్ట్ ఇచ్చి, ప్రభుత్వ భూమి గా నిర్ధారించిన స్థలం లొ సూచికలు కూడా ఏర్పాటు చేయకుండా అధికారులు మీనా మీసాలు లెక్కిస్తుండటంతొ అధికారుల ఆంతర్యం ఏమిటి అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు,గతంలో ఇదె ప్రాంతంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కావడంతో స్థానికుల పిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతొ సర్వే చేసి ప్రభుత్వ భూమి గా నిర్ధారించి సుమారు నాలుగు వందల గజాల ప్రభుత్వ భూమిని కాపాడి సరిహద్దులు నిర్ణయించి సూచికలు ఏర్పాటు చేసి మరీ ఎన్నడూ లెని విధంగా ప్రహారీ కూడా నిర్మించిన ఇదె రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 107 ప్రభుత్వ భూమి విషయంలో కనీసం ఆ భూమి లొ సూచికలు కూడా ఏర్పాటు చేయకుండా, పిర్యాదు దారులు సంతృప్తి పడెవిధంగా సర్వె రిపోర్ట్ కూడా ఇవ్వకపోవటం చూస్తె రెవెన్యూ అధికారులు కబ్జా దారులకు పరోక్షంగా కొమ్ము కాస్తున్నారా?అన్న సందేహాన్ని స్థానికులు వెలుబుచ్చుతున్నారు, కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే జరిపిన అధికారులు ఇలా నిర్లక్ష్యం గా వ్యవహరించడం చూస్తే పలు అనుమానాలకు తావిస్తుందని, ఇప్పటికైనా స్థానిక జిల్లా కలెక్టర్ ఇటువంటి ప్రభుత్వ భూములపై ధృష్టి సారించి కబ్జా దారులనుండి కాపాడాలని,అలాగె కొత్తపాలెంలొ గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 107 ఎంతమేరకు ఉందో పూర్తిగా సర్వె చేసి సూచికలు ఏర్పాటు చేయాలని లేదంటె కొన్నాల్లకు ప్రభుత్వ భూమి అంటూ ఉందంటే అది పూర్తిగా కబ్జా దారుల హస్తగతమవుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలి

## ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్



**విజేత మరిపెడ :** నియోజకవర్గ పరిధిలోని సాగునీటి పారుదల శాఖ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ ఏడు మండలాల ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మండలాల వారీగా సాగుతున్న నీటి పారుదల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు గల అడ్డంకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించాలని సూచించారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేస్తూ, పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు.రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా చెరువుల పునరుద్ధరణ, కాలువల మరమ్మతు పనులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు వ్యాపారవేత్తలు లేదా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆగిపోతే సహించేది లేదని, అటువంటి వారిపై నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏడు మండలాల పరిధిలో ఏ ఒక్క గ్రామంలోనూ సాగునీటి సమస్య ఉండకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ఇరిగేషన్ డి.ఈలు, ఏ.ఈలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలి

## ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్

**విజేత మరిపెడ:** నియోజకవర్గ పరిధిలోని సాగునీటి పారుదల శాఖ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ ఏడు మండలాల ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మండలాల వారీగా సాగుతున్న నీటి పారుదల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు గల అడ్డంకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించాలని సూచించారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేస్తూ, పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు.రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా చెరువుల పునరుద్ధరణ, కాలువల మరమ్మతు పనులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు వ్యాపారవేత్తలు లేదా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆగిపోతే సహించేది లేదని, అటువంటి వారిపై నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏడు మండలాల పరిధిలో ఏ ఒక్క గ్రామంలోనూ సాగునీటి సమస్య ఉండకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ఇరిగేషన్ డి.ఈలు, ఏ.ఈలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# జీవో నంబర్ ఏడు ప్రతులను దహనం చేసిన బీసీ సంఘాలు




**విజేత, కరీంనగర్ :** బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ చౌక్ లో జీవో నెంబర్ 7 ప్రతులను ఆదివారం దహనం చేశారు ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజ రాకేష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ నిరసన ద్వారా జీవో నంబర్ ఏడును వ్యతిరేకిస్తున్నట్లు నాయకులు తెలిపారు

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

## రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

## ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్, అశ్విని తానాజీ వాకడే, రాజాగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలిద రోబోటిక్ మోకాలు మార్పిడి

**విజేత, కరీంనగర్ :** హైదరాబాద్ మినహా తెలంగాణలోనే తొలిసారిగా రోబోటేక్ మోకాలు కీలు మార్పిడి చికిత్సను కరీంనగర్కు తీసుకు వచ్చిన హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి ఎండి డాక్టర్ రజనీ ప్రియదర్శినిలను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు దోపిడి దొంగల కాల్పుల్లో గాయపడిన వ్యక్తిని పరామర్శించేందుకు రెనే హాస్పిటల్ కి వచ్చిన ఆయన నూతన రోబోటిక్ విభాగాన్ని సందర్శించారు ఖర్చుతో కూడుకున్న ఈ సౌకర్యం తీసుకురావడం సాహసమని ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేయర్ కులగని శ్రీనివాస్ డిప్యూటీ చైర్మన్ సునీల్ రావు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# వేములవాడలో ఆధ్యాత్మిక వైభవం

## ఆకర్షిస్తున్న భారీ శివుడి విగ్రహం



**విజేత కరీంనగర్ ప్రతినిధి :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్న క్షేత్రం త్వరలో మరో అద్భుత ఆధ్యాత్మిక సొబగును అద్దుకోనుంది. భక్తులకు అటు ఆధ్యాత్మిక అనుభూతిని, ఇటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే లక్ష్యంతో పట్టణంలో చేపట్టిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న భారీ శివుడి విగ్రహం నిర్మాణం ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. అత్యంత కళాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ విగ్రహం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గంభీరమైన రూపంతో, ధ్యాన ముద్రలో ఉన్నట్లుగా కనిపిస్తున్న ఈ విగ్రహం, పూర్తయితే వేములవాడకే తలమానికంగా నిలవనుంది. మినీ ట్యాంక్ బండ్ పనులు తుది దశకు చేరుకోవడంతో రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఇది ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా మారనుంది. చెరువు గట్టు వెంట వాకింగ్ ట్రాక్, పచ్చని చెట్లు, కూర్చునేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో విద్యుత్ కాంతుల మధ్య శివుడి విగ్రహం కనువిందు చేయనుంది. ఈ పనులు పూర్తయితే రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు కేవలం దర్శనమే కాకుండా, మనసుకి ప్రశాంతతనిచ్చే ఒక అద్భుతమైన వేదిక అందుబాటులోకి రానుంది. జిల్లా యంత్రాంగం పనులను వేగవంతం చేయడంతో, త్వరలోనే ఈ ఆధ్యాత్మిక దృశ్యం భక్తులకు సాక్షాత్కరించనుంది.

# కొండ్రు మీనా కుమారికి డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం

## జియాలజీ విభాగంలో డాక్టరేట్ రావడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభినందనలు.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన కొండ్రు మీనా కూమారి భర్త డాక్టర్ కొండ్రు వంశీ బాబు జియాలజీ విభాగంలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. మీనా కుమారి ఉస్మానియా విశ్వవిద్యాలయం జియాలజీ ప్రొఫెసర్ జి. ప్రభాకర్ పర్యవేక్షణలో " జియో హైడ్రాలజికల్ స్టడీస్ ఇన్ యాచారం మండల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసి గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి అందజేశారు. పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన విశ్వవిద్యాలయం అధికారులు మీనా కుమారికి డాక్టరేట్ ప్రకటించారు. ఈమె పదవ తరగతి వరకు బడంగ్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో, డిగ్రీ అంబేద్కర్ యూనివర్సిటీలో, పీజీ, పీ.హెచ్.డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గురువు ప్రొఫెసర్ జి.ప్రభాకర్ కు తనకు అన్ని విధాలుగా సహకరించిన తన భర్త డాక్టర్ కొండ్రు వంశీ బాబుకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కొండ్రు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు డాక్టర్ మీనా కుమారికి శుభాకాంక్షలు పెద్ద ఎత్తున తెలిపారు.

# అది సూచికె పోలీస్ కాదుకదా

## ప్రవేశం లేదని బోర్డు పెట్టారు పోలీసులు

## పోలీసు కి లొంగని జనం సూచికకు కి లొంగుతారా అంటున్నారు జనం




**విజేత గోపాలపట్నం::** ఉఫ్ ఉఫ్ మని విజిలేసి గదమాయిస్తెనె లొంగని జనం ప్రవేశం లేదు జరీమానా వేస్తాం అంటూ హెచ్చరిక బోర్డు పెడితె ఎలా అంటూ జనం వ్యంగ్యంగా నవ్వుకుంటున్నారు, గోపాలపట్నం దరి శ్రీరామ నగర్ రెండవ లైనులో కొత్తపాలెం నుండి వచ్చె వాహనాలకు ప్రవేశం లేదు అతిక్రమిస్తె వెయ్యి ముప్పైఐదు రూపాయలు జరిమానా అంటూ సూచిక ఏర్పాటు చేసి మమ అనిపించారు గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు,అది సూచికె కదా పోలీస్ కాదుకదా అంటూ కారులూ ద్విచక్ర వాహనాలూ రయ్ రయ్ మంటూ ఎప్పటిలాగే పరుగులు తీస్తున్నాయి,కళ్లెదుట నిలబడి ట్రాఫిక్ ను నియంత్రించే పోలీస్ కు లొంగని వాహన చోదకులు ఉలుకూ పలుకూ లేని సూచికకు లొంగుతారా అంటూ ఆ సూచికను చూసి వ్యంగ్యంగా నవ్వుకుంటున్నారు,సూచిక ఏర్పాటు చేసిన కొద్ది రోజులపాటు ప్రవేశం లేదు అంటూ ట్రాఫిక్ పోలీస్ నిలబడి నియంత్రిస్తె జనం అలవాటు పడతారని అమ్మో పోలీస్ అంటూ ఆ మార్గంలో ప్రవేశించె ప్రయత్నం చయరని జనం అభిప్రాయపడుతున్నారు,ఇకనైనా కొద్ది రోజుల పాటు ట్రాఫిక్ పోలీస్ ఆ ప్రాంతంలో నిలబడి నియంత్రిస్తె కొంత ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని జనం సూచిస్తున్నారు.

# ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి మండల ఎంపీడీవో






**విజేత,లక్ష్మణ్ చంద :** లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని ఉపాధి హామీ పనులు మండలంలో జోరుగా సాగుతున్నయ్. ఎండ తీవ్రతను గమనించిన ఎంపీడీవో రమాకాంత్ గారు ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తగా కూలీలకు వడదెబ్బ తలిగే అవకాశం ఉందని గ్రహించిన తాను ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సెక్రటరీ లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు నీటి టెంట్ సౌకర్యం కల్పించాలని తెలపడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన నర్సాపూర్ ( డబ్ల్యూ) గ్రామ సెక్రెటరీ సాయిప్రసాద్ గ్రామ సర్పంచ్ రేని మల్లేష్ యాదవ్ మంగళవారం రోజున టెంట్ నీటి సౌకర్యం కల్పించడం జరిగింది. దీనితో ఉపాధి హామీ కూలీలు మండల అధికారులకు గ్రామ అధికారులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ నర్సయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం



**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో మంగళవారం మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల కార్యవర్గము, భూత్ అధ్యక్షులు పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. 10 తేదీ న సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు. 12 వ తేదీన కరీంనగర్ లో హనుమాన్ జయంతి పురస్కరించుకొని హిందూ ఏక్తాయాత్ర ను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతలపల్లి తిరుపతిరెడ్డి, కునబోయిన బాలరాజ్, పండగ లక్ష్మణ్, దూది సుధీర్, ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్,కార్యదర్శి ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కోశాధికారి పిల్లి గోపాల్, కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, పలుమారి రవి, జనగం రాజు ,నాయకులు కోలనూరు ముత్తక్క, కె.రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకుడు కోషిగా ఐలయ్య



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ ఉద్యమకారుడు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, బ్రాహ్మణ పల్లి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నక్క జంగయ్య గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుడు కోషిగా ఐలయ్య కురుమ తను ఉన్నానంటూ అండగా నిలిచారు. కాలేయం సమస్యతో బాధపడుతున్న జంగయ్య గౌడ్ కుమార్తె అనుష కు వైద్యం ఖర్చులు నిమిత్తం కోషిగా ఐలయ్య పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న జంగయ్య కుటుంబానికి తన వంతు సాయం అందించినట్లు ప్రతి ఒక్కరూ బాధ్యత కుటుంబానికి అండగా నిలువాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరిగివచ్చిన గత జ్ఞాపకం శిథిలాల్లో నాగమ్మ యాదిలో.!



**విజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామ గోదావరి తీరంలో రెండు దశాబ్దాలకు పైగా వైభవంగా పూజలందుకొని ఇటీవల సదర్మాట్ నిర్మాణంతో ముంపునకు గురైన నాగదేవత,హనుమాన్ ఆలయాలు,పరిసరప్రాంతం ప్రాజెక్టు ఎగువభాగాన నీటిమట్టం కాస్త తగ్గడంతో బయల్పడిన శిథిలమైన ఆనవాళ్లను చూసినవారి కళ్ళు గతవైభవ ఆనవాళ్లు ఒక్కసారిగా మదిలో గుర్తుకు తెచ్చుకొని భావోద్వేగంతో ప్రకృతి ఇచ్చిన అవకాశాన్ని పట్టివుంచి పరిసరప్రాంత శిథిలాలను చెమర్చిన కళ్లతో తమ చరవాణిలో బందిస్తున్నారు. ఇకపోతే ప్రాజెక్టు దిగువభాగంలో నూతనంగా నిర్మిస్తున్న నాగదేవత, హనుమాన్ తదితర ఆలయాలతో పూర్వవైభవం తిరిగివస్తుందని భక్తులు, గ్రామస్తులు బలంగా విశ్వసిస్తున్నారు.

# ఇల్లంతకుంట నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు





**విజేత ఇల్లంతకుంట :** మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘ అధ్యక్షునిగా పందిల్ల అశోక్ (వెల్జీపూర్)ఎన్నికగా, ప్రధాన కార్యదర్శిగా పసుపునుటి రవినాయి(జంగారెడ్డిపల్లే) ఘన విజయంతో గెలుపొందారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల నాయి బ్రాహ్మణ సంఘ ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నాయి బ్రహ్మణ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని, వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయిబ్రహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో హనుమాన్ మాలాధారణ స్వాములకు మహా అన్న ప్రసాదం



**విజేత, గణపురం:** గణపురంమండల కేంద్రంలోని ఎల్‌పీఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం హనుమాన్ మాలధారణ స్వాములకు మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వాములు , ఎల్పిఆర్ కన్వెన్షన్ హాల్ యజమాన్యం హనుమాన్ పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి గీతాలతో భజనలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో మహా అన్నాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పూజల్లో పాల్గొన్నారు. హనుమాన్ మాలాధారణ భక్తుల సందడి మధ్య కార్యక్రమం భక్తి పరవశంతో సాగింది. మహా అన్నదాన కార్యక్రమం అనంతరం యజమాన్యం స్వాములకు పొడిభిక్షను అందించి స్వాముల దీవెనలు పొందారు.



# చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మొగుళ్లపల్లి మండల టిఆర్పి అధ్యక్షులు బోనగిరి రాజేష్



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం గుండ్లకర్తి గ్రామనికి చెందిన గూడేపు శంకర్ ఆనరోగ్య సమస్యల కారణంగా మరణించగా, వారి కుటుంబ సభ్యులను మొగుళ్ళపల్లి మండల టీఆర్పీ అధ్యక్షులు బోనగిరి రాజేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్ర గాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని వారికీస్వర్గ లోక ప్రార్ధిరస్తు కలగాలని దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.

# ఘనంగా పైడితల్లమ్మ వారి పండుగ మహోత్సవం

**విజేత గోపాలపట్నం::** పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నం లొ వెలసిన శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు, వేకువజామున ఆలయ దర్మకర్త నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు అమ్మవారికి పసుపూ కుంకుమ సమర్పించి మొదట పూజ చేసారు,వేకువజామునుండి పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారికి పసుపూ కుంకుమ చీర సారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ఆలయ కమిటీ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు తొ పాటుగా ఎప్పటిలాగే హుషారైన జల్దీపైప్ ఆటను నిర్వహించి గెలుపొందిన భక్తులకు బహుమతులను అందజేశారు.



# మొక్కజొన్నలు పండించి అమ్ముకునేందుకు అరిగోస పడుతున్నాం

## మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో గోడు వెళ్లబోసుకున్న కేషన్నపల్లి రైతులు

**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని కేషన్నపల్లి గ్రామ రైతులు మానకొండూర్ మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ తో అన్నారు. ఇల్లంతకుంట నుంచి బెజ్జంకి వైపు వెళ్తున్న క్రమంలో కేషన్నపల్లి వద్ద మొక్కజొన్న కంకులు ఏరుతున్న రైతులను చూసి వాహనం నిలిపి రైతు ప్రభాకర్ వ్యవసాయక్షేత్రంలోకి వెళ్లి పలకరించారు.ఈ సందర్భంగా రైతులు రసమయి బాలకిషన్ తో ఇలా గోడు వెళ్లబోసుకున్నారు, మొక్కనోన్నలు పండించి,అమ్ముకునేందుకు అరిగోస పడుతున్నాం, ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే కొనుగోలు చేయడంతో మిగతావి దళారులకు అడ్డికి పావుసేరు అమ్ముకుని నష్టపోతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సందర్భంగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదని రైతులను పీక్కుతినే ప్రభుత్వమని ప్రభుత్వం బేశారతుగా ఎకరాకు 35 క్వింటాళ్ల చొప్పున మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామంటే సర్కారు పూటకో నిబంధన పెడుతూ రైతులను నట్టేట ముంచుతుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు పండించిన మొక్కజొన్నలు కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారని పేర్కొన్నారు.




# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్, టిఆర్ఎస్ మండల నాయకులు రావిశెట్టి రమేష్, చెక్క శ్రీధర్, గుడిమల్ల రమేష్, దేవునూరి కుమారస్వామి, బొల్లేని రవికుమార్, ముదుపు రవీందర్, వార్డు సభ్యులు చిలుకమారి శ్రీనివాస్, అర్శం మహేష్ కుమార్ లు హాజరైనారు. ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ మండల కేంద్రంలోని చౌరస్తాలో చిన్నపిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.



బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి..భూపాలపల్లి నియోజకవర్గానికి లక్షల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి..రాష్ట్రంలోనే భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి..భూపాలపల్లి అభివృద్ధి ప్రదాతగా గండ్ర వెంకట రమణారెడ్డి పేరు ప్రఖ్యాతులు గడిచాడని, ఆయన నాయకత్వంలోనే భూపాలపల్లి నియోజకవర్గంలోని రైతులకు, ప్రజలకు ఉపయోగకరమయ్యే రీతిలో పరిపాలన కొనసాగిందని కొనియాడారు. ఆ ఏడుకొండల వాడి ఆశీస్సులతో ఈరోజు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న గండ్ర వెంకటరమణారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన ఎంచుకున్న మార్గంలో మరిన్ని ఉన్నతమైన పదవులను పొంది..ప్రజలకు సేవ చేయాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని బత్తిని శ్రీహరి గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్‌కు జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు



**విజేత మరిపెడ:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ను మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీకుమార్ ఆధ్వర్యంలో మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు, మరియు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు వారికి శక్తి, సామర్థ్యాలు కలగాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుటికప్పుడు ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే దాంపత్య జీవితం ఆనందోత్సాహాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీకుమార్ ఆధ్వర్యంలో సభ్యులు రేఖ అశోక్, బింగి లింగస్వామి, బోడ శ్రీను, బోడపట్ల సతీష్, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగుపై రైతులకు అవగాహన.. సత్తుపల్లిలో ఎమ్మెల్యే రాగమయి సూచనలు



**విజేత,సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి రైతులకు ఉద్యాన సాగు పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పంటలతో పాటు అధిక లాభదాయకమైన ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు, ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించే మార్గాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, ఏడి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్లు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏవోలు, ఏఈఓలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# చార్ధామ్ యాత్రలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట వాసులు





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు ఆధ్వర్యంలో భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో 14 మంది తో చార్ ధాం యాత్ర ఏప్రిల్ 26వ తేదీ నా ప్రారంభించి మే మూడో తేదీ సాయంత్రం మంచుకొండలో వెలిసినటువంటి ఆ దేవదేవుడైన కేదార్నాథ్ కేదారేశ్వరుని దర్శించుకోవడం జరిగింది. చార్ ధాం యాత్రకు చాలామంది చాలా ఆపోహాలు కలిగిస్తున్నారు. ఇక్కడ అలాంటిదేమీ లేదు చాలా ప్రశాంతంగా ఆ దేవదేవుని దర్శించుకోవచ్చు చార్ధామ్ యాత్ర అంటే ఓపికతో కూడుకున్నటువంటి ప్రయాణం ఉత్తరాఖండ్ ప్రభుత్వం చక్కటి ఏర్పాట్లు యాత్రికుల కోసం చేసింది. మన ప్రాంతంలోని ఆ పరమశివుని భక్తులంతా కూడా సంతోషంగా వెళ్లి చార్ ధాం యాత్ర లో యమునోత్రి గంగోత్రి ,కేదారేశ్వర,బద్రీనాథ్ యాత్ర చేసుకొని దర్శించుకోవచ్చు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేయడం జరిగింది

# ఉద్యాన సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**విజేత చొప్పదండి :** ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా రెండవ రోజున "ఉద్యాన పంటల సాగు- ఆయిల్ పామ్ విస్తీర్ణ పెంపుదల- ప్రత్యామ్నాయ పంటల సాగు" మీద చొప్పదండి డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి మండల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన అధికారి రోహిత్ వినూత్న రీతిలో నిర్వహించి ఈ మూడు మండలాల ఉద్యాన అభ్యుదయ రైతులకు సన్మానం నిర్వహించారు. ఈ రైతులు వారి స్వీయ అనుభవాలు, వారి పంటల విధానం, ప్రభుత్వ ప్రోత్సాహం మిగతా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో రైతుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మహేష్, ఆత్మ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎడిఎ ప్రియదర్శిని, ఆర్వికె సైంటిస్ట్ హరికృష్ణ, ఎఓ మమత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్, మూడు మండలాల గ్రామాల సర్పంచులు హాజరు అయ్యారు.



# పాలిటెక్నిక్‌లో ప్రత్తిపాడు అఖిల్ కోచింగ్ సెంటర్‌కు స్టేట్ ర్యాంకుల వర్షం

## అభినందించిన చైర్మన్ ఇనకోటి గంగాధర్





**విజేత,ప్రత్తిపాడు ప్రతినిధి :** స్థానిక అఖిల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు.అఖిల్ కోచింగ్ సెంటర్‌కు చెందిన ఉలిశెట్టి అనిల్ రాష్ట్ర స్థాయిలో 793వ ర్యాంక్,మామిడి కళ్యాణి 2202వ ర్యాంక్ సాధించినట్లు చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల్ కోచింగ్ సెంటర్,అఖిల్ విద్యా సంస్థలు ప్రతీ ఏడాది మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలుస్తున్నాయని చెప్పారు.నాణ్యమైన బోధన,అనుభవజ్ఞులైన అధ్యాపకులు,క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు.విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పుల సత్యనారాయణ,అధ్యాపక బృందం మొయిళ్ల లక్ష్మణ్,కానూరి కాశీనాథ్,ఆకుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు

### జిల్లా ద్వితీయ, టౌన్ ప్రథమ స్థానం సాధించడం గర్వించదగ్గ విషయం....

### 12 మంది విదార్థులను అభినందించి సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు....




**విజేత,భీమవరం ;** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి మన జిల్లాలో రెండో స్థానంలో నిలవడం మన భీమవరం పట్టణానికే గర్వకారణమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన భీమవరం లోని 6 మున్సిపల్ హైస్కూల్లోని ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన 12 మంది విద్యార్థులను శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజిబాబు అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఏఆర్ కేఆర్ హైస్కూల్ కు చెందిన బయలపాటి పావని 600 మార్కులకు 590 మార్కులతో జిల్లా ద్వితీయ స్థానం, భీమవరం టౌన్ ప్రథమ స్థానం సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని ఏఆర్ కేఆర్, జేఏల్ బి, ఎస్ యుఎస్, చిన రంగానిపాలెం హైస్కూల్, పిఎస్ఎం, బీవీ రాజు మున్సిపల్ హైస్కూల్ లోని 12 మంది విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలను సాధించారని, వారిని అభినందించి సత్కరించామన్నారు. అదే విధంగా ఈనెల 8వ తేదీన భీమవరం లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సత్కారం చేస్తున్నామన్నారు. ఇరువురు విద్యార్థులకు సిఐ రూ 20 వేలు సహకారం పదో తరగతిలో ప్రతిభ చాటిన ఇరువురు విద్యార్థులకు రూ 10 వేలు చొప్పున మొత్తం రూ 20 వేలు వన్ టౌన్ సిఐ నాగరాజు సహకారం అందించారు. 590 మార్కులతో బయలపాటి పావని, 589 మార్కులతో బండారు ధోరణి గంగ లకు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా సహకారాన్ని అందించి విద్యార్థులను అభినందించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు బీజేపీ నేతలు ఫిర్యాదు



### వారికి కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వెనక్కి తీసుకోవాలి

### పేదలకు అన్యాయం జరుగుతుంది



1

Date:05-05-2026


To,
The Hon'ble District Collector,
Vikarabad District
Respected Sir,

Sub: Allotment of Double Bed Rooms without following the due process of law by a Private Trust by name A.S GMK charitable Trust illegally at Tandur Vikarabad Dist. cancellation of Allotments Action Requested Regarding

In reference to above cited subject, it most respectfully submits that the previous government has initiated the Construction of Double Bed room houses Rs 61 Crores For 1000 Double Bedroom Houses in Tandur launched the double bedroom scheme at Kokat Village Yalal Mandal in Vikarabad district (Now in Tandur Municipality). and constructed some Double bed room houses and not allotted since a decade and the Process of Allotments were initiated several times but not completed

The Telangana government's 2BHK Housing Scheme provides fully subsidized, free-of-cost, two-bedroom houses to poor families (EWS) to ensure dignified living, with no beneficiary contribution. These houses, featuring a hall, kitchen, and two toilets, are constructed in G+ pattern, with 36 Sq. yards of land in urban areas. The scheme prioritizes those displaced by urban development, such as recent lake restoration projects in Hyderabad

But in Tandur the Scheme was hijacked and Given Authority to A.S GMK Charitable Trust by Mohammed Mujeeb Khan and The Said Trust conducted Allotment of Double Bedroom Houses on 3rd May of 2026 at about 9-00 AM by obtaining applications from Minority community depriving the other communities is totally illegal and against the formalities of allotment of 2BHK Housing Scheme which will provides fully subsidized, free-of-cost,



no beneficiary contribution at Tandur and take legal action against persons involved and allot the Double Bedroom Houses at Tandur to eligible Persons.

That fund allotted for construction of Double Bedroom Houses is by investing public money by Government of Telangana and Hon'ble authority can call explanation and take steps under the law

We request that the justice in allotting Double Bedroom Houses at Tandur to eligible Persons

కలెక్టర్ కార్యాలయము
05 MAY 2026
వికారాబాద్ జిల్లా

Thanking You,

Yours's faithfully

Enclosures:

i. Invitation foe allotment of Indramma Double Bed Room Houses by A.S GMK charitable Trust Tandur
ii. Token Double Bed Room Houses by A.S GMK charitable Trust Tandur
iii. Allotment token by A.S GMK charitable Trust Tandur

**విజేత తాండూరు :** తాండూరు పట్టణంలో ఓ ప్రైవేటు ట్రస్టుకు కేటాయిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూరు పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అక్రమాలపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాండూరులో వివాదాస్పదంగా మారిన ఎస్‌జీఏఎంకే ట్రస్టుకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయింపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జీఎంకే ట్రస్టు ద్వారా ఒక మైనార్టీ వర్గానికి ఇవ్వడం చట్ట రిత్యా నేరం అప్రజాస్వామికని తెలిపినట్లు చెప్పుకొచ్చారు. తాండూరు పట్టణ ప్రజలందరూ అయోమయానికి గురవుతున్నాయని, కావున ట్రస్టుకు కేటాయిస్తున్న ఇండ్లను వెంటనే వెనక్కి తీసుకునేలా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ట్రస్టుపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాహూ శ్రీలత, జిల్లా దిశా మెంబర్ అంతారం లలిత, తాండూరు పట్టణ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, జిల్లా కార్యదర్శి బండారం భద్రేశ్వర్, కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బండారు శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ తదితరులు ఉన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ జన్మదిన వేడుకలు!





**విజేత,శివంపేట :** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ పుట్టినరోజు సందర్భంగా, నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు డాంగోరియా హాస్పిటల్ హోల్డెన్ హోమ్స్ బేతాని సంరక్షణ కేంద్రంలో శివంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రం లో వృద్ధులకు బ్రెడ్లు.మజ్జిగ.పండ్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లిమెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి లి .జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్.మాజీ జెడ్పిటిసి చౌట్టి జగదీష్.జిల్లా కార్యదర్శి రవీందర్, సీనియర్ నాయకులు రాధాకృష్ణ,శ్రీశైలం యాదవ్, కొండి దుర్గేష్,వెంకటేష్,దాడిగ నరేష్,అల్లీపూర్ శ్రీను,లక్ష్మన్, బి జి ఆర్ యువసేన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల అడ్డగా మట్టి తవ్వకాలు





### కోట్ల విలువచేసే మట్టి తరలింపు

### చోద్యం చూస్తున్న అధికారులు పోలీసులు

### మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల, ఎన్టీఆర్ తండా, కొత్త తండా, గంగారం, ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా సమీపంలోని అసైన్డ్ భూములలో ప్రతిరోజు అర్ధ రాత్రిలో మట్టి మాఫియా యదేచ్చగా మట్టి దందాలను నడుపుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దందాను నిర్వహిస్తుంటే అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంపై ప్రజలు, రైతులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుపుతుంటే పోలీస్, పెట్రోలింగ్ ఎస్ ఓ టి నిఘా సంస్థలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత పెద్ద పెద్ద ఎత్తున నడుపుతుంటే చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంతో మట్టి దందా వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయి తండా అసైన్డ్ భూములలో ప్రతిరోజు వందల కొద్ది మట్టి టిప్పర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములలో పెద్ద ఎత్తున మట్టి దందాలు జరుగుతున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూములను అడ్డగా మార్చుకొని మట్టి తవ్వకాలను జోరుగా నడిపిస్తున్న వ్యాపారస్తులు. రాత్రి 9,10 గంటల సమయంలో భారీ వాహనంలో హిటాచ్ లను అసైన్డ్ భూములకు తరలించటం జరుగుతుంది. ఉదయం 6 గంటల లోపు తిరిగి భారీ వాహనం ద్వారా హిటాచిలను తరలించడం ఆనవాయితిగా జరుగుతుంది. కోట్లకు కోట్ల విలువ చేసి మట్టిని తరలిస్తున్న అధికారులు, పోలీసులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రిపూట భారీ టిప్పర్లతో మట్టి వ్యాపారాలను నడుపుతున్నారని అంటున్నారు. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా, మన్ సాన్ పల్లి, దుబ్బచెర్ల, పెండ్యాల గ్రామస్తులు మట్టి టిప్పర్ల శబ్దాలతో రాత్రిపూట బెంబేలెత్తిపోతున్నారు. వ్యాపారస్తులు వారి ధన బలంతో అధికారులను లో బరుచుకొని మట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ధ్వని, వాయు కాలుష్యంతో తండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే ఈ మట్టి దందాకు బ్రేకులు వేయవచ్చని ప్రజలు విశ్వసిస్తున్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాము. తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు. అసైన్డ్ భూములలో మట్టిని విక్రయించిన అక్రమంగా అమ్మకాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములలో మట్టి వ్యాపారం



చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తాము. సదరు వ్యాపారస్తులపై రెవెన్యూ చట్ట ప్రకారం శిక్షిస్తాం..

# ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఏలేశ్వరం మండలం పాస్టర్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం దేవుని పరిశుద్ధ మందిరంలో పాస్టర్ ఎలైజా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పాస్టర్ ఫెలోషిప్ సభ్యులందరూ కలిసి పాస్టర్లపై లైంగిక దాడులు జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ ఎలైజా పుట్టినరోజు సందర్భంగా సాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు కుంపట్ల పాల్ ప్రసాద్,గౌరవ అధ్యక్షుడు జాన్ విల్సన్,సెక్రెటరీ ఏబీవీ ప్రసాద్,ఉపాధ్యక్షుడు పి.ప్రకాష్ పాల్,జాయింట్ సెక్రెటరీ నిల్సన్ బాబు,ట్రెజరర్ వాసా సామ్యేల్,జాన్ పిన్ని బాబు, వాసా పిలిప్,ప్రవీణ్ పాల్,కుమార్ పాల్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలానికి అభివృద్ధి బాసట

### కొత్తపొల్లు బాటకు నూతన రూపు రేఖలు.

### రైతులకు ఊరట



**విజేత.. చింతలపాలెం :** చింతలపాలెం మండల కేంద్రంలోని కొత్తపొల్లు రైతు బాటల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి తెలిపారు. మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ సహకారంతో లిఫ్ట్ ఇరిగేషన్ పైప్లైన్ పనుల ద్వారా లభించిన మట్టిని వినియోగించి 2 కిలోమీటర్ల రోడ్డును పూర్తి చేసినట్లు తెలిపారు. గతంలో ఈ బాటలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురద కారణంగా పొలాలకు చేరుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు ఈ పనులు పూర్తి కావడంతో రైతులకు సులభ రాకపోకలు అందుబాటులోకి వస్తాయని, ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు సులభంగా పొలాలకు చేరుకోగలతాయని తెలిపారు. ఇదేవిధంగా మరిన్ని రైతుల పొలాల బాటలకు కూడా మట్టిని తోలిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తాం. రేపటినుండి రైతులు వెళ్లే మరో దారి "అచ్చెనకుంట" పనులను ప్రారంభిస్తామని నందిరెడ్డి ఇంద్రారెడ్డి వెల్లడించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం. గ్రామస్థుల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు.

# శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలలో ఒగ్గు కళాకారుల కథతో భక్తి పరవశంతో భక్తులు

### కళాకారులను సత్కరించిన యాదవ సంఘం నాయకులు.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో తేది : 01 మే 2026 నుండి 07 మే 2026 వరకు జరుగుతున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ కళ్యాణ వేడుకలు ఇబ్రహీంపట్నం యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ, పరశురాముల జీవిత చరిత్రలను అత్యంత అద్భుతంగా కళాకారులు ఒగ్గు కథ రూపంలో ప్రదర్శించారు. ఈ కళాకారుల కథనాశైలి, గాత్రం, సంగీతం భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కళాకారులను యాదవ సంఘం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం యాదవ సంఘం అధ్యక్షులు ముంత శంకర్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎలిగపల్లి ఐలయ్య యాదవ్, కోశాధికారులు ముంత నరసింహ యాదవ్, కసరమోని శివాజీ యాదవ్, ప్రధాన కార్యదర్శి జెనిగే లింగం యాదవ్, సతీష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, నగేష్ యాదవ్, శేఖర్ యాదవ్, యాదవ సంఘం పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం లో శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విశేష గౌరవం







**విజేత:పెద్ద శంకరంపేట్:** విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంక్ సాధించడం పాఠశాలకే కాకుండా ప్రతి తల్లిదండ్రికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎం.పి.పి , మాజీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రామ్ రామ గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రామ్ శ్రీనివాస్ గౌడ్ మా పాఠశాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. వారి ప్రేరణాత్మక సందేశాలు పిల్లల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి మా విద్యార్థుల విజయానికి అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ తోడ్పడిన తల్లిదండ్రులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. జిల్లా స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థిని ప్రణతిని ప్రత్యేకంగా అభినందించి, అనంతరం మా పాఠశాలలోని ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా అభినందించడం ఆయన మహోన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో కోరస్పాండెంట్ గంగాధర్ గౌడ్ ,బుమేశ్వర్ గౌడ్ మా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి చక్ర అవార్డుల్లో సత్తుపల్లి డిపో సత్తా

ఖమ్మం రీజియన్‌లో అత్యధిక అవార్డులు కైవసం చేసుకున్న సత్తుపల్లి డిపో ఉద్యోగులు






**విజేత,సత్తుపల్లి :** ఖమ్మం రీజియన్ పరిధిలో మంగళవారం భద్రాచలంలో రీజినల్ మేనేజర్ ఏ. శ్రీరాం సమక్షంలో నిర్వహించిన ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవంలో సత్తుపల్లి డిపో ఉద్యోగులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఖమ్మం రీజియన్‌లోనే అత్యధికంగా అవార్డులు అందుకుని సత్తుపల్లి డిపో ప్రత్యేక గుర్తింపు పొందింది.డ్రైవర్ విభాగంలో హైర్ బస్ డ్రైవర్లు ఎంఎస్ రావు, జీవీ ప్రసాద్, పీవీబీ రావు అవార్డులు అందుకోగా, కండక్టర్ల విభాగంలో మారేశ్వరరావు, యాదగిరి, గ్యారేజ్ విభాగం నుంచి సాయి శ్రీనివాస్, మెకానిక్ మాధవరావు, వెల్డర్ ధనుంజయ్ తదితరులు ప్రతిభ కనబరిచి ప్రగతి చక్ర అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఏ. శ్రీరాం విజేతలను ప్రత్యేకంగా అభినందించి దుశ్యాలువులతో ఘనంగా సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు కూడా ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఉత్తమ బస్టాండ్‌గా సత్తుపల్లి డిపో ఎంపిక కావడంపై డిపో మేనేజర్ జాలాది ఆనంద్ను ప్రత్యేకంగా అభినందించారు. డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అవార్డులు అందుకున్న ఉద్యోగులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ వేణుగోపాలస్వామి వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం

నేడు కన్నుల పండుగగా శ్రీకృష్ణుని కళ్యాణ వేడుకలు....



**విజేత,వెంకటాపూర్, (రామప్ప) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం (శ్రీకృష్ణ ఆలయం)లో నాలుగోవ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగింది.బుధవారం రోజున అనగా 06 మే 2026 న ఉదయం నుంచే పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.పూజా కార్యక్రమాలు ఉదయం 6.00 గం.లకు సుప్రభాతం, 8.00 గం.లకు అష్టోత్తర శతకలశ ఆవాహన పూజ, 10.30 గం.లకు అష్టోత్తర శతకలశ పూజ అభిషేకం,మరియు మూలమంత్ర హోమం,1.30 గం.లకు పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు.అనంతరం గోదా రుక్మిణీ సహిత శ్రీకృష్ణ కళ్యాణం తర్వాత మంగళహారతులు,భక్తిగీతాలపన, కోలాటం,నృత్యాలు, భజన బృందాలతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను కన్నుల పండుగగా వీక్షించుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయగలరనీ గ్రామ ఆలయ కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు మరియు సభ్యులు భక్తులకు ఆహ్వానం పలికారు.

# కంగ్టి మండలంలో విషాదం బావిలో పడిపోయి ముగ్గురు మృతి





**విజేత, కంగ్టి:** కంగ్టి మండలం బోర్గి గ్రామంలో మంగళవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. కాలుజారి బావిలో పడిపోవడంతో ముగ్గురు మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన సావిత్రిబాయి (30), ఆమె కూతురు నిఖిత (12), అలాగే మరో బాలిక నందిని (13) మృతి చెందిన వారిగా గుర్తించారు. వీరు కొంతకాలంగా జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో నివసిస్తూ ఉండగా, ఇటీవల గ్రామానికి పెళ్లి కార్యక్రమం నిమిత్తం వచ్చారు.మంగళవారం ఉదయం ఇంటి సమీపంలో ఉన్న బావి వద్దకు బట్టలు ఉతకడానికి నందిని, నిఖిత వెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి ఇద్దరూ బావిలో పడిపోయారు. వారిని కాపాడేందుకు సావిత్రిబాయి బావిలోకి దిగగా, ఆమె కూడా బయటకు రాలేక మృతి చెందింది. ఈ ఘటన క్షణాల్లోనే ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుంది.మృతుల్లో నందిని, నిఖితలు మొగడం పల్లి సిర్గాపూర్ హాస్టల్‌లో ఆరో తరగతి చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న వయస్సులోనే ఈ విషాదాంతం చోటుచేసుకోవడంతో గ్రామస్తులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.సమాచారం అందుకున్న వెంటనే కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐ దుర్గారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాలను బయటకు తీసి పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో బోర్గి గ్రామం శోకసంద్రంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# 500 పై మార్కులు సాధించిన ఒక్కొక్క విద్యార్థికి ఐదువేల నగదు అందజేత

పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి

ఉప సర్పంచ్ చింతపూల అనిల్




**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించారు.మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన షేక్ మెహబీ 543, ఎండి అస్రసుల్తాన 521, గట్టు సాయి వర్షిత, 506 అప్పల అనుష, లు 500 పైన మార్కులు సాధించారు. ఈ నలుగురికి ఒక్కొక్కరికి 5000 చొప్పున 20 వేల రూపాయలను ఉప సర్పంచ్ చింతపూల అనిల్ తన సొంతంగా ప్రోత్సాహంగా విద్యార్థులకు అందజేశారు.స్థానిక సర్పంచ్ చింతపూల నరేందర్ తో కలిసి ఎంఈఓ పాఠశాల హెచ్ఎం జయప్రభ గ్రామ పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు తన సొంతగా 4 విద్యార్థిలకు 20000 రూపాయలు అందజేసిన ఉపసర్పంచ్ చింతపుల అనిల్ పలువురు అభినందించారు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలని ప్రభుత్వ పాఠశాలలోనే అత్యంత మండల స్థాయి ప్రథమ ర్యాంకులతోపాటు బాసర ట్రిబుల్ ఐటీ అవకాశాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే గ్రామీణ విద్యార్థులకు అవకాశం ఉందనీ ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు మండల స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు.ఇందుర్తి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులను సైతం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో 6 తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థిని మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, పూర్వ విద్యార్థులు అందే సురేష్, గట్టు ఎల్లయ్య, వార్డు సభ్యులు నడిగోట్టు కిరణ్,ఎస్కే ఉమర్, అందే తిరుపతి, గట్టు లక్ష్మి, అందే పూజ, బింగి విజయ, స్కూల్ మాజీ చైర్మన్ బింగి స్వామి ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా పట్టించుకోని అధికారులు







అసైన్డ్ భూముల అడ్డగా మట్టి తవ్వకాలు

మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలంలోని గంగారం, ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా సమీపంలోని అసైన్డ్ భూములలో ప్రతిరోజు అర్ధ రాత్రిలో మట్టి మాఫియా యదేచ్చగా మట్టి దందాలను నడుపుతున్నారు,ఇంత పెద్ద మాఫియా మొత్తంలో మట్టి దందాను నిర్వహిస్తుంటే అధికారులు నిర్లక్ష్యం, పోలీసులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు, రైతులు, రాత్రి అయితే చాలు నిద్ర పోవాలంటే కష్టంగా మారింది, రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుపుతుంటే పోలీస్, పెట్రోలింగ్ ఎస్ ఓ టి నిఘా సంస్థలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, ఇంత పెద్ద పెద్ద ఎత్తున నడుపుతుంటే చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంతో మట్టి దందా వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయి తండా అసైన్డ్ భూములలో ప్రతిరోజు వందల కొద్ది మట్టి టిప్పర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, అసైన్డ్ భూములలో పెద్ద ఎత్తున మట్టి దందాలు జరుగుతున్నట్లు సమాచారం, నిబంధనలకు విరుద్ధంగా మట్టిని విక్రయిస్తున్నారు, అసైన్డ్ భూములను అడ్డగా మార్చుకొని మట్టి తవ్వకాలను జోరుగా నడిపిస్తున్న వ్యాపారస్తులు, రాత్రి 9,10 గంటల సమయంలో భారీ వాహనంలో హిటాచ్ లను అసైన్డ్ భూములకు తరలించటం జరుగుతుంది, ఉదయం 6 గంటల లోపు తిరిగి భారీ వాహనం ద్వారా హిటాచిలను తరలించడం ఆనవాయితీగా జరుగుతుంది, కోట్లకు కోట్ల విలువ చేసే మట్టిని తరలిస్తున్న అధికారులు, పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి, రాత్రిపూట భారీ టిప్పర్లతో మట్టి వ్యాపారాలను నడుపుతున్నారని అంటున్నారు, ఉప్పుగడ్డ తండా, గంగారం, కావలోని భాయ్ తండా, గ్రామస్తులు మట్టి టిప్పర్ల శబ్దాలతో రాత్రిపూట బెంబేలెత్తిపోతున్నారు. వ్యాపారస్తులు వారి ధన బలంతో అధికారులను లో బరుచుకొని మట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు, రాత్రి సమయంలో ధ్వని, వాయు కాలుష్యంతో తండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, ఇప్పటికైనా అధికారులు పోలీసు బృందం తగిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాము తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు.**

అసైన్డ్ భూములలో మట్టిని విక్రయించిన అక్రమంగా అమ్మకాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములలో మట్టి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తాము. సదరు వ్యాపారస్తులపై రెవెన్యూ చట్ట ప్రకారం శిక్షిస్తాం.

# పేదలను ఆదుకోవడం నిస్వార్థమైన సేవా

రెండు కుటుంబాలకు రమేష్ సహకారంతో నిత్యవసర సరుకులు అందజేత....



**విజేత,భీమవరం ;** అపన్నులను పేదలను ఆదుకోవడం నిస్వార్థమైన సేవా అని, కష్టాల్లో ఉన్నవారికి దాతృత్వం చూపడం మానవీయ విలువలను చాటుకుంటుందని పలువురు వక్తలు అన్నారు. భీమవరం 28వ వార్డులో మంగళవారం టిడిపి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గొలగాని రమేష్ సౌజన్యంతో రెండు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, రెండు బియ్యం బస్తాలను అందించారు. మాజీ కౌన్సిలర్ మైలబత్తుల ఐజాక్ బాబు, పడమటి సోమేశ్వరరావు మాట్లాడుతూ మానవత్వంతో ప్రతి నెల నిరుపేద కుటుంబాలకు నెలవారి నిత్యవసర సరుకులను అందించడం అభినందనీయమన్నారు. పేదలను ఆదుకోవడం కష్టకాలంలో వారికి అండగా నిలవడం గొప్ప మానవత్వమన్నారు. గొలగని రమేష్ మాట్లాడుతూ 28వ వార్డుకు చెందిన వేములవాడ నరసింహ మూర్తి, నక్క దుర్గ అనే ఇరువురు కుటుంబాల వారికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, 26 కేజీల రెండు బియ్యం బస్తాలను అందించామన్నారు. ప్రతినెల మా వంతు నిరుపేద కుటుంబాలకు సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మల్లువలస రాము, కొప్పర్తి నాగబాబు,ఆర్గనైజింగ్ సెక్రటరీ పురిగళ్ల ఫణి, కారుమూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు అండగా కూటమి ప్రభుత్వం

యువత అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం .. టిడిపి పట్టణ అధ్యక్షులు రాము, యువత అధ్యక్షులు గోలగాని...




**విజేత,భీమవరం ;** యువతకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ అన్నారు.నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎంపీ తోట సీతారామ లక్ష్మి ఆదేశాలమేరకు టిడిపి కార్యాలయం లో మంగళవారం తెలుగుయువత పట్టణ సమావేశాన్ని నిర్వహించారు.రాము, గోవింద్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాది కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగులకు భృతి, పరిశ్రమలు స్థాపించి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని, యువగళంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి నారా లోకేష్ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు.టిడిపి తెలుగు యువత పట్టణ అధ్యక్ష, కార్యద ర్శులు గోలగాని రమేష్, చింతపల్లి బాలాజీ మాట్లాడుతూ యువతే టిడిపికి బలమని, యువత అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతినెలా మొదటి వారం తెలుగు యువత పట్టణ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని,39వ వార్డులోని యువతతో మమేకమై పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.కార్యక్ర మంలో తెలుగు యువత పట్టణ ఉపాధ్య క్షులు చెరుకు తిరుపతిరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ పురు గళ్ళ ఫణి, కారుమూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

65 మందికి రూ 70 లక్షల 40 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....



**విజేత,భీమవరం :** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి అని, ఆరోగ్యపరంగా అండగా ఉపయోగపడుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం 65 మంది లబ్ధిదారులకు రూ 70,40,483 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు భీమవరం నియోజకవర్గంలో 758 లబ్ధిదారులకు రూ 6 కోట్ల 10 లక్షల 2 వేల 999 లను అందించామని, అర్హత ఆధారంగా ప్రతిఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా వైద్యం, ఇతర అత్యవసరాల కోసం బాధితులకు చెక్కుల పంపిణీ నిరంతరం కొనసాగుతోందని, అర్హులైన పేదలకు సకాలంలో సాయం అందుతోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# యిళ్ళ రాధాచరిత పంక్షన్ హాల్ ప్రారంభం

హాజరైన ఎమ్మెల్యే అంజిబాబు, ఎంపీ సత్యనారాయణ, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి దేవి...



**విజేత,భీమవరం ;** భీమవరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతన యిళ్ళ రాధాచరిత పంక్షన్ హాల్ ను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవి ప్రారంభించారు. అత్యాధునిక హంగులతో పంక్షన్ హాల్, రాధాస్ డెంటల్ కేర్, విడిది ఇల్లు, లా ఛాంబర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు యిళ్ళ రాధాకృష్ణ మాట్లాడుతూ అన్ని రకాల శుభకార్యాలయాలకు పంక్షన్ హాల్, వైద్యానికి డెంటల్ కేర్ వంటి సదుపాయాలతో ఏర్పాటు చేశామన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే జోన్'

ముఖ్యమంత్రి అభివృద్ధి ఆలోచనల

కార్యరూపంలో మరో ప్రధాన అడుగు

నూతన రైల్వే జోన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు....

పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం : ప్రత్తిపాటి

కొత్త జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునీకీకరణతో పాటు..

1039 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు : ప్రత్తిపాటి

ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లను అనుసంధానిస్తూ

ధృఢమైన, విశాలమైన్ రైల్వే కారిడార్ : ప్రత్తిపాటి

**విజేత,చిలకలూరిపేట :** "నిన్న అమరావతికి చట్టబద్ధత.. నేడు విశాఖ రైల్వే జోన్ కు గెజిట్ నోటిఫికేషన్, ఇవి రెండూ డబుల్ ఇంజిన్ సర్కార్..రాకెట్ స్పీడ్ వేగానికి, ఢిల్లీ, అమరావతి పాలకుల వేగవంతమైన సుస్థిర పాలనకు గీటురాళ్లు అనే చెప్పాలి. కొత్త రైల్వే జోన్ తో, రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనల కార్యరూపంలో మరో ప్రధాన అడుగు పడినట్టైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషి, పరస్పర సహకారం వల్లే 1 జూన్ 2026 నుంచి అమల్లోకి విశాఖ డివిజన్ కేంద్రంగా నూతన రైల్వే జోన్. 2014 విభజన చట్టం హామీల్లో మరో ప్రధాన వాగ్దానం అమలుపై ప్రజల్లో హర్షాతిరేకాలు. ఈ తరహా రవాణా వ్యవస్థలతో పాటు.. కేంద్రం ఇబ్బడిముబ్బడిగా రాష్ట్ర ప్రగతికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని, అప్పుడే ప్రధాని మోదీ చిరకాల స్వప్నమైన వికసిత్ భారత్ లో ఏపీ కీలక భూమిక పోషించగలుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

**కొత్త జోన్ తో ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లకు అనుసంధానిస్తూ ధృఢమైన రైల్వే కారిడార్**

కొత్త జోన్ తో పాటు.. ప్రత్యేక వందే భారత్, అమృత్ భారత్ రైళ్ల కేటాయింపుతో రాష్ట్ర రైల్వే వ్యవస్థ మునుపెన్నడూ లేని విధంగా బలోపేతం అవనుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలతో పాటు.. పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం కానుంది. రాష్ట్రంలోని ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లను అనుసంధానిస్తూ ధృఢమైన, విశాలమైన సరికొత్త రైల్వే కారిడార్ ఏర్పడనుంది.చౌకైన, సౌకర్యవంతమైన, మెరుగైన రైల్వే ప్రయాణ సౌకర్యంతో పాటు భారీ సరుకు రవాణా వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి రానుంది. కొత్త జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణతో పాటు.. 1039 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# కేరళంలో కాంగ్రెస్ ఘనవిజయం భవిష్యత్తు విజయాలకు నాంది





**విజేత,భీమవరం ;** కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించి కేరళం రాష్ట్రంలో గెలవడం అభినందనీయ మని ఈ పార్టీ జిల్లా అధ్యక్షులు అంకెం సీతారామ్ తెలిపారు.ఎన్నికల ఫలితాలను పురస్కరించుకొని భీమవరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కేకు కోసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలన అందించిందన్నారు. అదేవిధంగా కేరళం రాష్ట్రంలో కూడా ఆ పరిపాలన ప్రజలకు అందించి వారి మనసులను దోచుకుంటా మన్నారు.రానున్న రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని జోస్యం చెప్పారు.కోట్లాదిమంది యువతకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆదర్శం అన్నారు. దేశా నికి ఏం కావాలో తమ పార్టీ అన్ని అందించిందని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి తమ పార్టీ పేద ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఒక్కొక్క టిగా తొలగిస్తూ వారి విమర్శలను మూటగట్టుకుంటుందన్నారు.కచ్చితంగా బిజెపి మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకు రాలు సోదాదాసి.సెల్వియా కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బోనం రవి కుమార్ కర్షక కార్మిక కాంగ్రెస్ జిల్లా చైర్మన్ గంజాల. సుబ్రహ్మణ్యం భీమవరం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దాల సాయికుమార్ భీమవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయినం పూడి వెంకట రామరాజు పాకెర్ల రమేష్ బాబునల్లిమిల్లి అబ్రహం షేక్ పజురుద్దీన్ ఎండి పాషా బల్ల నాయుడు దూలం సూర్యనారాయణ రాపాక రమేష్ దాసరి సామ్యూల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మోడీ నాయకత్వం దేశానికి శ్రీరామరక్ష







**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** మోడీ నాయకత్వమే దేశానికి రక్ష అని, దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పశ్చిమబెంగాల్ తో పాటు మూడు రాష్ట్రాల్లో విజయ్ కేతనశీ ఎగరవేయటం శుభ పరిణామం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్ వద్ద సోమవారం రాత్రి విజయోత్సవాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం ప్రగతి పథంలో సాగుతోంది అన్నారు. ఆయన నాయకత్వంలో అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్, పాండిచ్చేరి అస్సాం రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించడం ముదావ హమన్నారు. అరాచక పాలన అంతమొందించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నేత నరేంద్ర మోడీ అని ప్రజలు విశ్వసించారనీ చెప్పారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ 15 ఏళ్ల పాటు తీవ్రస్థాయిలో అరాచక పాలన సాగించిన మమతా బెనర్జీ పరిపాలన కు చరమగీతం పాడి, నీతివంత మైన పరిపాలన అందిస్తుందనే విశ్వాసంతో నరేంద్ర మోడీ నాయకత్వం లో ని భారతీయ జనతా పార్టీ కి పట్టం కట్టార న్నారు. అస్సాం పాండిచ్చేరి లోనూ విజయకేతనం ఎగురవేయటం హర్షణీయ మన్నారు. యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండలు మాట్లాడుతూ మమతా బెనర్జీ అరాచక పరిపాలనకు చరమ గీతం పాడి భారతీయ జనతా పార్టీని ఘనవిజయం చేకూర్చటం శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి నిజమైన నివాళి అన్నారు. బిజెపి నరసాపురం పార్లమెంట రీ మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ తో పాటు దేశ ప్రజలంతా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటు న్నారన్నారు. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ అరాచక పాలన కు ముగింపు పలికి అసోం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో బిజెపికి ఘన విజయం చేకూర్చడం దీనికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, అడపా రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, కంచుమర్తి నాగేశ్వ రరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, యువ మోర్చా పట్టణ అధ్యక్షు లు కంచర్ల రాజా, జిల్లా అధ్యక్షులు పచ్చ గోపాలకృష్ణ, పట్టణ కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ,సన్నిధి లక్ష్మీ దుర్గ, కర్రీ విజయ్ కుమారి, మహిళా మోర్చా జిల్లా మాజీప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, అచ్యుత దుర్గాప్రసాద్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ లో బీజేపీ చారిత్రాత్మక విజయం

భీమవరంలో విజయోత్సవ బైక్ ర్యాలీ....

ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే

అంజిబాబు, కూటమి నాయకులు....





**విజేత,భీమవరం ;** రిత్రాత్మక విజయంతోపాటు అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఎన్డీయే సుస్థిర పాలనకు ప్రజలు పట్టం కట్టడంపై కార్యకర్తల్లో నూతనోత్సా హం నెలకొంది.ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నేతృత్వంలో మంగళవారం భీమవరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభ మైన ఈ బైక్ ర్యాలీ ఓవర్ బ్రిడ్జ్, ప్రకాశం చౌక్ మీదుగా జువ్వలపాలెం రోడ్డులోని అడ్డ వంతెన వరకు ఉత్సాహంగా సాగింది.ప్రకాశం చౌక్ వద్ద కార్యకర్తలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబ రాలు జరుపుకున్నారు.కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు డాన్స్ చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు.కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో అరాచక పాలనపై బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో భవిష్యత్తులో బెంగాల్ అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ విజయానికి కారకులైన నేతలకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనకు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు పలకటం ఈ విజయాలకు నిదర్శనమన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# మహిళల ఆలోచన విధానం మారాలి



శ్రీనిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ మండే ధర్మేంద్ర



**విజేత,అమరావతి :** మహిళల ఆలోచన విధానం మారాలని,ప్లాస్టిక్ నివారణకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి మరవలేనిదని పల్నాడు,గుంటూరు, బాపట్ల కృష్ణా జిల్లాల శ్రీనిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ మండే ధర్మేంద్ర అన్నారు.మండల కేంద్రమైన అమరావతిలో ల్యాంప్ ,జన చైతన్య సమితి (జె సి ఎస్)స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జ్యూట్ తో పలు రకాల వస్తువుల తయారీపై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మేంద్ర మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ల్యాంప్,జె సి ఎస్ స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన శిక్షణను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలననే లక్ష్యంతో చేయూత నందిస్తుందన్నారు. గుంటూరు జిల్లా శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ మహిళలు శిక్షణ పొంది ఖాళీగా ఉండకుండా ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా నేర్చుకున్న జ్యూట్ బ్యాగుల ద్వారా లబ్ధి పొందాలన్నారు. ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు జూట్ పై ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,ల్యాంపు సంస్థ ప్రతినిధులు తురక మంగయ్య,కొండపల్లి వెంకటేశ్వరరావు,షేక్ బాజీ, జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరు సాంబశివరావు,షేక్ సుభాని,బెజ్జం నాగేశ్వరరావు, శిక్షకురాలు జుబేదా ఖాతున్, తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

## ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభానికి హైకోర్టు జడ్జీలకు ఆహ్వానం



**విజేత,ప్రత్తిపాడు ప్రతినిధి :** ప్రత్తిపాడులో నూతనంగా నిర్మితమైన అడిషనల్ కోర్టు ప్రారంభోత్సవాన్ని ఈనెల 10న నిర్వహించనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులను ఆహ్వానించేందుకు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కార్యవర్గం మంగళవారం అమరావతిలోని హైకోర్టుకు వెళ్లింది.ఈ సందర్భంగా న్యాయమూర్తులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి బొంగుఖూరి మధుబాబు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మంచికంటి శ్రీనివాస భారతి,లైబ్రరీ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,కార్యవర్గ సభ్యులు కూచిమంచి సూర్య ప్రకాశరావు,రాయి అచ్యుత రామారావు,అలాగే సీనియర్ న్యాయవాదులు కొల్లా వీర్రాజు,అనుసింగరాజు కుక్కుటేశ్వరరావు,పలివెల నాగేంద్రరాజు, కాపిశెట్టి శ్రీనివాసరావు తదితరులు హాజరై హైకోర్టు జడ్జీలను ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన బోనగిరి రాజేష్..



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు నేరెళ్ల మొగిలి (55) తాడిచెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.విషయం తెలుసుకున్న టీఆర్పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు మృత దేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీఆర్పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ డిమాండ్ చేశారు.

## ఓపెన్ఏఐ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుంది..' సత్య నాదెళ్లకు ఎలాన్ మస్క్ వార్నింగ్!




మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల 5 మోడల్‌ను ప్రారంభించారు. ఆయన స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో దాని గురించి సమాచారం ఇచ్చారు. ఎలోన్ మస్క్ తన పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని అంటూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల 5 ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిని ఆయన ఇప్పటివరకు అత్యంత శక్తివంతమైన మోడల్‌గా అభివర్ణించారు. దీనిపై, టెక్ దిగ్గజం ఎలోన్ మస్క్ రాబోయే రోజుల్లో ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. ఇది అజూర్ క్లౌడ్‌పై శిక్షణ పొందిందని, ఇప్పుడు ఇది మైక్రోసాఫ్ట్ 365 కోపిలట్, మైక్రోసాఫ్ట్ కోపిలట్, గిట్‌హబ్ కోపిలట్, అజూర్ %ూ×% ఫౌండ్రీలకు శక్తినిస్తుందని ఆయన అన్నారు 5 మెరుగైన కోడింగ్ నైపుణ్యాలు, అధునాతన చాట్ ఫీచర్లను తీసుకువస్తుందని, ఇది వినియోగదారులు, డెవలపర్లు, సంస్థలకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్ట్ చేస్తూ, రెండున్నర సంవత్సరాల క్రితం బింగ్‌లో 4 ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ప్రయాణం అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. పురోగతి వేగం మరింత పెరుగుతోందని ఆయన అన్నారు. 5 ను మైక్రోసాఫ్ట్ పర్యావరణ వ్యవస్థలో విలీనం చేస్తారు. మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఇప్పుడు %ుూ%-5 ద్వారా శక్తినిచ్చే స్మార్ట్ మోడ్‌ను కలిగి ఉంటుంది. ఇది మెరుగైన సమాధానాలు, సృజనాత్మక అవుట్‌పుట్‌లను అందిస్తుంది. సందర్భాన్ని బట్టి స్పందిస్తుంది. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగదారులు సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానాలు, సుదీర్ఘ సంభాషణలలో స్థిరత్వం, ఇమెయిల్-పత్రాల విశ్లేషణను చేస్తుంది. డెవలపర్‌ల కోసం, గిట్‌హబ్ కోపైలట్, విజువల్ స్టూడియో కోడ్‌లోని దీర్ఘ, సంక్లిష్టమైన కోడింగ్ పనులను నిర్వహిస్తాయి. అజూర్ ఫౌండ్రీలోని కొత్త మోడల్ రౌటర్ పనితీరు, ఖర్చు ఆధారంగా ప్రశ్నను ఉత్తమ మోడల్‌కు సరిపోల్చుతుంది. కానీ ఈ ప్రకటన తర్వాత, సోషల్ మీడియా పై ఒక సంచలనం చెలరేగింది. నాదెళ్ల పోస్ట్ పై టెస్లా, స్పేస్ ఎక్స్ ఎలోన్ మస్క్, మైక్రోసాఫ్ట్ ను సజీవంగా తినబోతోందని వ్యాఖ్యానించారు. తో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం కంపెనీకి హాని కలిగించవచ్చని మస్క్ సూచించాడు. అయితే, కొంతమంది నెటిజన్లు 2030 వరకు మోడళ్లను ఉపయోగించే, విక్రయించే హక్కులు మైక్రోసాఫ్ట్ కు ఉన్నాయని ఎత్తి చూపారు. ఎలన్ మస్క్‌కు సత్య నాదెళ్ల బదులిస్తూ, ప్రజలు 50 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు, అదే సరదా! ప్రతిరోజూ మనం కొత్తది నేర్చుకుంటాము, ఆవిష్కరణలు చేస్తాము, భాగస్వామ్యాలు చేసుకుంటాము. ఆయన అజూర్ లో గ్రోక్ 4 కోసం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గ్రోక్ 5 కోసం వేచి ఉండమని అన్నారు. నాదెళ్ల సానుకూలతను ప్రజలు ప్రశంసించారు, కొందరు ఆయన దౌత్య శైలిని భారత సంతతికి చెందిన ల ప్రత్యేకతగా అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మక, ఆర్థిక బలాన్ని కూడా ప్రశంసించారు. చాలా మంది మస్క్ వ్యాఖ్యను అకాలమైనదిగా భావించారు. ప్రస్తుతం, మైక్రోసాఫ్ట్ లో తన పట్టును బలోపేతం చేసుకుంటోంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు బిగ్ షాక్..! ఇకపై వారికి నో గ్రాట్యుటీ! పూర్తి వివరాలు ఇవే..



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల గ్రాట్యుటీ నిబంధనలపై %ఇశ్రీూాఔ% స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 26, 2023 నాటి మెమోరాండం ప్రకారం, పదవీ విరమణ తర్వాత తిరిగి ఉద్యోగంలో చేరిన వారికి ఇది ఒకసారి మాత్రమే పొందే ప్రయోజనం. ఒకసారి గ్రాట్యుటీ పొందితే, రెండోసారి చెల్లించరు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకింత ఆందోళనకు గురించే విషయాలు బయటికి వచ్చాయి. పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ (%ఇశ్రీూాఔ%) గ్రాట్యుటీ నియమాలను స్పష్టం చేసింది. డిసెంబర్ 26, 2025న జారీ చేసిన ఇటీవలి ఆఫీస్ మెమోరాండంలో ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులు, వారు ఎప్పుడు పెన్షన్ లేకుండా మిగిలిపోతారో ప్రభుత్వం స్పష్టం చేసింది. పదవీ విరమణ తర్వాత తిరిగి ఉద్యోగంలో చేరినా లేదా సైన్యం నుండి పదవీ విరమణ చేసిన తర్వాత పౌర సేవలో చేరిన వారికి ఈ నిర?యం చాలా సందరోచితంగా ఉంటుంది. %ఇశ్రీూాఔ% ప్రకారం.. %చీూా% కింద కవర్ చేయబడిన ఉద్యోగుల గ్రాట్యుటీని ఇప్పుడు వన్-టైమ్ టెర్మినల్ బెనిఫిట్‌గా పరిగణిస్తారు. అంటే పదవీ విరమణ తర్వాత ఒకేసారి పొందే బెనిఫిట్. సరళంగా చెప్పాలంటే గ్రాట్యుటీ అంటే ఉద్యోగి పదవీ విరమణ తర్వాత వారి సేవకు బదులుగా చెల్లించే మొత్తం. ఒక ఉద్యోగి పదవీ విరమణ తర్వాత తప్పనిసరి పదవీ విరమణ తర్వాత లేదా మరేదైనా కారణం వల్ల ఉద్యోగం నుండి నిష్క్రమించినప్పుడు ఇప్పటికే గ్రాట్యుటీని పొందినట్లయితే, తిరిగి ఉద్యోగంలో చేరిన తర్వాత వారికి రెండవ గ్రాట్యుటీ చెల్లించరు. తమ మొదటి ఉద్యోగం పూర్తి చేసుకున్న తర్వాత ప్రభుత్వ శాఖలో తిరిగి చేరే వారికి ఈ నియమం కొంచెం క్లిష్టంగా ఉంటుంది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తమ మునుపటి సైనిక లేదా పౌర సేవలో గ్రాట్యుటీని పొందినట్లయితే, వారు తిరిగి ఉద్యోగంలో చేరినప్పుడు మళ్ళీ గ్రాట్యుటీని పొందలేరు. సైన్యం నుండి పదవీ విరమణ చేసిన తర్వాత చాలా మంది సైనికులు పౌర సేవలలో చేరడం తరచుగా గమనించవచ్చు. ఇప్పటివరకు దీని గురించి గందరగోళం ఉండేది, దీనిని ప్రభుత్వం ఈ మెమోరాండం ద్వారా పరిష్కరించింది. అయితే ప్రభుత్వం కొన్ని ప్రత్యేక సందరాలేలో మినహాయింపులు కూడా మంజూరు చేసింది. ఒక ఉద్యోగి గతంలో ప్రభుత్వ రంగ సంస్థ లేదా స్వయంప్రతిపత్తి సంస్థలో పనిచేసి, ఆ సంస్థ నుండి గ్రాట్యుటీ పొందిన తర్వాత, తగిన ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ సేవలో చేరితే, నియమాలు కొద్దిగా భిన్నంగా ఉంటాయి. అటువంటి ఉద్యోగి తమ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి ప్రత్యేక గ్రాట్యుటీని పొందవచ్చు. కానీ ఇక్కడ ఒక చిక్కు ఉంది. రెండు ప్రదేశాల నుండి కలిపి గ్రాట్యుటీ కేంద్ర ప్రభుత్వానికి పూర్తి సమయం సేవ చేస్తే ఒక ఉద్యోగి పొందే మొత్తానికి సమానంగా ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీని అర్థం మీరు రెండు ప్రదేశాల నుండి ప్రయోజనాలను పొందవచ్చు, కానీ గరిష్ట పరిమితి ఉంది.

## బంగారంపై సీన్ రివర్స్.. మారిన ప్రజల మూడ్..

# దానికి బదులు ఏం కొంటున్నారంటే..?




బంగారం రేట్లు 2025లో కొనుగోలుదారులకు చుక్కలు చూపించాయి. చరిత్రలో ఎన్నడూ పెరగనంతగా రికార్డ్ స్థాయిలో పెరిగాయి. దీంతో ప్రజల మైండ్ సెట్ కూడా మారింది. బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడం మానేసి వేరే మార్గంలో గోల్డ్ కొనుగోలు చేస్తున్నారు. ఆ వివరాలు..

బంగారం రేట్లు పెరగడంతో కొనుగోలు విషయంలో ప్రజల అభిప్రాయం మారుతుందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. బంగారంపై రికార్డ్ స్థాయిలో 40 శాతం పెట్టుబడులు పెరిగాయని, 2025 మొదటి తొమ్మిది నెలల్లో ఇండియాలో మొత్తం బంగారం డిమాండ్ 14 శాతం తగ్గిందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

**1 / 5**

ఇప్పటివరకు ఈ ఏడాదిలో గోల్డ్ రేట్లు 67 శాతం పెరిగాయి. డిసెంబర్ 26న ఔన్సుకు రికార్డు స్థాయిలో 4,59.7 డాలర్లకు చేరుకుంది. ఇక భారదేశంలో గోల్డ్ రేట్లు 77 శాతం పెరగ్గా.. నిఫ్టీ ఇండెక్స్ 9.7 శాతం లాభాన్ని అధిగమించింది. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి 5 శాతం తగ్గడం ఇందుకు తోహదపడిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

**2 / 5**

బంగారు ఆభరణాలకు బదులు గోల్డ్ కాయిన్స్, కడ్డీలను ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. ఆభరణాలకు డిమాండ్ తగ్గగా.. బంగారంలో పెట్టుబడి పెరిగింది. చిన్న నాణేలు, కడ్డీల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అలాగే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో గోల్డ్‌పై పెట్టుబడులు పెరుగుతున్నాయి.

**3 / 5**

ఇండియాలో పండుగలు, పెళ్లిళ్ల సమయంలో తప్పనిసరిగా గోల్డ్ కొనుగోలు చేస్తూ ఉంటారు. ఇక పండుగల సమయంలో బంగారం కొనడాన్ని శుభప్రదంగా భారతీయులు నమ్ముతారు. అయితే 2025లో బంగారం ధరలు భారీ ర్యాలీ కారణంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేవారు తగ్గిపోయారు. అసలే ధరలు పెరగడంతో పాటు మేకింగ్ ఛార్జీలు అధికం అవ్వడం వల్ల బంగారం సేల్స్ తగ్గిపోతున్నాయి.

**4 / 5**

బంగారం ధరలు 2025లో రికార్డు స్థాయిలో పెరిగాయి. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో గోల్డ్ రేట్లు ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు, ట్రంప్ సుంకాలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పతనం వంటి కారణాల వల్ల పసిడి ధరలు పెరుగుతున్నాయి. దీంతో బంగారం కొనుగోలు చేసేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీంతో బంగారం సేల్స్ భారీగా తగ్గిపోయాయి.

## ట్రైన్ టికెట్ బుక్ చేసుకునేవారికి శుభవార్త..

# ఏకంగా 6 శాతం తగ్గింపు.. రైల్వేశాఖ బంపర్ ఆఫర్



రైలు టికెట్లు బుక్ చేసుకునేవారికి భారతీయ రైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. టికెట్ల బుకింగ్‌పై 6 శాతం రాయితీ ప్రకటించింది. ఇందుకోసం రైల్ వన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ యాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకుంటే ఆఫర్ వర్తిస్తుంది. ప్రయాణికులకు రైల్వేశాఖ అదిరిపోయే శుభవార్త అందించింది. రైల్వే టికెట్ల బుకింగ్‌పై ఏకంగా 6 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అన్ రిజర్వ్‌డ్ జనరల్ టికెట్లపై ఈ ఆఫర్ వర్తించనుంది. ప్రయాణికులు ఆన్లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునేందుకు రైల్ వన్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు బుక్ చేసుకుంటే 3 శాతం డిస్కౌంట్ లభించనుంది. అలాగే ఈ యాప్‌లో ఆర్ వ్యాలెట్ ద్వారా చెల్లింపులు చేస్తే మరో 3 శాతం రాయితీ లభించనుంది. ఇలా టికెట్లపై మొత్తం 6 శాతం డిస్కౌంట్ రానుంది. వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ నుంచి జులై 14వ తేదీ వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉండనుంది.

**డిసెంబర్ 30న లేఖ**

రైల్ వన్ యాప్ ద్వారా అన్ రిజర్వ్‌డ్ టికెట్ల బుకింగ్‌పై ఏ మోడ్‌లో పేమెంట్ చేసినా ఈ ఆఫర్ వర్తిస్తుందని రైల్వేశాఖ స్పష్టం చేసింది. ఈ ఆఫర్ యూజర్లకు అందుబాటులోకి తెచ్చేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సెంటర్ ఫర్ రైల్వే ఇనార్మేషన్ సిస్టమ్స్ (%జ=×ూ%)కు రైల్వేశాఖ డిసెంబర్ 30న లేఖ రాసింది. ఆర్ వ్యాలెట్ వినియోగదారులకు మాత్రమే కాకుండా యూపీఐ, క్రెడిట్ లేదా డెబిట్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చేసే చెల్లింపులకు ఈ డిస్కౌంట్ లభించనుంది. దీంతో జనవరి 14 నుంచి ఆర్ వ్యాలెట్ ద్వారా పేమెంట్ చేసేవారికి 6 శాతం డిస్కౌంట్ వస్తుందన్నమాట.

**రైల్ వన్ యాప్ అంటే..**

మొన్నటివరకు వివిధ రైల్వే సేవలకు వివిధ ఫ్లాట్‌ఫామ్స్ అందుబాటులో ఉండేవి. టికెట్లు బుక్ చేసుకోవాలంటే ఐఆర్‌సీటీసీ, రైళ్ల లైవ్ ట్రాకింగ్ తెలుసుకోవడానికి %చీజుూ%, ఇక ఫిర్యాదుల కోసం రైల్ మసద్ యాప్ ఉపయోగించాల్సి వచ్చేది. ఇక రైల్లో ఆహారం కోసం ఫుడ్‌ఆన్ ట్రాక్ యాప్ అందుబాటులో ఉండేది. కానీ అన్నీ సేవలు ఒకేచోట అందించాలనే లక్ష్యంతో రైల్వే శాఖ రైల్ వన్ పేరుతో కొత్త యాప్ 2025లో లాంచ్ చేసింది. ఈ యాప్‌ను అందరూ ఉపయోగించేలా చేసేందుకు అనేక ఆఫర్లు ప్రకటిస్తోంది.

## మీ పాన్ కార్డ్ జాగ్రత్త.. లేదంటే ఎవరో తీసుకున్న లోన్ మీరు కట్టాల్సి వస్తుంది! కొత్త రకం మోసం..




ఇండియాలో పాన్ కార్డ్ ఆర్థిక గుర్తింపునకు కీలకం. మోసగాళ్లు మీ పాన్ వివరాలను దుర్వినియోగం చేసి రుణాలు తీసుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ పడిపోవడం దీనికి సంకేతం. ఇలాంటి మోసాలను నివారించడానికి, మీ ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి పాన్- ఆధార్ లింకింగ్ తప్పనిసరి. ఇండియాలో పాన్ కార్డ్ కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదు, మొత్తం ఆర్థిక గుర్తింపుకు కీలకం. బ్యాంకు రుణాలు, క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, గ ృహ రుణాలు లేదా డిజిటల్ క్రెడిట్ ఇలా దాదాపు ప్రతి ఆర్థిక లావాదేవీ మీ పాన్ కార్డ్‌తో లింక్ అయి ఉంటుంది. ఈ వ్యవస్థ రుణం పొందడాన్ని సులభతరం చేసినప్పటికీ, అంతే జాగ్రత్తగా వాడాలి. లేదంటే ఇబ్బందులు తప్పవు. మీ పాన్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తే మీకు తెలియకుండానే మీ పేరుతో రుణాలు తీసుకోవచ్చు. రికవరీ ఏజెంట్లు కాల్ చేస్తున్నా, మీ సిబిల్ స్కోర్ పడిపోయినా.. మీ పాన్‌తో ఎవరో లోన్ తీసుకున్నారని అనుకోవచ్చు. ఇలాంటి మోసాల నుంచి మీ పాన్ కార్డును, మిమ్మల్ని రక్షించుకోవాలనుకుంటే.. మీ పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదు. ఇది గుర్తింపు దొంగతనాన్ని నివారించడానికి, మీ క్రెడిట్ స్కోర్‌కు దీరకాలిక నష్టాన్ని నివారించడానికి, మోసాన్ని ముందుగానే గుర్తించడానికి మీకు సహాయపడుతుంది. మీ తో లింక్ చేయబడిన రుణాన్ని ధ ృవీకరించడానికి క్రెడిట్ రిపోర్ట్ ఉపయోగపడుతుంది. దేశంలోని ప్రతి బ్యాంకు, నియంత్రిత డిజిటల్ రుణదాత క్రెడిట్ బ్యూరోలకు రుణ సమాచారాన్ని అందిస్తారు. మీ పేరు మీద ఉన్న ఏవైనా రుణాలు మీ నివేదికలో కనిపిస్తాయి. మీరు %ంతీఞఅంఖఅఱశీఅ జ×దీ×ూ, జుఞజూవతీఞుఅ ×అఎఞు, జునబఱఅఞుఞ ×అఎఞు% లేదా %జ=×ఖీ% హై మార్క్ అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించడం ద్వారా మీ క్రెడిట్ నివేదికను యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ %ూూచీ% నంబర్, కొన్ని ప్రాథమిక సమాచారాన్ని అందించాలి. ప్రతి బ్యూరో కనీసం సంవత్సరానికి ఒకసారి ఉచిత నివేదికను అందిస్తుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

పైన పేర్కొన్న ఆందోళనకరమైన అంశాలు ఏవీ మీ పాన్‌కు సంబంధం లేకపోతే అది మంచి విషయం. అయితే మీ పాన్ కార్డును రక్షించుకోవడం గుర్తుంచుకోవడం కూడా ముఖ్యం. తెలియని వెబ్‌సైట్‌లు లేదా ఏజెంట్లతో మీ పాన్ వివరాలను పంచుకోవడం మానుకోండి. అవసరమైతే మీ పాన్ కాపీని వాటర్‌మార్క్ చేయండి. సంవత్సరానికి కనీసం రెండుసార్లు మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయండి. కొంచెం అప్రమత్తంగా ఉండటం వల్ల గణనీయమైన ఆర్థిక నష్టాల నుండి మిమ్మల్ని కాపాడుకోవచ్చు.

## ఎలక్ట్రిక్ 3-వీలర్ కొనుగోలుదారుకు షాకింగ్ న్యూస్..! కేంద్రం నిర?యంతో ఇకపై..




ప్రధానమంత్రి ఈ-డ్రైవ్ పథకం కింద లక్ష్యాన్ని సాధించింది. దీంతో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు సబ్సిడీలను ఉపసంహరించుకోవాలని కేంద్రం నిర?యించిన్నట్టుగా తెలిసింది. ఇదే విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. త్రీ-వీలర్ విభాగంలో విద్యుత్ వ్యాప్తి అంచనా ప్రకారం 32శాతానికి పెరిగింది, ఈ పథకాన్ని రూపొందించినప్పుడు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న స్థాయి కంటే ఇది ఎక్కువగానే రీచ్ అయింది. ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత, జాతీయ స్థాయిలో ప్రత్యక్ష మద్దతు ఇకపై అవసరం లేదని కేంద్రం భావిస్తున్నట్టుగా సమాచారం. బదులుగా రాష్ట్ర ప్రభుత్వాలు ముందంజలో ఉండాలని కోరుకుంటుంది. కాలుష్య స్థాయిలను తగ్గించడానికి, ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా అనేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే సెంట్రల్ సర్కార్ ప్రతిష్టత్మకంగా చేపట్టిన డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల లక్ష్యాన్ని చేరుకుంది. ఈ పథకం లక్ష్యం దాదాపు 2.9 లక్షల 5 కేటగిరీ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు అమ్మకాలు సాధించబడింది. దీంతో డ్రైవ్ పథకం కింద విద్యుత్ త్రిచక్ర వాహనాలకు సబ్సిడీలను తొలగించింది. అవును,.. ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకున్న క్రమంలో ఈ నిర?యం తీసుకున్నట్టుగా తెలిసింది. కేంద్ర ప్రభుత్వ నిర?యంతో ఇకపై త్రిచక్ర వాహనాల కొనుగోలుపై ప్రజలు ఎటువంటి సబ్సిడీ లభించదు. ఈ నిర?యం వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్ వాటా 32శాతానికి పెరిగింది. ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను త్రీ-వీలర్ మార్కెట్‌లో 20-30శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం ఇప్పుడు సాధించినట్టుగా ఒక అధికారి పేర్కొన్నారు. పరిశ్రమ కూడా ఈ నిర?యంతో ఏకీభవిస్తోందని చెప్పారు. 5 కేటగిరీ కోసం 2.88 లక్షల వాహనాల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని కూడా సాధించారు. 2025లో 7.5 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. వీటిలో 60శాతం %జుఎ%లు ఉన్నాయి. ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలలో (%వ-2ఔ%) ప్రవేశం 7.5శాతం మాత్రమే. లక్ష్యం 25 లక్షల యూనిట్లు, కానీ ఇప్పటి వరకు 18.3 లక్షల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ సంఖ్య 23 లక్షలకు చేరుకుంటుందని అంచనా. అందువల్ల ద్విచక్ర వాహనాలకు సబ్సిడీ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో కూడా కొనసాగే అవకాశం ఉంది. కొత్త సంవత్సరం ప్రారంభంలో కొత్త నిర?యం తీసుకోబడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తోంది. అనేక రాష్ట్రాలు తమ సొంత పథకాలు, ప్రోత్సాహకాలను ప్రవేశపెడుతున్నాయి. వచ్చే నెలలో కొత్త ప్యాకేజీ ప్రకటించబడవచ్చునని తెలుస్తోంది. ఇతర రాష్ట్రాలు కూడా రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గింపులు, ఇతర ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఇకపోతే, నాలుగు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చాలా తక్కువగా ఉందని, కాబట్టి అక్కడ కూడా రాష్ట్ర స్థాయి మద్దతు అవసరం అంటున్నారు. డ్రైవ్ పథకం 14,000 ఎలక్ట్రిక్ బస్సులు, 5,643 ట్రక్కులకు మద్దతు ఇస్తుంది. అయితే, వాహనాలు ఇంకా టెస్ట్ ట్రయల్ దశలో ఉన్నందున వీటికి డిమాండ్ అంతగా లేదని అంటున్నారు. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అతిపెద్ద సవాలు అని, ప్రైవేట్ సర్వీస్ ప్రొవైడర్లు ముందుకు రావాలని పరిశ్రమ నిపుణులు అంటున్నారు.

## ఆధార్ కార్డ్‌లో పేరు మార్చడం ఇప్పుడంతా ఈజీ కాదు! రూల్స్ మారిపోయాయి.. నేమ్ అప్డేట్ చేయాలంటే?



ఆధార్ కార్డు పేరు మార్పు నిబంధనలను కఠినతరం చేసింది. పూర్తి పేరు లేదా ఇంటిపేరు మార్పునకు కేవలం అఫిడవిట్ కాకుండా, గెజిట్ నోటిఫికేషన్ తప్పనిసరి. చిన్న స్పెల్లింగ్ తప్పులకు అవసరం లేదు. మోసాలను నిరోధించడానికి ఈ నూతన నియమాలు అమలులోకి వచ్చాయి. ఆధార్ కార్డ్‌లో పేరు, అడ్రస్ లేదా ఏదైనా అప్డేట్ చేయాలంటే.. చాలా మంది అదెంత సేపు చిటికెలో అయిపోతుందని అనుకుంటారు. అనేక ఆధార్ కార్డుల్లో తప్పులు దొర్లడంతో ప్రభుత్వం చాలా సులువుగా కార్డ్‌ను అప్డేట్ చేసేందుకు అనేక అవకాశాలు ఇచ్చింది. కానీ ఇకపై ఆధార్ కార్డులో పేరు మార్చుకోవడం అంత ఈజీ కాదు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ రూల్స్‌ను కఠినతరం చేసింది. ఇప్పుడు పేరు మార్పుకు కేవలం అఫిడవిట్ సరిపోదు. దీని కోసం మీరు గెజిట్ నోటిఫికేషన్, సుదీర్ఘ ప్రక్రియ అవసరం అవుతుంది. గతంలో స్థానిక కౌన్సిలర్ నుండి ఒక లేఖ లేదా నోటరీ చేయబడిన సాధారణ అఫిడవిట్ సరిపోయేది, ఇప్పుడు మీరు మీ పేరులో మార్పులు చేస్తుంటే (మీ పూర్తి పేరును మార్చడం లేదా ఇంటిపేరును జోడించడం/తొలగించడం వంటివి), %ఖ×ణూ×%కి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అవసరం కావచ్చు. గుర్తింపు మోసాన్ని నిరోధించడానికి, పత్రాల ప్రామాణికతను నిర్ధారించడానికి ఈ కఠినమైన నియమాలు రూపొందించారు. అయితే మీ పేరులో స్వల్ప స్పెల్లింగ్ దిద్దుబాటు మాత్రమే ఉంటే, మీకు గెజిట్ అవసరం ఉండకపోవచ్చు. మీరు మీ పేరును పూర్తిగా మారుస్తుంటే, లేదా వివాహం తర్వాత మీ ఇంటిపేరును మారుస్తుంటే, మీ వద్ద ఎటువంటి ద ృఢమైన రుజువు లేకపోతే, గెజిట్ నోటిఫికేషన్ అవసరం. ఈ ప్రక్రియలో మీరు మొదట ఒక అఫిడవిట్ సిద్ధం చేయాలి. తరువాత, మీరు మీ పేరు మార్పును రెండు వార్తాపత్రికలలో (ఒకటి ఆంగ్లంలో, మరొకటి స్థానిక భాషలో) ప్రకటించాలి. చివరగా ఈ అన్ని పత్రాలు, ఫొటోలు, దరఖాస్తును భారత ప్రభుత్వ ప్రచురణ విభాగానికి పంపాలి. మీ కొత్త పేరు అధికారిక గెజిట్‌లో ప్రచురించబడిన తర్వాత అది చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుంది. కొన్నిసార్లు గెజిట్ నోటిఫికేషన్ ఉన్నప్పటికీ సిస్టమ్ అప్డేట్‌ను అంగీకరించడంలో విఫలమవుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు నేరుగా UIDAI హెల్ప్‌లైన్ నంబర్ 1947 కు కాల్ చేయవచ్చు లేదా help@uidai.net.in కు ఇమెయిల్ చేయవచ్చు. గెజిట్ నోటిఫికేషన్ అనేది ఏ ప్రభుత్వ శాఖ కూడా విస్మరించలేని శక్తివంతమైన ఆయుధం

## పనీర్ వర్సెస్ గుడ్లు.. బ్రేక్ ఫాస్ట్‌లో ఏది బెస్ట్..?

## అసలు విషయం తెలిస్తే అవాక్కే..




బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు, పనీర్.. ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. రెండూ ప్రోటీన్ నిండిన ఆహారాలే. అయితే బరువు తగ్గడానికి, కండరాల పెరుగుదలకు, రోజంతా శక్తి కోసం ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలి..? గుడ్లను ఎందుకు పూర్తి ప్రోటీన్ అంటారు? పనీర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎలా మేలు చేస్తుంది..? మీరు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ చేయాలనుకుంటే చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ తక్షణ శక్తితో పాటు పోషకాలు, ముఖ్యంగా ఎక్కువ ప్రోటీన్ కావాలంటే గుడ్లు, పనీర్ మంచి ఎంపికలు. ప్రోటీన్ అధికంగా ఉండే ఈ రెండు ఆహారాలు పోషకమైనవిగా ఉండటంతో పాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇవి బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. కాబట్టి చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడతారు. కాబట్టి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మరింత మంచిదో ఇప్పుడు చూద్దాం.

**ఉడికించిన గుడ్లు: ఎందుకంత స్పెషల్?**

గుడ్లను పూర్తి ప్రోటీన్ ఆహారం అంటారు. అంటే ఇందులో మన కండరాలు పెరగడానికి కావాల్సిన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఉదయం కనీసం రెండు గుడ్లు తింటే మీ మెదడు చురుకుగా పనిచేస్తుంది. జీవక్రియ, శక్తి స్థాయిలు మెరుగవుతాయి. గుడ్లలోని కొవ్వులు కంటికి కూడా చాలా మంచివి. ఒక పెద్ద గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ దొరుకుతుంది. ప్రత్యేకంగా గుడ్డులోని తెల్లసొన తక్కువ కేలరీలతో స్వచ్ఛమైన ప్రోటీన్‌ను అందిస్తుంది. గుడ్లను ఉడికించి, ఆమ్లెట్‌గా లేదా అల్పాహారంగా చాలా విధాలుగా తినవచ్చు.

**పనీర్ ఎందుకు బెటర్..?**

పనీర్ అనేది అత్యుత్తమ నాణ్యత గల ప్రోటీన్ యొక్క పవర్‌హౌస్. కండరాల పెరుగుదలకు, రోజంతా స్థిరమైన శక్తికి ఇది చాలా అవసరం. పనీర్ నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందుకే తిన్న తర్వాత చాలాసేపు ఆకలి వేయదు. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది పాలతో తయారు చేస్తారు కాబట్టి పనీర్‌లో కాల్షియం, పాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఎముకలు, దంతాలను గట్టిగా ఉంచుతాయి. పనీర్ ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా స్థిరమైన శక్తిని ఇస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారు ఉదయం తినడానికి ఇది సరైన ఆహారం.

**ఏది బెస్ట్..?**

గుడ్లు పనీర్ రెండూ దాదాపు ఒకే రకమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. కాబట్టి ఒకదాని కంటే మరొకటి గొప్పదని చెప్పలేం. ఆరోగ్య నిపుణుల సలహా ఏంటంటే.. మీ ఆహారంలో అభిరుచి, పోషకాల వైవిధ్యాన్ని కొనసాగించడానికి.. ఒక రోజు ఉడికించిన గుడ్లు తింటే.. మరుసటి రోజు ఒక కప్పు పనీర్ తినండి. రెండింటి ప్రయోజనాలు పొందండి..

## స్వీట్ పొటాటో తింటే ఆరోగ్యానికి ఇన్ని లాభాలా..!

## మరీ.. షుగర్ ఉన్నవాళ్లు తినొచ్చా..?




చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. అయితే, షుగర్ ఉన్నవారు చిలగడ దుంప తింటే ఏమౌతుందో తెలుసా.. ? చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. చిలగడదుంప రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు, పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనిని తిన్న తర్వాత త్వరగా ఆకలిగా అనిపించదు. బరువును నియంత్రణలో ఉంచుతుంది. చిలగడదుంప నుండి గరిష్ట ప్రయోజనం పొందడానికి, దాని సరైన ఉపయోగం తెలుసుకోవడం కూడా ముఖ్యం. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..కొంతమంది చిలగడదుంపలను ఉడకబెట్టడం లేదా కాల్చి తింటారు. ఈ పండును పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తినవచ్చు. ఈ మృదువైన దుంప తినడానికి సులభం. విటమిన్ ఏ పుష్కలంగా లభించే ఈ చిలగడదుంపల్లో విటమిన్ 6, మెగ్నీషియం, విటమిన్ సీతోపాటు, అధిక ఫైబర్, తక్కువ కొవ్వు , కేలరీలతో నిండి ఉంటుంది.

## వంటగదిలోని నూనె మరకలు, జిడ్డు పాత్రలను ఈ టిప్స్ తో క్షణాల్లో శుభ్రం చేసుకోండి..

## అద్దంలా మెరిసిపోతాయి



దీపావళి పండగ వచ్చేస్తోంది. దీపావళికి ఇంటి శుభ్రం చేయాలంటే ఒక పెద్ద యుద్ధమే చేయాలని భావిస్తారు. ముఖ్యంగా వంటగదిని శుభ్రం చేయడానికి చాలా సమయం పడుతుంది. ఎందుకంటే గోడల నుంచి వంట ఇంట్లో ఉండే పాత్రలు కూడా జిడ్డుగా ఉంటాయి. కనుక వీటిని శుభ్రం చేయడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఈ పనిని సులభతరం చేసే కొన్ని పద్ధతుల గురించి తెలుసుకుందాం.. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా నూనె జిడ్డు,మరకలను సులభంగా తొలగించవచ్చు. అలంకరణ నుంచి షాపింగ్, ఇంటిని శుభ్రపరచడం వరకూ దీపావళి పండగకు సన్నాహాలు కొన్ని రోజుల ముందు నుంచి మొదలు పెడతారు. ఎందుకంటే దీపావళి పండగకు ఇంటి మూల మూల శుభ్రం చేసుకోవాలని భావిస్తారు. అందుకనే దీపావళికి ముందు ఇంటిలో పాత వస్తువులన్నింటినీ తొలగిస్తారు. ఇంటి మూల మూలను శుభ్రం చేస్తారు. కిటికీలు, తలుపులు, పూజ గదిని, వంట గదిని శుభ్రం చేయడం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. అయితే వంటగదిని శుభ్రం చేయడం అంటే ఒక యుద్ధమే చేయాలి. ఎందుకంటే వంట గది గోడలు, జిగురుతో ఉంటాయి. ఇంక వంట గదిలో ఉండే పాత్రలు, సీసాలు కూడా జిడ్డుగా.. నూనె మరకలతో శుభ్రం చేయడం ఒక సవాలుగా ఉంటుంది. అయితే కొన్ని చిట్కాలతో ఈ పనులను త్వరగా పూర్తి చేయవచ్చు.

**బేకింగ్ సోడా:** వంట గదిలోని గోడలపై జిడ్డు మరకలు ఉంటే.. వాటిని ఎక్కువసేపు రుద్దడానికి బదులుగా, బేకింగ్ సోడా, నిమ్మరసం వేసి పేస్ట్‌గా తయారు చేసి అప్లై చేయండి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి శుభ్రం చేసుకోండి. ప్రత్యామ్నాయంగా.. డిష్ వాషింగ్ లిక్విడ్‌ను గోరువెచ్చని నీటితో కలిపి గోడలను శుభ్రం చేయవచ్చు.

**వెనిగర్:** జిడ్డుతో ఉండే వంటగది గోడలను శుభ్రం చేయడానికి వెనిగర్ నీటి మిశ్రమాన్ని సిద్ధం చేయండి. దీనిని స్ప్రే బాటిల్‌లో పోసి గోడలకు అప్లై చేయండి. కనీసం 20 నిమిషాలు ఇలాగే ఉంచి తర్వాత గోడలను స్క్రబ్బర్‌తో తుడవండి.

# కవన బైరాగి.. గోరటి వెంకన్న



అంబేద్కర్ వర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా

తెలుగునాట ఎందరో వాగ్గేయకారులున్నారు. మధ్యయుగాల నుంచి జీవన్ముక్తిని అన్వేషిస్తూ పాటలు పాడిన భక్త కవులున్నారు. ఒక్కొక్కరిది ఒక్కో శైలి, ఒక్కో చారిత్రక సందర్భం. ఆధునిక యుగంలో ప్రజల కోసం కైగట్టి పాడిన వారెందరో ప్రపంచ ప్రసిద్ధి చెందారు. అమెరికన్ ప్రజా వాగ్గేయకారుడు బాబ్‌డిలాన్‌తో పోల్చతగ్గ ఏకైక ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న. ప్రజల కష్టాల్ని, ఆనందాల్ని, హింసల్ని, దుఃఖాన్ని, కన్నీటిని, పీడల్ని కళ్లకు కట్టినట్టు అద్భుతంగా పట్టుకొని సమాజం ముందుంచుతారు. వివక్షను, అన్యాయాల్ని, ఆధిపత్యాన్ని, అణచివేతను, ధైర్యంగా గొంతెత్తి పాడి ప్రజల తరపున ఒక పొలికేకగా, ఆర్తగీతిగా మారిపోతాడు. గోరటి వెంకన్న పాట వినని తెలుగువాడు, పాటలు లేని వేదికలు లేవంటే అతిశయోక్తి కాదు. గోరటి వెంకన్న పాట వింటే%ూ% బతుకు మీద ఒక ఆశ జనిస్తుంది. మృత్యువుకు చేరువలో ఉన్న ఒక వృద్ధుడిలో జీవితేచ్ఛను రగిలిస్తుంది. ఒక రైతు హృదయం తూనీగలా ఉప్పొంగుతుంది. ఒక సగటు మనిషికి పాట ఒక ఆయుధంలా మారుతుంది. బాధాసర్పదష్టులకు గుండెనిబ్బరాన్ని ఇస్తుంది. సత్యాన్వేషకులకు ఒక కొత్త దారి కనబడుతుంది. పల్లెలు సంబురం చేసుకుంటాయి. పక్షులు వేలకు వేలు ఆకాశంలో ఎగిరినట్టు అతని పాట చిత్రభ్రమలకు గురిచేస్తుంది. జీవితాన్ని మరింత మధురఫలంగా మారుస్తుంది. గోరటి వెంకన్న పాట వింటే దుఃఖనదులు పొంగుకొస్తాయి. గల్లి చిన్నదెట్లయిందోనన్న ప్రశ్న మొదలవుతుంది. ప్రశ్నలు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొచ్చి వ్యవస్థను కుళ్లబొడుస్తాయి. పల్లెలు ఎందుకు కన్నీరు పెడుతున్నాయి? సమస్త వృత్తుల జీవన సౌందర్యం, పనిముట్లు ఎట్లా ఆగమైపోయినాయో! పాట తేటతెల్లంజేసి నిద్రాణంగా ఉన్న మెదళ్లను తట్టిలేపుతుంది. గ్లోబలైజేషన్ ఆక్టోపస్‌లా విస్తరించినాక పల్లెలు, పల్లెల జీవనం విధ్వంసానికి గురయ్యాయి. గోరటి వెంకన్న ఈ ధ్వంస రచనను చూసి దుఃఖించి, వేదనకు గురై 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించిన కుట్రల' అంటూ అద్భుతంగా రాసి ప్రజలను ఆలోచింపజేసి పాలకులకు సవాలు విసిరిండు.

వెంకన్న పాటలు ఎరిక్ క్లాప్టన్‌ను, ట్రేసీచాప్‌మన్‌ను, బాబ్ డిలాన్‌ను గుర్తుకుతెచ్చి పాలమూరు నేల నుంచి విశ్వగీతాన్ని విన్పిస్తున్నట్లుంటుంది. పాలమూరు దుఃఖాన్ని ప్రపంచ దుఃఖంగా మార్చి ప్రపంచంలో వేదన, దుఃఖం ఒక్కటేనంటూ విశ్వగీతికలు అల్లుతాడు. వీరి పాటలు వింటూ మనల్ని మనం మరిచిపోతాం, మనలో పాట అంతరాంతరాల్లో ప్రవహిస్తుంది. పాట సిరలు ధమనుల్లోకి చొరబడి నిన్ను ద్రవీభూతుణ్ని చేస్తుంది. జ్వరపీడితుణ్ని చేస్తుంది. మనలో ఇంకిపోయిన మనిషి జాడను పట్టుకొస్తుంది. మన జీవన లాలసను సున్నితంగా మీటుతుంది. వెంకన్న పాట నిస్సారమైన బతుకులకు ఆశను చిగుర్చి సారవంతం చేస్తుంది!

గోరటి వెంకన్న పాటలు వింటే సంచారులు, బైరాగులు, సిద్ధులు, నాథ్‌లు, జంగమ దేవరలు, అచల సాంప్రదాయులు, బౌద్ధ సాధకులు, శ్రమణులు, భక్తకవులు అందరూ స్మరణకొస్తారు. కబీరు, బుద్ధుడు, పోతులూరి వీరబ్రహ్మం, దున్న ఇద్దాసు లాంటి వైతాళికులు కళ్లముందు కదలాడుతారు. వారి వారసత్వమంతా పుణికిపుచ్చుకుని పాటను అపురూప దృశ్యకావ్యంగా, ఒక గొప్ప ప్రదర్శనగా, సాంప్రదాయ జీవన లక్షణంగా చూపి మనల్ని కరిగిస్తాడు, కలవరపెడతాడు, ముగ్ధుల్ని చేస్తాడు, మురిపిస్తాడు. జీవితంలోని అనేక పార్శ్వాల్ని తట్టుకుంటూపోతాడు. అగోరటి వెంకన్న పాటల జడివానలో తడిసిముగ్ధులైనవారు కోట్లల్లో. ఏ ప్రాంతం వారైనా వెంకన్న పాటని హత్తుకుంటారు. వెంకన్న పాటల నదిలో దూకి ఈదులాడుతారు. 'నిర్వికారి యొక్క చిరునవ్వు వెన్నెల' 'సెరువు ఊరి సెంద్రవంక' లాంటి ప్రాకృతిక సౌందర్యంలో పడి కొట్టుకుపోతాం. 'గాలి పెదవుల తాకి వెదురు గానాలు– నీలిమబ్బుల జూసి నెమలి నాట్యాలు వద్ది మద్దెల మీద వల్లంకి తాళాలు– ఆటపాటల దరువు కడలి తొలి గురువు' 'వల్లంకి తాళం' కవితలో అడవిలో రుతు సంచారం, ప్రకృతి విన్యాసాలు, ఆటలు, పాటలు స్థావర జంగమమంతా శివుని విబూదిలా కనిపించే చిత్రాలను అడవిలో చూపుతాడు, అడవే తొలిగురువు అని చాటింపు వేస్తాడు. గోరటి వెంకన్నలా పల్లెల్ని, పల్లెల సోయగాల్ని, వాటిలో జీవన తాత్వికతను పట్టుకున్న కవిని మనం చూడగలమా! నల్లతుమ్మలు, ఇసుక తెన్నెలు, గువ్వగూడులు, కానుగ నీడలు, మోదుగు మొగ్గలు, పానాదులు, చెరువులు, చెలుకలు, గునుగుపూలు, నీడలు, మొండిగోడలు, పరుపు బండలు, పైరగాలులు, తీతువు పిట్టలు, తిప్పతీగలు ఈ కవి హృదయంలో చొరబడి పరమాద్భుత కవితా వస్తువులుగా వెలిగిపోతాయి. ఏ ఇతివృత్తాన్ని తీసుకున్నా లోతుగా అన్వేషించుకుంటూ, అద్భుత పదచిత్రాలు అల్లుకుంటూ పోతాడు. మంత్రముగ్ధులు కావడం, నిశ్చేష్టులుగా మారిపోవడం ప్రేక్షకుల వంతవుతుంది. వీరి సత్యాన్వేషణకు, కొనగోటిపై కవితలను అల్లే నైపుణ్యానికి అబ్బురమనిపిస్తుంది.

వెన్నెల మీద ఎన్ని పాటలు రాలేదు, ఎందరు కవులు యుగళగీతాలు రాయలేదు. కానీ, గోరటి వెంకన్న చూసిన తీరు తెలుగు సాహిత్యంలోనే కాదు, ప్రపంచ సాహిత్యంలోనూ మరెవ్వరూ చూడలేదు. 'ఏటి తెప్పల నీదె పడవల పయనించు బంటి సుక్కల తోడి వెంటబడి కేళించు– నీలంపు మెత్తని నింగి తివాసిపై పసుపు లేత రంగు పరద ముసుగేసుకుని'– అంటూ వెన్నెలను అనేక పదచిత్రాలతో వర్ణిస్తుంటే ప్రబంధ కవులకే ఈర్ష్య కలుగకమానదు. ఏ కవియైనా సరే వర్ణనల సోయగాలకు పరమానందభరితుడు కాక తప్పదు. అంతటితో ఆగక 'రబయించి శయనించు వెన్నెల– రేయి మలిజాములో నవ్వు వెన్నెల' అంటాడు. 'పశువుకొక చింత, కసాయికొక చింత– ధర్మునకొక చింత, కర్మునకొక చింత నాకు నా చింత తనకు తన చింత' అని అంటుంది అక్క మహాదేవి. అట్లాగే అక్క మహాదేవి బసవేశ్వరుడి అనుభవమంటపంలో చేరి చెన్నమల్లికార్జుణ్ని వలచి చెప్పిన వచనాలను గుర్తుకుతెస్తాడు వెంకన్న. అచల సాంప్రదాయ భక్తకవులను, పాల్కుర్కి సోమనాథుని స్ఫురణకు తెస్తాడు. అవధూత కాశన్న, అచలముని జేజయ్య, హరయోగి చెన్నదాసు, చెంచు మల్లయ్య ఆధ్యాత్మిక గుబాళింపు తన పాటల్లో ప్రవహింపజేస్తాడు. 'వల్లంకి తాళం' కవితా సంకలనానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆలసెంద్రవంక, ఏకునాదంమోత, పూసినపున్నమి, రేల పాటలు వీరి ఇతర రచనలు. ఇవే గాక తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సారథి స్ఫూర్తిని రగిలించే ఎన్నో పాటలు రాశారు. తెలంగాణ వచ్చాక జలవనరులు, అభివృద్ధి ఫలాలు, తెలంగాణ అస్తిత్వం వల్ల ప్రజల భావోద్వేగాలపై 'రాములోరి సీతమ్మో సీతమ్మోరి రామయ్యో' అంటూ అద్భుత గేయం రాశారు. రాష్ట్ర రాజధానిలో బాబా సాహెబ్ అంబేద్కర్ 152 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పుడు 'బోధి నీడలో కొలువయిన ఓ ముని– వీధివీధిలో నీ వెలుగే ఆమని' అంటూ అద్భుతమైన పాట రాసి వారి వ్యక్తిత్వాన్ని, దార్శనికతను పాటలో స్ఫురింపజేశారు. ఈ పాటలు వినకపోతే జీవితంలోని ఒక అద్భుతమైన రాగరంజితమైన పార్శ్వం కోల్పోయే వారమని అనుకునేవారు లక్షల్లో ఉంటారు.

పాట ఎంకన్న హృదయంలో, ఇతరుల హృదయాల్లో గుడి కట్టుకుంటుంది. వీరు సామాజిక తాత్విక, ప్రాకృతిక పాటలే గాక సినీగేయ రచయితగానూ ఎన్నో సినిమాలకు పాటలు రాశారు. కుబుసం (పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల) మొదలుకొని శ్రీరాములయ్య, వేగుచుక్కలు, బతుకమ్మ, బందూక్, మల్లేశం, దొరసాని, షరతులు వర్తిస్తాయి, శీష్‌మహల్, అన్నదాత సుఖీభవ, మేమ్ ఫేమస్, ఎన్‌కౌంటర్, ఈసారైనా, నగరం నిద్రపోతున్న వేళ తదితర సినిమాలకు రచయితగా, నటుడిగా తన కళావైదుష్యాన్ని అందించారు. గోరటి వెంకన్నలో పాట ప్రాణవాయులీనమై తుంది కానీ, కవిత్వంలో కూడా ఎవరు చిత్రిక పట్ట లేని ఇమాజినేషన్స్, నుడికారాలు, భావుకత్వం ఆయన పండిస్తారు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు– నా యిచ్చయే గాక నాకేటి వెరపు?.. మాయమయ్యెదను నా మధురగానమున' అని దేవులపల్లి కృష్ణశాస్త్రి రాసినట్టు%ూ% గుర్రం జాషువా పద్య వైదుష్యాన్ని అమితంగా ఇష్టపడే గోరటి వెం కన్న కవిత్వం నిండా ఆకలి మంటలు, అన్నార్థుల దుఃఖాలు, పల్లె విరాట్ చిత్రికలు వినీల నిర్మల కళిందసుతా నవనాట్య సంపదల్ గుభాళిస్తాయి. గుర్రం జాషువా గారన్నట్టు విశ్వనరుడు తెలు గునేల మీద జోల పట్టుకుని తిరిగే కవన బైరాగి గోరటి వెంకన్న.

## గాజాపై ట్రంప్ ప్లాన్‌ను స్వాగతిస్తూ మోదీ ట్వీట్..

## ప్రధాని పోస్టును రీపోస్టు చేసిన అమెరికా అధ్యక్షుడు



ఇజ్రాయెల్- హమాస్‌ల (Israel-Hamas) మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం (Gaza Plan) ముగింపుకు ట్రంప్ (Donald Trump) సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ (India) కూడా స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (PM Modi) ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రీపోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%ూవీ వీశీఎఱ%) మంగళవారం తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండానే ట్రంప్ రీపోస్టు చేశారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మోదీ పోస్టును ట్రంప్ రీపోస్టు చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు. చర్చల అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలస్తీనాలో దీర్ఘకాలంగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో రూపొందించిన 20 సూత్రాల ప్రణాళికను వారు విడుదల చేశారు. కాల్పుల విరమణ విధివిధానాలను స్థూలంగా వివరించిన ట్రంప్ గాజాలో యుద్ధాన్ని నిలిపివేసేందుకు, బందీల విడుదలకు, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఎఅంతేకాదు ఈ ప్రతిపాదనలకు హమాస్ అంగీకరించని పక్షంలో ఆ గ్రూపును పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సంపూర్ణ సహకారం ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. గాజాలో శాంతి స్థాపనే ఈ ప్రణాళిక లక్ష్యమని నెతన్యాహు తెలిపారు. హమాస్ తన ఆయుధాలను పూర్తిగా వదిలిపెట్టాలని, గాజాలో శాంతియుత ప్రభుత్వం ఏర్పడాలని ఆయన చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. తమకు ఇంకా ముసాయిదా అందలేదని తెలిపిన హమాస్ ఆయుధాలు విడిచిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో కాల్పుల విరమణ, బందీలను 72 గంటల్లో హమాస్ విడుదల చేయడం, హమాస్ నిరాయుధీకరణ, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు దశలవారీగా ఉపసంహరణ, ట్రంప్ సారథ్యంలో గాజాలో ఆపద్ధర్మ ప్రభుత్వం వంటివి ఉన్నాయి. తన 20 సూత్రాల శాంతి ప్రతిపాదనపై స్పందించేందుకు హమాస్‌కు మూడు, నాలుగు రోజుల వ్యవధి మాత్రమే ఉందని ట్రంప్ తెలిపారు. మిగిలిన అన్ని పక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయని, హమాస్ సంతకం చేయకపోతే దాని కథ విషాదాంతం అవుతుందని హెచ్చరించారు.

## పండగవేళ అందంగా కనిపించాలంటే..

## టమాటాతో ఇలా స్క్రబ్ చేసి చూడండి..మెరిసిపోతారంతే..!



టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా.. కేవలం కూరగాయ మాత్రమే కాదు..ఆరోగ్యంతో పాటు అందాన్ని కూడా రెట్టింపు చేసే అద్భుత ఔషధం. చర్మ సౌందర్యాన్ని పెంచడంలో టమాటా దివ్యౌషధంగా పనిచేస్తుంది. టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా, అరటిపండుతో స్క్రబ్ చేసుకోవచ్చు. టమాటా, అరటిపండు రెండిటినీ గుజ్జులా మిక్స్ చేసి ముఖాన్ని బాగా స్క్రబ్ చేసుకోవాలి. దీనితో చర్మం మృదువుగా మారుతుంది. అరటిపండులో ఉన్న పొటాషియం, విటమిన్స్ చర్మానికి బాగా అందుతాయి. మరో విధానంలో టమాటా, తేనె కలిపి ముఖాన్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ఇందులో కాస్త కోకో పౌడర్ కూడా కలపాలి. దీంతో మన చర్మంపై ఉంటే డెడ్ స్కిన్ సేల్స్ కూడా తొలగిపోయి ముఖానికి పునరుజ్జీవనం అందిస్తుంది. తేనే ముఖానికి నేచురల్‌గా గ్లాసీ స్కిన్ అందిస్తుంది. ఎమూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తివంతమైన పండు.. 60ఏళ్లు దాటినా ఇక టమాటాతో అద్భుతమైన ఫేస్‌ప్యాక్ కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం 1 టమోటా, 1 టీస్పూన్ తేనె, 1 చిటికెడు పసుపు, 1 టీస్పూన్ నిమ్మరసం తీసుకోవాలి. ఇందుకోసం ముందుగా తాజా టమోటాను బాగా కడిగి తొక్క తీసేసుకోవాలి. . ఇప్పుడు దాన్ని గుజ్జును వేరు చేసి మెత్తగా పేస్ట్‌లాగా చేసుకుని అందులో ఒక టీస్పూన్ తేనె, చిటికెడు పసుపు కలుపుకోవాలి. తేనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది, పసుపు సహజ యాంటీ బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇక ఒకవేళ మీ చర్మం జిడ్డుగా ఉంటే నిమ్మరసం కూడా కలుపుకోండి. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని నుదిటిపై, బుగ్గలపై బాగా అప్లై చేయండి. కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త తీసుకోండి. ఇలా 20 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మానికి గులాబీ రంగు వస్తుంది. టమాటలో సహజ ఆమ్లాలు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మపు రంగును కాంతివంతం చేస్తాయి, మెరిసేలా చేస్తాయి. ఇది చర్మానికి గులాబీ రంగును ఇస్తాయి.

# ఇరాన్ ఆర్థిక మూలాలపై ట్రంప్ దెబ్బ
# చైనా రిఫైనరీలపై అమెరికా ఆంక్షలు!



ఇరాన్ - అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ రాజకీయాలు కొత్త మలుపు తిరిగాయి. ఇరాన్ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టడమే లక్ష్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం చైనాపై తన పట్టు బిగిస్తోంది. తాజాగా, ఇరాన్ చమురు వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తున్న చైనాలోని హెంగ్లీ పెట్రోకెమికల్ రిఫైనరీతో పాటు, సుమారు 40 షిప్పింగ్ కంపెనీలు, నౌకలపై అమెరికా ట్రెజరీ శాఖ కఠినమైన ఆంక్షలు విధించింది. ఇరాన్ అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ రాజకీయాలు కొత్త మలుపు తిరిగాయి. ఇరాన్ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టడమే లక్ష్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం చైనాపై తన పట్టు బిగిస్తోంది. తాజాగా, ఇరాన్ చమురు వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తున్న చైనాలోని హెంగ్లీ పెట్రోకెమికల్ రిఫైనరీతో పాటు, సుమారు 40 షిప్పింగ్ కంపెనీలు, నౌకలపై అమెరికా ట్రెజరీ శాఖ కఠినమైన ఆంక్షలు విధించింది. ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ ఈ చర్యలను సమర్థిస్తూ, ఇరాన్ తన అణు ఆశయాలను నెరవేర్చుకోకుండా, మధ్యప్రాచ్యంలో అస్థిరతను సృష్టించకుండా అడ్డుకోవడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇరాన్ "షాడో ఫ్లీట్" (రహస్య నౌకాదళం) ద్వారా జరుగుతున్న చమురు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం ద్వారా ఆ దేశ ప్రభుత్వానికి అందే నిధులను నిలిపివేయాలని అమెరికా భావిస్తోంది. చైనాలోని "టీపాట్స్" అని పిలవబడే స్వతంత్ర రిఫైనరీలు ఇరాన్ ముడి చమురుకు ప్రధాన కొనుగోలుదారులుగా ఉన్నాయి. వీటిలో హెంగ్లీ పెట్రోకెమికల్ రిఫైనరీ రెండో అతిపెద్దది. ఇరాన్ సైన్యానికి చెందిన కంపెనీల ద్వారా బిలియన్ల డాలర్ల చమురును కొనుగోలు చేయడం ద్వారా ఇరాన్ సాయుధ దళాలకు ఆదాయాన్ని సమకూరుస్తోందని అమెరికా ఆరోపించింది. 19కి పైగా నౌకలు ప్రపంచవ్యాప్తంగా ఎల్పీజీ (ల్రా+), పెట్రోకెమికల్ ఉత్పత్తులను సరఫరా చేస్తూ ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్నాయి. ఫిబ్రవరి 2025 నాటికి, ఇరాన్‌తో సంబంధం ఉన్న దాదాపు 1,000 మంది వ్యక్తులు, సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. "ఈ ఆంక్షల పరిధిలోకి వచ్చిన వారి ఆస్తులు అమెరికాలో స్తంభింపజేస్తాము. అమెరికా పౌరులు లేదా విదేశీ కంపెనీలు వారితో లావాదేవీలు జరిపితే భారీ జరిమానాలు తప్పవు." అని అమెరికా ట్రెజరీ శాఖ హెచ్చరించింది. డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఈ తాజా నిర్ణయం అంతర్జాతీయ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపడమే కాకుండా, చైనా-అమెరికా మధ్య ఉన్న వాణిజ్య సంబంధాలను మరింత సంక్లిష్టంగా మార్చే అవకాశం ఉంది. ఇరాన్ ఆదాయ మార్గాలను మూసివేయడం ద్వారా ఆ దేశాన్ని చర్చల దిశగా మళ్లించడం లేదా బలహీనపరచడమే వైట్ హౌస్ వ్యూహంగా కనిపిస్తోంది.

## రైళ్లల్లో మీ వస్తువులు మర్చిపోయారా
## ఒక్క యాప్ మొబైల్‌లో ఉంటే చాలు



కొంతమంది బస్సులు, రైళ్లల్లో వెళ్లేప్పుడు వస్తువులను మర్చిపోతుంటారు. ఇలాంటి సమయంలో తిరిగి ఎలా రాబట్టుకోవాలనే విషయం తెలియదు. అయితే రైళ్లల్లో వస్తువులు మర్చిపోతే మీరు సులువుగా రైల్వేశాఖకు సమాచారం అందించవచ్చు. ఇందుకోసం ఓ యాప్ రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. అదేంటి అనేది చూద్దాం. బస్సులు, రైళ్లల్లో వెళ్లేటప్పుడు పొరపాటున వెంట తెచ్చుకున్న వస్తువులు మర్చిపోతే ఏం చేయాలి..? అనే విషయం చాలామందికి తెలియదు. ఆర్టీసీ బస్సుల్లో మర్చిపోతే ఆర్టీసీ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా వస్తువులను తిరిగి పొందవచ్చు. అయితే ట్రైన్‌లో మర్చిపోతే ఏం చేయాలి..? ఎవరిని సంప్రదించాలి..? తిరిగి వస్తువులను ఎలా తెచ్చుకోవాలి? అనేది చాలామందికి అవగాహన ఉండదు. అయితే రైళ్లల్లో వస్తువులు మర్చిపోతే సులువుగా పొందవచ్చు. ఇందుకోసం డిజిటల్ సేవలను రైల్వేశాఖ అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మీరు సులభంగా మీ వస్తువులను తిరిగి పొందవచ్చు. అదేలా అనేది ఇందులో చూద్దాం. రైల్ మదద్ యాప్ మీరు రైళ్లల్లో ఏమైనా వస్తువులు మర్చిపోతే ఆందోళన పడాల్సిన పని లేదు. వెంటనే మీ ఫోన్‌లో రైల్ మదద్ అనే యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. ఆ తర్వాత యాప్‌లోకి లాగిన్ అయ్యి రైల్వేశాఖకు సమాచారం అందించండి. ఈ యాప్ ద్వారా రైల్వేశాఖకు ఫిర్యాదు చేయండి. దీంతో అధికారులు వెంటనే సంప్రదించి మీకు సహాయం అందిస్తారు. మీ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు మీరు స్టేటస్ కూడా యాప్‌లో చెక్ చేసుకోవచ్చు. రైల్వేశాఖకు చెందిన ఈ యాప్ ద్వారా మీరు అత్యంత వేగంగా ఫిర్యాదు చేయవచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో ఈ యాప్ అందుబాటులో ఉంది.

**ఎలా ఫిర్యాదు చేయాలి..**

గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి రైల్ మదద్ అని సెర్చ్ చేయండి

యాప్ డౌన్ లోడ్ చేసుకోండి

యాప్ ఓపెన్ చేసి మీ పీఎన్ఆర్ నెంబర్ ఎంటర్ చేయండి

మీరు పోగొట్టుకున్న వస్తువుకు సంబంధించిన సమాచారం ఇవ్వండి

బ్యాగ్ రంగు, పరిమాణం, కోచ్ నెంబర్, సీటు నెంబర్, అందులో ఏముంది అనే సమాచారం అందించాలి

ఆ తర్వాత ఫిర్యాదును సబ్మిట్ చేయాలి

సబ్మిట్ చేశాక మీకు గ్రీవెన్స్ ఐడీ వస్తుంది

ఆ ఐడీ సాయంతో మీ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు

వెబ్ సైట్ ద్వారా కూడా ఫిర్యాదు

ఇక యాప్ ద్వారానే కాకుండా పోర్టల్ ద్వారా కూడా మీరు ఫిర్యాదు చేసే అవకాశముంది. ఇందుకోసం railmadad.indianrailways.gov.in వెబ్‌సైట్లోకి వెళ్లండి. అందులోకి వెళ్లి సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయండి. మీరు వస్తువును మర్చిపోయిన తర్వాత ఎంత వేగంగా సమాచారం అందిస్తే అంత త్వరగా అధికారులు స్పందించి మీకు సాయం అందిస్తారు. ఫిర్యాదు అందగానే రైల్వే సిబ్బందిని అధికారులు అప్రమత్తం చేస్తారు. దీని వల్ల మీ వస్తువు దొరికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 24 గంటల పాటు ఈ యాప్ అందుబాటులో ఉంటుంది. మీరు ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చు. ఇక రైళ్లల్లోని సౌకర్యాలపై కూడా రైల్ మదద్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. టాయిలెట్లు, శుభ్రత, రైలు ఆలస్యం, టికెట్ సమస్యలు లాంటి వాటిపై కూడా కంప్లైంట్ చేయవచ్చు.

## బంగారం ధరలు ఒక్కసారిగా ధమాల్
## మరింత పడిపోయే అవకాశం కారణం ఇదే



బంగారం కొనుగోలు చేయడానికి ఇదే సరైన సమయమా..? ధరలు మరింతగా పడిపోతాయా..? రానున్న కొద్ది రోజుల్లో ధరలు మరింత పతనమవుతాయా..? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ధరలు పడిపోతున్న క్రమంలో బంగారం కొనుగోలు చేసేందుకు చాలామంది ముందుకొస్తున్నారు. అటు సిల్వర్ ధరలు కూడా తగ్గుతున్నాయి. బంగారం కొనుగోలుచేసేవారికి గుడ్ న్యూస్. ప్రస్తుతం బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముగియడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గడంతో బంగారం ధరలు దొగిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పసిడి ధరలు పతనమవుతూ సామాన్యులకు ఊరట కల్గిస్తున్నాయి. ధరలు పడిపోతుండటంతో, పెళ్లిళ్ల సీజన్ కావడంతో కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం తులం బంగారం రూ.1.52 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇటీవల రూ.1.56 లక్షల వద్ద ఉండగా. వారం రోజుల్లోనే కుప్పకూలింది. డాలర్ బలపడటంతో పాటు యుద్ధం ముగియడం, హార్ముజ్ జలసంధిపై క్లారిటీ రావడంతో ధరలు క్రమక్రమంగా తగ్గముఖం పడుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. డాలర్ బలపడటమే కారణం అయితే డాలర్ బలపడుతుండటంతో బంగారం ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశముందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మరో కొద్ది రోజుల పాటు తగ్గుదల ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. అయితే డాలర్ బలపడితే బంగారంపై ఒత్తిడి పెరుగుతుంది. బంగారం లాంటి వడ్డీ రాని ఆస్తులపై పెట్టుబడిదారుల ఆసక్తి తగ్గుతుంది. దీని వల్ల గోల్డ్ రేట్లు తగ్గుతాయి. ప్రస్తుతం డాలర్ బలపడటం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గముఖం పట్టడంతో ధరలు కుప్పకూలుతున్నాయి. మరికొద్ది రోజులు ఇదే తగ్గుదల కొనసాగితే బంగారం ధరలు మరింత తగ్గుతాయని బిజినెస్ అనలిస్టులు చెబుతున్నారు. ఇక హార్ముజ్ జలసంధి ప్రభావం కారణంగా మార్కెట్లను ప్రభావం అవుతున్నాయి. ఇంధన ధరలు పెరగడం వల్ల బంగారం ధరలు తగ్గుతున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు.

ప్రస్తుతం రేట్లు ఎంతంటే..?

కాగా శుక్రవారం బంగారం రేట్లు రూ.600 తగ్గాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,52,950 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,40,200 వద్ద ట్రేడవుతోంది. గురువారం 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,550గా ఉండగా.. 22 క్యారెట్ల ధ ధర రూ.1,40,750 వద్ద ఉన్నాయి. ఇక చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,53,820 వద్ద ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,41,000గా కొనసాగుతోంది. ఇక సిల్వర్ ధరలు కూడా తగ్గాయి. ఇక ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు
## ఎలా ఉన్నాయి తులం ధర ఎంత

దేశంలో బంగారం, వెండి ధరలలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద ట్రేడవుతోంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల వివరాలు:** హైదరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది. విజయవాడ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,200 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,360 వద్ద కొనసాగుతోంది. ముంబై 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది. బెంగళూరు- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.ద

**వెండి ధరలు**

హైదరాబాద్ కిలో వెండి ధర రూ.2,64,900
విజయవాడ కిలో వెండి ధర రూ.2,64,900
ఢిల్లీ కిలో వెండి ధర రూ.2,59,800



ముంబై కిలో వెండి ధర రూ.2,59,800
చెన్నై కిలో వెండి ధర రూ.2,64,900

## గ్యాస్ ధరల సెగ నేడు మీ నగరంలో సిలిండర్ ధర ఎంత పూర్తి వివరాలు ఇవే!



దేశంలో ఎల్పీజీ గ్యాస్ ధరలు ఎలా ఉన్నాయి..? గతంలో ఎంత పెరిగాయి ప్రస్తుతం ఏ నగరంలో ఎంత ధర ఉందో తెలుసుకుందాం.. అలాగే మీరు గ్యాస్ బుక్ చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్‌లు లేదా మొబైల్ యాప్‌ల ద్వారా ఆ రోజు ఉన్న కచ్చితమైన ధరను సరిచూసుకోవడం మంచిది. ఈరోజు ఏప్రిల్ 25న దేశంలోని ప్రధాన నగరాల్లో గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు వరుసగా ఆరో రోజు కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు ఎంత పెరిగింది? గత కొన్ని నెలలుగా గ్యాస్ ధరల మార్పులను గమనిస్తే: డొమెస్టిక్ గ్యాస్ (14.2 ఖ+): కేంద్ర ప్రభుత్వం గత మార్చి నెలలో గృహ అవసరాలకు వాడే సిలిండర్ ధరను రూ.60 మేర పెంచింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ధరలు స్థిరంగా ఉన్నాయి.

## జియో ధమాకా ఆఫర్ రూ.500 ప్లాన్‌తో 10కిపైగా OTTలు.. ఉచితంగా 'గూగుల్ జెమినీ ప్రో'!



జియో ధమాకా ఆఫర్.. రూ.500 ప్లాన్‌తో 10కిపైగా ఉచితంగా 'గూగుల్ జెమినీ ప్రో'! జియోరకరకాల ప్లాన్‌లను తీసుకువస్తోంది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఓటీటీ కంటెంట్‌తో కూడిన ప్లాన్‌లను తీసుకువస్తోంది. అంతేకాదు.. వేల రూపాయలు విలువ చేసే ూ× యాక్సెస్‌ను కూడా అందిస్తోంది. కేవలం రూ.500 రీఛార్జ్ తోనే ఓటీటీ కంటెంట్‌తో పాటు. జీఅశీ వీవస్త్రు జశీత్‌వత్ ్రాశ్రీఖఅం: భారతీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో తన యూజర్ల కోసం ఒక విప్లవాత్మకమైన 'మెగా కంటెంట్ ప్లాన్' (వీవస్త్రు జశీత్‌వత్ ్రాశ్రీఖఅ) ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. కేవలం డేటా, కాల్స్ మాత్రమే కాకుండా, ఏకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), భారీ ఎంటర్టైన్మెంట్ కంటెంట్‌ను ఒకే ప్యాకేజీలో అందిస్తోంది.

## రూ. 10 పెట్టుబడి రూ. 90 లాభం గాజుల వ్యాపారంతో కాసుల వర్షం టాప్ 5 బిజినెస్ ఐడియాలు ఇవే!



మార్కెట్లో వ్యాపారం చేసేందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే వ్యాపారాలు ఉన్నాయి.కేవలం గాజులు అమ్మడమే కాకుండా, కొంచెం క్రియేటివిటీ జోడిస్తే తక్కువ పెట్టుబడితో అద్భుతమైన లాభాలు గడించవచ్చు. కేవలం రూ. 10-20 విలువ చేసే సాధారణ గాజులను రూ. 150 వరకు విక్రయించే టాప్ 5 బిజినెస్ ఐడియాలు. దీబంఱఅవం మహిళల అలంకరణలో గాజులకు ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. పండుగలు, పెళ్లిళ్లు లేదా బతుకమ్మ వంటి వేడుకలు వచ్చాయంటే చాలు, గాజుల సందడి మామూలుగా ఉండదు. అయితే, కేవలం గాజులు అమ్మడమే కాకుండా, కొంచెం క్రియేటివిటీ జోడిస్తే తక్కువ పెట్టుబడితో అద్భుతమైన లాభాలు గడించవచ్చు. కేవలం రూ. 10-20 విలువ చేసే సాధారణ గాజులను రూ. 150 వరకు విక్రయించే టాప్ 5 బిజినెస్ ఐడియాలు ఇక్కడ ఉన్నాయి.

## గోల్డ్ లోన్ తీసుకునేవారికి తెలియని విషయం అలా చేస్తే మీ అకౌంట్లోకి రూ.5 వేలు




గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా..? అయితే మీరు ఆర్బీఐ నిబంధనల గురించి తెలుసుకోవాలి. గోల్డ్ లోన్ తీసుకునేవారి భద్రత కోసం ఆర్బీఐ అనేక నిబంధనలను బ్యాంకులకు విధించింది. బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టినవారికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. మీ బంగారం దెబ్బతింటే పరిహారం కూడా లభిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల క్రమంలో చాలామంది గోల్డ్ లోన్ తీసుకుంటున్నారు. తక్కువ వడ్డీకే ఇది లభిస్తుండటంతో పాటు పేపర్ ప్రాసెస్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కొద్ది నిమిషాల్లోనే గోల్డ్ తాకట్టు పెట్టి ఇన్‌స్టంట్‌గా లోన్ పొందవచ్చు. అత్యవసర సమయాల్లో డబ్బులు అవసరమైన సమయంలో ఎక్కువమంది తమ ఇంట్లో భద్రపర్చుకున్న బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకుంటారు. ఆ తర్వాత డబ్బులు ఉన్న సమయంలో వడ్డీతో సహా రుణం చెల్లించి తమ బంగారాన్ని తిరిగి ఇంటికి తెచ్చుకుంటారు. అయితే గోల్డ్ లోన్ తీసుకునే కస్టమర్లకు భద్రత కోసం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఆండియా(ఆర్బీఐ) అనేక నిబంధనలు విధించింది. గోల్డ్ లోన్ తీసుకునేవారందరికీ ఇవి వర్తిస్తాయి. రోజుకు రూ.5 వేలు మీరు గోల్డ్ లోన్ మొత్తం తిరిగి చెల్లించాక మీరు తాకట్టు పెట్టిన బంగారాన్ని ఏడు పనిదినాల్లో ఖచ్చితంగా బ్యాంకులు ఇవ్వాల్సి ఉంటుంది. బ్యాంకులు ఆలస్యం చేస్తే రోజుకు రూ.5 వేలు నష్టపరిహారం కస్టమర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఆర్బీఐ ఈ మేరకు స్పష్టమైన నిబంధనలను రూపొందించింది. బ్యాంక్ వల్ల తప్పు జరగకపోతే సరైన కారణాన్ని కస్టమర్‌కు తెలపాల్సి ఉంటుంది. ఒకవేళ రుణం చెల్లించాక కస్టమర్ బంగారం తీసుకెళ్లకపోతే బ్యాంక్ ఎస్ఎంఎస్, ఈమెయిల్, లేఖల ద్వారా సమాచారం అందించాల్సి ఉంటుంది. ఇక బ్యాంక్ దగ్గర ఉన్నప్పుడు బంగారం దెబ్బతింటే మరమ్మత్తు ఖర్చులు బ్యాంకులే ఇవ్వాల్సి ఉంటుంది. ఇక వేలం వేసే సమయంలో దెబ్బతిన్నా పరిహారం అందించాల్సి ఉంటుందని ఆర్బీఐ నిబంధనలు చెబుతున్నాయి. రెండు సంవత్సరాల వరకు తీసుకోకపోతే. ఇక బంగారాన్ని రెండు సంవత్సరాల వరకు కస్టమర్ తీసుకోకపోతే దానిని క్లెయిమ్ చేయని ఆస్తిగా బ్యాంకులు పరిగణిస్తాయి. అలాంటి సమయాల్లో బ్యాంకులు కస్టమర్, లీగల్ వారసులను సంప్రదిస్తాయి. ఇక బ్యాంక్ అంతర్గత కమిటీలు, బోర్డుకు వివరాలు అందిస్తాయి. ఇలా బ్యాంకులో ఉన్నప్పుడు బంగారం చోరీకి గురైన కస్టమర్‌కు పెద్ద మొత్తంలో పరిహారం అందించాల్సి ఉంటుంది. ఇలా మీరు బ్యాంకులో తాకట్టులో పెట్టే బంగారానికి రక్షణ, భద్రత కల్పించేందుకు ఆర్బీఐ అనేక రూల్స్ బ్యాంకులకు విధించింది. దీంతో గోల్డ్ లోన్ తీసుకునేవారు వీటి గురించి అవగాహన కలిగి ఉండాలి.

## సాధారణ రైలు, వందే భారత్ లోకో పైలెట్ల జీతాల్లో తేడా ఉంటుందా? ఆశ్చర్యపోయే నిజాలు



భారత రైల్వేలో లోకో పైలట్ల జీతాలు వారి అనుభవం, బాధ్యతలను బట్టి మారుతుంటాయి. అసిస్టెంట్ లోకో పైలట్‌లు రూ.25,000-35,000 సంపాదిస్తే, రాజధాని, శతాబ్ది డ్రైవర్లు రూ.35,000-55,000 అందుకుంటారు. వందే భారత్ వంటి ఆధునిక రైళ్లను నడిపే వారికి అత్యధికంగా రూ.70,000 నుండి రూ.1.1 లక్ష వరకు జీతం లభిస్తుంది. భారతదేశంలో ప్రజల రవాణా వ్యవస్థలో రైల్వే కీలక పాత్ర పోషిస్తోంది. సామాన్యుల నుంచి ధనికుల వరకు ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో రైళ్లు ప్రధాన సాధనం. ఈ భారీ వ్యవస్థను సజావుగా నడిపించడంలో లోకో పైలట్ల (రైలు డ్రైవర్లు) పాత్ర అత్యంత కీలకం. అయితే ఈ బాధ్యతాయుతమైన ఉద్యోగానికి వారికి ఎంత జీతం లభిస్తుందనే విషయం చాలామందికి ఆసక్తికరమే. రైల్వేలో డ్రైవర్ కెరీర్ సాధారణంగా అసిస్టెంట్ లోకో పైలట్ (ూూూ)గా ప్రారంభమవుతుంది. ప్రారంభ బేసిక్ జీతం సుమారు రూ.19,900 ఉంటుంది. వివిధ అలవెన్సులు కలుపుకుని నెలకు రూ.25,000 నుంచి రూ.35,000 వరకు ఆదాయం పొందుతారు. అనుభవం పెరుగుతూ, ప్రమోషన్లు పొందిన కొద్దీ సీనియర్ లోకో పైలట్, చీఫ్ లోకో పైలట్ స్థాయిలకు చేరుకుని జీతం కూడా గణనీయంగా పెరుగుతుంది. అందుకే వీరి జీతం కూడా ఇతరుల కంటే ఎక్కువగా ఉంటుంది. లాంగ్ డిస్టెన్స్ వందే భారత్ రైళ్ల డ్రైవర్లు నెలకు రూ.70,000 నుంచి రూ.1.1 లక్ష వరకు సంపాదించే అవకాశం ఉంది. మొత్తానికి రైల్వే డ్రైవర్లలో అత్యధికంగా సంపాదించేవారు వందే భారత్ లోకో పైలట్లే.

## ఎండాకాలంలో పెరుగు తినేటప్పుడు

## ఈ తప్పులు అస్సలు చేయొద్దు.. అమృతం కాస్త విషంగా మారుతుంది..



ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు ఉపశమనం పొందడానికి ప్రతి ఒక్కరూ పెరుగు, మజ్జిగ, లస్సీలను ఆశ్రయిస్తుంటారు. అయితే చల్లదనాన్ని ఇస్తుందని మనం నమ్మే పెరుగు, అందరికీ అన్ని సమయాల్లోనూ మేలు చేయదు. పెరుగును తీసుకునే విధానంలో చిన్న పొరపాటు చేసినా కడుపు ఉబ్బరం, మొటిమలు, ఒళ్లు వేడెక్కడం వంటి సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు పెరుగును వేసవిలో ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం..

అందరికీ పెరుగు సరిపడదా:

పెరుగులో ప్రోబయోటిక్స్, కాల్షియం, ప్రోటీన్ వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుందనేది వాస్తవమే అయినా శరీర తత్వాలను బట్టి ఫలితాలు మారుతుంటాయి. చాలా మంది ఫ్రిజ్ నుండి తీసిన వెంటనే చల్లచల్లని పెరుగును ఆరగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రాత్రి వేళల్లో పెరుగు తీసుకోవడం వల్ల జలుబు, గొంతు సంబంధిత సమస్యలు లేదా అజీర్ణం వచ్చే అవకాశం ఉంది. పెరుగు తిన్న తర్వాత మొటిమలు లేదా దద్దుర్లు వస్తుంటే మీ శరీరానికి పెరుగు పడటం లేదని అర్థం.

అందరికీ పెరుగు సరిపడదా:

పెరుగులో ప్రోబయోటిక్స్, కాల్షియం, ప్రోటీన్ వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుందనేది వాస్తవమే అయినా శరీర తత్వాలను బట్టి ఫలితాలు మారుతుంటాయి. చాలా మంది ఫ్రిజ్ నుండి తీసిన వెంటనే చల్లచల్లని పెరుగును ఆరగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రాత్రి వేళల్లో పెరుగు తీసుకోవడం వల్ల జలుబు, గొంతు సంబంధిత సమస్యలు లేదా అజీర్ణం వచ్చే అవకాశం ఉంది. పెరుగు తిన్న తర్వాత మొటిమలు లేదా దద్దుర్లు వస్తుంటే మీ శరీరానికి పెరుగు పడటం లేదని అర్థం.

ఆయుర్వేదం ఏం చెబుతోంది?:

ఆయుర్వేద శాస్త్రం ప్రకారం పెరుగును బరువైన ఆహారంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు చిక్కటి పెరుగును నేరుగా తీసుకోవడం వల్ల శరీరంలో వేడి పెరగడం, అలసట లేదా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. అందుకే అనాది కాలం నుండి మన పెద్దలు పెరుగును నేరుగా తినడం కంటే మజ్జిగ రూపంలో తీసుకోవాలని సూచించేవారు.

ఆయుర్వేదం ఏం చెబుతోంది?:

ఆయుర్వేద శాస్త్రం ప్రకారం పెరుగును బరువైన ఆహారంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు చిక్కటి పెరుగును నేరుగా తీసుకోవడం వల్ల శరీరంలో వేడి పెరగడం, అలసట లేదా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. అందుకే అనాది కాలం నుండి మన పెద్దలు పెరుగును నేరుగా తినడం కంటే మజ్జిగ రూపంలో తీసుకోవాలని సూచించేవారు.

మజ్జిగకు ప్రాధాన్యత ఇవ్వండి:

రుగులో తగినన్ని నీళ్లు పోసి బాగా చిలకాలి. అందులో చిటికెడు ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలపాలి. ఇలా చేయడం వల్ల మజ్జిగ తేలికగా మారి, త్వరగా జీర్ణమవుతుంది. ఇది శరీరానికి అసలైన చల్లదనాన్ని ఇస్తుంది. ఫ్రిజ్ లోని చల్లటి పెరుగును నేరుగా తినకుండా, కనీసం అరగంట ముందే బయట ఉంచి అది సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చాకే ఉపయోగించాలి. తీపి లస్సీ ఇష్టపడే వారు చక్కెర మోతాదును తగ్గించాలి. అతిగా తీపి ఉండే లస్సీ బరువు పెరగడానికి, నిద్రకు ఆటంకం కలిగించడానికి కారణమవుతుంది.

మజ్జిగకు ప్రాధాన్యత ఇవ్వండి:

రుగులో తగినన్ని నీళ్లు పోసి బాగా చిలకాలి. అందులో చిటికెడు ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలపాలి. ఇలా చేయడం వల్ల మజ్జిగ తేలికగా మారి, త్వరగా జీర్ణమవుతుంది. ఇది శరీరానికి అసలైన చల్లదనాన్ని ఇస్తుంది. ఫ్రిజ్ లోని చల్లటి పెరుగును నేరుగా తినకుండా, కనీసం అరగంట ముందే బయట ఉంచి అది సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చాకే ఉపయోగించాలి. తీపి లస్సీ ఇష్టపడే వారు చక్కెర మోతాదును తగ్గించాలి. అతిగా తీపి ఉండే లస్సీ బరువు పెరగడానికి, నిద్రకు ఆటంకం కలిగించడానికి కారణమవుతుంది.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? :

తరచుగా గ్యాస్, ఎసిడిటీ లేదా కడుపు ఉబ్బరంతో బాధపడేవారు చిక్కటి పెరుగుకు దూరంగా ఉండి, పల్చని మజ్జిగను ఎంచుకోవాలి. చర్మ అలెర్జీలు లేదా దురద ఉన్నవారు పెరుగు మోతాదు తగ్గించి వైద్యుడిని సంప్రదించాలి. షుగర్ లేని లేదా తక్కువ కొవ్వు ఉన్న పెరుగును మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? :

తరచుగా గ్యాస్, ఎసిడిటీ లేదా కడుపు ఉబ్బరంతో బాధపడేవారు చిక్కటి పెరుగుకు దూరంగా ఉండి, పల్చని మజ్జిగను ఎంచుకోవాలి. చర్మ అలెర్జీలు లేదా దురద ఉన్నవారు పెరుగు మోతాదు తగ్గించి వైద్యుడిని సంప్రదించాలి. షుగర్ లేని లేదా తక్కువ కొవ్వు ఉన్న పెరుగును మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

పల్లెటూరి పద్ధతే మేలు:

మధ్యాహ్న భోజనంతో పాటు జీలకర్ర మజ్జిగను సేవించే సంప్రదాయం ఇప్పటికీ మన పల్లెల్లో కనిపిస్తుంది. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు, డీహైడ్రేషన్ నుండి మనల్ని కాపాడే గొప్ప వైద్యం. కాబట్టి, పెరుగును అమృతంలా మార్చుకోవాలా లేదా సమస్యగా మార్చుకోవాలా అనేది మనం తీసుకునే పద్ధతిపైనే ఆధారపడి ఉంటుంది.

పల్లెటూరి పద్ధతే మేలు:

మధ్యాహ్న భోజనంతో పాటు జీలకర్ర మజ్జిగను సేవించే సంప్రదాయం ఇప్పటికీ మన పల్లెల్లో కనిపిస్తుంది. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు, డీహైడ్రేషన్ నుండి మనల్ని కాపాడే గొప్ప వైద్యం. కాబట్టి, పెరుగును అమృతంలా మార్చుకోవాలా లేదా సమస్యగా మార్చుకోవాలా అనేది మనం తీసుకునే పద్ధతిపైనే ఆధారపడి ఉంటుంది.

## ఎండ వల్ల ముఖం నల్లబడిందా?..

## ఇంట్లోనే ఇలా క్షణాల్లో మెరిసే చర్మాన్ని పొందండి!



బయట ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఎండల కారణంగా చర్మం నిర్జీవంగా మారే అవకాశం ఉంది. కాబట్టి సమ్మర్‌లో చర్మంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. కాదని లైట్ తీసుకుంటే తక్కువ వయస్సులోనే చర్మం సాగిపోవడం, ముడతలు రావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి సమ్మర్‌లో చర్మం ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండేందుకు ఏం చేయాలో తెలుసుకుందాం. సమ్మర్‌లో చాలా మంది ఎదుర్కొనే ప్రధాన సమస్య ముఖం నల్లగా మారడం. ఎండవల్ల చర్మం త్వరగా నల్లగా మారుతుంది. ఇలా ఎండ వల్ల మీరు కోల్పోయిన కాంతిని తిరిగి పొందాలన్నా, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నా ఇంట్లో ఉండే రైస్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్‌లో చర్మ సౌందర్యానికి అనుకూలమైన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి చర్మానికి తేమను అందించి, మచ్చలను తొలగించి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. కాబట్టి రైస్ వాటర్ ఫేస్ ప్యాక్ ముఖాన్ని ఎలా మెరిపించుకోవాలో చూద్దాం. సమ్మర్‌లో చాలా మంది ఎదుర్కొనే ప్రధాన సమస్య ముఖం నల్లగా మారడం. ఎండవల్ల చర్మం త్వరగా నల్లగా మారుతుంది. ఇలా ఎండ వల్ల మీరు కోల్పోయిన కాంతిని తిరిగి పొందాలన్నా, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నా ఇంట్లో ఉండే రైస్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్‌లో చర్మ సౌందర్యానికి అనుకూలమైన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి చర్మానికి తేమను అందించి, మచ్చలను తొలగించి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. కాబట్టి రైస్ వాటర్ ఫేస్ ప్యాక్ ముఖాన్ని ఎలా మెరిపించుకోవాలో చూద్దాం. రైస్ వాటర్‌లో కొన్ని పదార్థాలను కలపి జల్‌లా తయారు చేసి వాడితే చర్మాన్ని మెరిసేలా చేసుకోవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ కోసం మనకు కావాల్సిన పదార్థాలు ్వా కప్పు పచ్చి తెల్ల బియ్యం,1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్, గ్రీన్ టీ: 2 టేబుల్ స్పూన్లు, తేనె: 1 టీస్పూన్, విటమిన్ జు క్యాప్సూల్: 1, గ్లిజరిన్:్వా టీస్పూన్ , ఫర్మెంటెడ్ రైస్ వాటర్: 1 టేబుల్ స్పూన్ , కీరదోస రసం: 1 టేబుల్ స్పూన్ రైస్ వాటర్‌లో కొన్ని పదార్థాలను కలపి జల్‌లా తయారు చేసి వాడితే చర్మాన్ని మెరిసేలా చేసుకోవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ కోసం మనకు కావాల్సిన పదార్థాల్వు్వా కప్పు పచ్చి తెల్ల బియ్యం,1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్, గ్రీన్ టీ: 2 టేబుల్ స్పూన్లు, తేనె: 1 టీస్పూన్, విటమిన్ జు క్యాప్సూల్: 1, గ్లిజరిన్:్వా టీస్పూన్ , ఫర్మెంటెడ్ రైస్ వాటర్: 1 టేబుల్ స్పూన్ , కీరదోస రసం: 1 టేబుల్ స్పూన్ రైస్ జెల్ తయారీ విధానం: రైస్ వాటర్ జెల్ తయారు చేసుకునేందుకు ముందుగా బియ్యాన్ని రెండుసార్లు శుభ్రంగా కడగాలి. తర్వాత రెండు కప్పుల నీటిలో 15 నిమిషాల పాటు ఉడికించాలి. నీరు తెల్లగా పాల రంగులో మారే వరకు ఉడికించాలి. ఉడికిన మిశ్రమాన్ని చల్లార్చిన తర్వాత మిక్సీలో వేసి మెత్తగా బ్లెండ్ చేయాలి. ఈ పేస్ట్‌ను ఒక పలచని వస్త్రం లేదా జల్లెడ సహాయంతో వడకట్టాలి. ఆ తర్వాత వచ్చిన మిశ్రమాన్ని 30 నిమిషాల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. రైస్ జెల్ తయారీ విధానం: రైస్ వాటర్ జెల్ తయారు చేసుకునేందుకు ముందుగా బియ్యాన్ని రెండుసార్లు శుభ్రంగా కడగాలి. తర్వాత రెండు కప్పుల నీటిలో 15 నిమిషాల పాటు ఉడికించాలి. నీరు తెల్లగా పాల రంగులో మారే వరకు ఉడికించాలి. ఉడికిన మిశ్రమాన్ని చల్లార్చిన తర్వాత మిక్సీలో వేసి మెత్తగా బ్లెండ్ చేయాలి. ఈ పేస్ట్‌ను ఒక పలచని వస్త్రం లేదా జల్లెడ సహాయంతో వడకట్టాలి. ఆ తర్వాత వచ్చిన మిశ్రమాన్ని 30 నిమిషాల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఈ పేస్ట్ చిక్కబడిన తర్వాత, అందులో అలోవెరా జెల్, గ్రీన్ టీ, తేనె, విటమిన్ జు ఆయిల్, గ్లిజరిన్, రైస్ వాటర్, కీరదోస రసం వేసి బాగా కలపాలి. ఇలా తయారైన రైస్ జెల్‌ను ఒక శుభ్రమైన గాజు సీసాలో భద్రపరుచుకోండి.

## ‘ఉప్పు‘ తక్కువగా తీసుకుంటున్నారా? – మీ శరీరంలో జరిగే మార్పులివే!

ఉప్పు అన్నింటికీ ముప్పే – గుండె, కిడ్నీల

### ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్న నిపుణులు!



“వంటల్లో అన్నీ వేసి చూడండి, నన్ను వేసి చూడండి“ అంటుందట ఉప్పు. వంటల రుచిలో ఉప్పుదే సింహభాగం. కానీ, అది కాస్త తక్కువైతే పర్లేదు కానీ, ఏ మాత్రం ఎక్కువైనా ఆ పదార్థాలు పక్కన పెట్టేయాల్సిందే. ఉప్పు శరీరంలోని ద్రవ స్థాయిలను నియంత్రిస్తుంది. నరాల సంకేతాలను ప్రసారం చేస్తుంది. కండరాల సంకోచం, సడలింపులో సహాయపడుతుంది. రక్తపోటు, ప్లాస్మా పరిమాణాన్ని నిర్వహించడానికి కూడా ఉప్పు చాలా అవసరం. కానీ, ఉప్పు మితిమీరితే మాత్రం ఆరోగ్యానికి ముప్పు తప్పదంటున్నారు నిపుణులు. అందుకే, ఉప్పు తీసుకునే పరిమాణంలో నియంత్రణ కలిగి ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో ఉప్పు తక్కువగా తీసుకుంటే మనం ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో? వ్యాధుల ముప్పు ఎలా తగ్గుతుందో? ఇప్పుడు తెలుసుకుందాం! ప్రతి ఒక్కరూ ఉప్పు విషయంలో నియంత్రణ కలిగి ఉండాలి. కానీ, చాలామంది సిఫార్సు చేసిన దానికంటే ఎక్కువగానే తీసుకుంటున్నారు. ఫలితంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో పెద్దలు రోజుకు 2000 మిల్లీగ్రాముల కంటే తక్కువ సోడియం (రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పుతో సమానం) లేదా ఒక టీస్పూన్ కంటే కొంచెం తక్కువ తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సిఫార్సు చేస్తోంది. ఎందుకంటే, ఉప్పు వినియోగం పెరిగినప్పుడు, అది గుండె, రక్తపోటు, మూత్రపిండాలు, ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. అందుకే, ఉప్పు తీసుకోవడం తగ్గించడం చాలా ముఖ్యం.

రక్తపోటును తగ్గిస్తుంది :

అధిక ఉప్పు వల్ల శరీరం నీటిని నిలుపుకుంటుంది. దీనివల్ల రక్త పరిమాణం పెరిగి గుండెపై అదనపు భారం పడుతుందంటున్నారు నిపుణులు. ఇది రక్తపోటును పెంచి, ధమనులపై ఒత్తిడి కలిగించి హైపర్ టెన్షన్‌కు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పును తక్కువగా తీసుకోవడం వల్ల రక్త నాళాలు సడలి, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్తపోటు స్థిరంగా ఉంటుంది. ఉప్పును కొద్దిగా తగ్గించినా త్వరగా ఫలితాలు కనిపిస్తాయట. తలనొప్పి తగ్గడం, మంచి నిద్ర, మైకం తగ్గడాన్ని మీరు గమనించవచ్చు. దీర్ఘకాలంలో ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని, రక్త నాళాల దెబ్బతినకుండా కాపాడుతుందని ఓఒఅఎఅఎఒఆతీవష్ పేర్కొంది.

తక్కువ ఉప్పు గుండెను రక్షిస్తుంది :

ఉప్పు ఎక్కువగా తీసుకుంటే, అది రక్త నాళాల పొరలను దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు. ఇది ధమనులలో కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుందని చెబుతున్నారు. దీనివల్ల ధమనులు మూసుకుపోయి గుండెకు ఆక్సిజన్ అందదు. ఇది కాలక్రమేణా గుండె కండరాలను బలహీనపరుస్తుంది. ఈ క్రమంలో తక్కువ ఉప్పు ఉన్న ఆహారం గుండెపై ఒత్తిడిని తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె లయను స్థిరీకరిస్తుంది. వంటల్లో ఉప్పును తక్కువగా వాడే వారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. దీనివల్ల గుండె మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది. హృదయ సంబంధ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మూత్రపిండాల వ్యాధిని నివారించడానికి, నిర్వహించడానికి కూడా ఉప్పు తగ్గించాలని పేర్కొంది.

మూత్రపిండాల పనిభారాన్ని తగ్గిస్తుంది :

ఉప్పు ఎక్కువైతే శరీరంలో ద్రవాలు పేరుకుపోవడం, వాపులు రావడం, మూత్రం ద్వారా ప్రోటీన్ బయటకు పోవడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలికంగా ఉప్పును అధికంగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఉప్పు తగ్గించడం వల్ల ఈ భారం తగ్గుతుందని చెబుతున్నారు.

ద్రవ సమతుల్యత :

అధిక ఉప్పు హైడ్రేషన్‌కు అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల ముఖం ఉబ్బడం, దాహం, నీటి నిలుపుదల వల్ల అలసట కలుగుతుందంటున్నారు నిపుణులు. మీరు తగినంత నీరు తాగినప్పటికీ, కణాలు వాపునకు గురై డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఉప్పు తగ్గించడం వల్ల ఈ సమతుల్యతను తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు. ముఖం, అవయవాల వాపు తగ్గుతుందట. శక్తి స్థాయిలు పెరగడంతో పాటు చర్మం మెరుస్తూ, మైగ్రేన్ వంటి సమస్యలు తగ్గుతాయి.

మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :

ఉప్పు తగ్గించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ఇది కడుపు అల్సర్లు లేదా కాలేయ ఒత్తిడి వంటి సమస్యలకు కారణమయ్యే శరీర వాపులను తగ్గిస్తుందని చెబుతున్నారు. రక్తపోటు మందులు వంటి ఔషధాల పనితీరును ఇది మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మానసిక పరంగా చూస్తే, మెదడుకు స్థిరమైన రక్త ప్రసరణ జరగడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఎవరు, ఎటువైపు తిరిగి పడుకోవాలో తెలుసా? – గర్భిణులు, గురక సమస్య ఉంటే ఇలా చేయండి!

ఎటు వైపు తిరిగి పడుకుంటే మంచిది? – అసలు

### ఎలా నిద్రపోవాలో మీకు తెలుసా?



ఆరోగ్యానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. ఈ నిద్ర విషయంలోనే చాలామందికి అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా బోర్లా పడుకోవాలా, వెల్లకిల్లా పడుకోవాలా? లేదంటే ఎడమ, కుడి ఈ రెండింట్లో ఎటు వైపు తిరిగి పడుకుంటే మంచిది? లాంటి సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలో ఎలా పడుకుంటే ఆరోగ్యానికి మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. మనలో చాలామందికి బోర్లా, వెల్లకిలా పడుకోవడం అలవాటు ఉంటుంది. కానీ, ఈ రెండూ కాకుండా ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా మంచిదంటున్నారు నిపుణులు. ఇలా నిద్రపోవడం వల్ల దీర్ఘకాలంలో మెదడు సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడవచ్చట. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఎడమ వైపు తిరిగి పడుకోవడమే మేలు. దీనివల్ల ఆరోగ్యకరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా :

మన శరీరంలో మెటాబాలిజం సజావుగా జరగాలంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలి. ఈ క్రమంలో ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. మనం తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లు అనేవి మొదట పెద్ద పేగు ప్రారంభ భాగంలోకి చేరుతుంది. ఇది మన శరీరంలో కుడి భాగాన ఉంటుంది. ఆ తర్వాత ఇవి క్రమంగా శరీరానికి ఎడమ వైపు ఉన్న పెద్ద పేగు చివరి భాగమైన పురీష నాళంలోకి వస్తాయట. అయితే, ఎడమ వైపు తిరిగి పడుకున్నప్పుడు గురుత్వాకర్షణ శక్తి కారణంగా కుడి నుంచి ఎడమ వైపు వ్యర్థాలన్నీ సులభంగా కిందకు వెళ్లిపోతాయి. ఫలితంగా, ఉదయాన్నే వ్యర్థాలన్నీ మలం రూపంలో బయటకు వెళ్లిపోతాయి. ఇలా పెద్ద పేగు ఎప్పటికప్పుడు పూర్తిగా ఖాళీ అవ్వడం వల్ల పేగుల ఆరోగ్య మెరుగుపడుతుంది. ఇది పొట్ట ఆరోగ్యానికి, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడానికి దోహదం చేస్తుంది. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల రాత్రిపూట రిఫ్లక్స్ తగ్గి, సంబంధిత జీవన నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొంది.

గుండె ఆరోగ్యంగా :

రాత్రి పడుకునేటప్పుడైనా, కాస్త విశ్రాంతి తీసుకునేటప్పుడైనా ఎడమ వైపు తిరిగి పడుకోవడమే మేలంట. ఇలా పడుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మనకు గుండె ఎడమ వైపునకు ఉంటుందని అందరికి తెలిసిందే. అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ కారణంగా రక్తం సరఫరా బాగా అవుతుంది. ఫలితంగా, గుండెపై ఒత్తిడి తగ్గి, ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ప్రెగ్నెన్సీ టైంలో :

గర్భిణులు ఎడమ వైపు తిరిగి పడుకోవడం మంచిదని పేర్కొంది. ఇలా పడుకోవడం వల్ల వీపు, నడుము, వెన్నుముకపై ఒత్తిడి తగ్గి నిద్ర చక్కగా పడుతుంది. ఇంకా గర్భాశయానికి, పిండానికి రక్త ప్రసరణ మెరుగు అవుతుంది.

గురక సమస్యలకు :

ఒక్కోసారి మనకు తెలియకుండానే అతిగా తినేసి, ఆ తర్వాత ఆయాస పడుతుంటాం. అయితే, ఇలాంటప్పుడు ఓ పది నిమిషాలు ఎడమ వైపునకు తిరిగి పడుకోవడం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. తద్వారా గురక సమస్యకు చెక్ పెట్టవచ్చట. బోర్లా పడుకుంటే గురకను నివారించడంలో సహాయపడవచ్చు, కానీ మెడ, నడుముపై ఒత్తిడిని కలిగించవచ్చని పేర్కొంది. ఎడమ వైపునకు తిరిగి పడుకోవడం ఆరోగ్యానికి మంచిదే అయినా, ఎప్పుడూ ఒకే భంగిమలో పడుకోలేమంటున్నారు నిపుణులు. అందుకే కాసేపు కుడి వైపు, వెల్లకిలా పడుకున్నా, వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపునకు పడుకోవాలని చెబుతున్నారు. ఇలా అప్పుడప్పుడూ అన్ని రకాల భంగిమల్లో పడుకోవడం వల్ల శారీరక నొప్పులు రాకుండా చూసుకోవచ్చు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఖర్జూరం తింటున్నారా? అయితే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.. అప్పుడే పూర్తి ఆరోగ్యం!

**ఖర్జూరాలు కేవలం రుచికరమైన పండ్లు మాత్రమే కాదు, ఇవి ఆరోగ్యానికి మేలు చేసే పోషకాల గని. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. అయితే, వీటిని తినడానికి ఒక సరైన పద్ధతి ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరాలను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తీసుకునే సరైన విధానం గురించి ఇప్పుడు తెలుసుకుందాం...**



ఖర్జూరాలను ఎలా తినాలి?:

చాలామంది ఖర్జూరాలను నేరుగా తింటారు. కానీ, వాటిని రాత్రిపూట నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అవి సులభంగా జీర్ణమవుతాయి. శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి. అలాగే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలతో కలిపి తీసుకోవడం వల్ల గాఢ నిద్ర పట్టడమే కాకుండా, శరీరానికి బలం చేకూరుతుంది.

ఖర్జూరాలను ఎలా తినాలి?:

చాలామంది ఖర్జూరాలను నేరుగా తింటారు. కానీ, వాటిని రాత్రిపూట నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అవి సులభంగా జీర్ణమవుతాయి. శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి. అలాగే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలతో కలిపి తీసుకోవడం వల్ల గాఢ నిద్ర పట్టడమే కాకుండా, శరీరానికి బలం చేకూరుతుంది.

ఖర్జూరం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:

ఖర్జూరాల్లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఇది పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, జీర్ణక్రియ సజావుగా సాగేలా చేస్తుంది. ఇందులో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ప్రతిరోజూ ఖర్జూరాలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి, రక్తహీనత సమస్య తగ్గుతుంది.

ఖర్జూరం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:

ఖర్జూరాల్లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఇది పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, జీర్ణక్రియ సజావుగా సాగేలా చేస్తుంది. ఇందులో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ప్రతిరోజూ ఖర్జూరాలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి, రక్తహీనత సమస్య తగ్గుతుంది. నీరసంగా ఉన్నప్పుడు రెండు ఖర్జూరాలు తింటే అందులోని సహజమైన గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. ఖర్జూరాల్లో ఉండే మెగ్నీషియం, సెలీనియం, మాంగనీస్ ఎముకలను దృఢంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడులోని వాపును తగ్గించి, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. నీరసంగా ఉన్నప్పుడు రెండు ఖర్జూరాలు తింటే అందులోని సహజమైన గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. ఖర్జూరాల్లో ఉండే మెగ్నీషియం, సెలీనియం, మాంగనీస్ ఎముకలను దృఢంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడులోని వాపును తగ్గించి, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. ఖర్జూరాలు ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన శక్తి నిధులు. వీటిలో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఖర్జూరాలను ఎలా పడితే అలా కాకుండా, సరైన పద్ధతిలో తిన్నప్పుడే పూర్తి ఫలితాలు అందుతాయి. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో లేదా రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఖర్జూరాలు ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన శక్తి నిధులు. వీటిలో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఖర్జూరాలను ఎలా పడితే అలా కాకుండా, సరైన పద్ధతిలో తిన్నప్పుడే పూర్తి ఫలితాలు అందుతాయి. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో లేదా రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది.

ఎంత మోతాదులో తినాలి?:

ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 3 నుండి 5 ఖర్జూరాలను తీసుకోవచ్చు. అయితే, మధుమేహం ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు వైద్యుల సలహా మేరకు వీటిని తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు ప్రకృతి ఇచ్చిన పౌష్టికాహారం. పైన పేర్కొన్న విధంగా సరైన పద్ధతిలో వీటిని తీసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ చిన్న మార్పుతో మీ జీవనశైలిని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోండి.

ఎంత మోతాదులో తినాలి?:

ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 3 నుండి 5 ఖర్జూరాలను తీసుకోవచ్చు. అయితే, మధుమేహం ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు వైద్యుల సలహా మేరకు వీటిని తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు ప్రకృతి ఇచ్చిన పౌష్టికాహారం. పైన పేర్కొన్న విధంగా సరైన పద్ధతిలో వీటిని తీసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com